

బహిర్గతం కాని రంగులు
రూ॥140/-
పేజీలు:140
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్,
కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★


భారత రాజ్యాంగాన్ని కాపాడుకున్నది సామాన్యులే

పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీ

మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు

లోపలి పేజీల్లో..


సంపుటి 07, సంచిక: 195 | ఆదివారం | 16-06-2024 | కరీంనగర్ | Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 8+8 | వెల రూ. 5.00








## బిఆర్ఎస్‌కు దర్యాప్తుల దడ

- -కాళేశ్వరంపై కమిషన్ విచారణ
- -ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ దర్యాప్తు
- -గొర్రెల స్కామ్‌పై ఎసిబి, ఇడి దృష్టి
- -ధరణిలో భూ దందాపై పోలీసులు ఆరా
- -విద్యుత్ కొనుగోళ్లలో గోల్‌మాల్
- -ఈ కార్ రేసింగ్‌లో రూ.కోట్లు గోల్‌మాల్

కుంభకోణాలపై ఊపందుకున్న దర్యాప్తు

వరుస ఎంక్వయిరీలతో బిఆర్ఎస్ నేతల్లో గుబులు

బిజీబిజీగా అధికారులు

ప్రజాపక్షం/హైదరాబాద్

బిఆర్ఎస్ పార్టీకి సునామి హెచ్చరికలు జారీ అయినట్లుగా తెలుస్తుంది. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, గొర్రెలు, ప్రభుత్వ భూమి హాంఫట్, విద్యుత్ కొనుగోలు, ఈ కార్ రేసింగ్ వరుస కుంభకోణాల్లో ఊపందుకున్న దర్యాప్తు ఇందుకు నిదర్శనంగా కనిపిస్తుంది. ఇప్పటికే వెలుగు చూసిన లిక్కర్ తుఫాన్‌లో కవిత చిక్కుకోవడంతో బిఆర్ఎస్ పార్టీ విలవిలలాడుతుంది. రోజుకో కుంభకోణం బయటపడుతుండడంతో ఆ పార్టీ నేతలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇది బిఆర్ఎస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ. ఇప్పటికే వెలుగు చూసిన ఒక్కో కుంభకోణంపై ఒక్కో దర్యాప్తు సంస్థ విచారణను చేపట్టింది. శాంతి భద్రతల విభాగం, అవినీతి నిరోధక శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, హైకోర్టు నియమించిన కమిషన్ సంస్థలు విచారణలో నిమగ్నమయ్యారు. నిన్నమొన్నటి వరకు ఎన్నికల హడావిడిలో ఉన్న ప్రభుత్వం ఇప్పుడిప్పుడే పాలనపై దృష్టి పెట్టింది. దీంతో పాటు గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై ప్రత్యేక దృష్టి సారించింది. మూడు కుంభకోణాలు బిఆర్ఎస్ చీఫ్, మాజీ సిఎం కె.చంద్రశేఖర్‌రావు, మాజీ మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ల మెడకు చుట్టుకుంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి.

**ఫోన్ ట్యాపింగ్ కేసులో..**

తమ కార్యాలయం నుంచి విలువైన హార్డ్‌డెస్క్‌లు, ఇతర కంప్యూటర్లు మాయం అయ్యాయని ఎస్ఐబి అదనపు ఎస్‌పి డి.రమేష్ పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగు చూసింది. ఈ క్రమంలోనే ఎస్ఐబి డిఎస్‌పి ప్రణీత్‌రావుతో పాటు అదనపు ఎస్‌పిలు తిరుపతన్న, భుజంగరావు, టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధకృష్ణరావులు అరెస్టై చంచల్‌గూడ జైలులో ఉన్నారు. ఇక ఈ కేసులో కీలకంగా మారిన మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకరావుపై రెడ్‌కార్నర్ నోటీసు జారీ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చేందుకు తాము చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినట్లు నిందితులు వాంగ్మూలం పేర్కొన్నారు. ఈ కేసులో కెసిఆర్ మెడకు చుట్టుకుంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి. అయితే ప్రభాకర్‌రావు ఇచ్చే వాంగ్మూలంపై ఇది ఆధారపడి ఉంటుందని దర్యాప్తు అధికారులు అంటున్నారు.

**రూ.700 కోట్ల గొర్రెల స్కామ్‌లో..**

పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ముఖ్యమైన ఫైళ్లు తగలబడడంతో గొర్రెల కుంభకోణం వెలుగు చూసింది. ఈ కేసులో

తరువాయి 2లో



## రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్

జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు మాజీ సిఎం కెసిఆర్ 12 పేజీల లేఖ

బాధ్యతల నుంచి స్వచ్ఛందంగా వైదొలగాలని సూచన

ప్రజాపక్షం / హైదరాబాద్

రాజకీయ కక్షసాధింపు ధోరణితోనే విద్యుత్ కొనుగోళ్లపై విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేశారని బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆరోపించారు. కమిషన్ విచారణ పారదర్శకంగా లేదని విమర్శించారు. విచారణ పూర్తి కాకుండానే

తరువాయి 2లో



## తెలంగాణలో 20 మంది ఐఎఎస్‌ల బదిలీ

- ట్రాన్స్‌కో జెఎండి సందీప్ కుమార్ ఝా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా బదిలీ
- నాగర్‌కర్నూల్ కలెక్టర్‌గా బదావత్ సంతోష్
- భద్రాద్రి కలెక్టర్‌గా జితేశ్ వి పాటిల్

ప్రజాపక్షం/హైదరాబాద్

ఊహించినట్లుగానే రాష్ట్రంలో భారీగా ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు శనివారం 20 మంది అధికారులకు స్థానచలనం కలిగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 20 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఐఎఎస్‌లను ఈ స్థాయిలో బదిలీ చేయడం ఇదే తొలిసారి. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ మూలంగా బదిలీలకు అప్పట్లో బ్రేక్ పడింది. తాజాగా ఎన్నికల కోడ్ ముగియడంతో వారం రోజులుగా ప్రభుత్వం బదిలీలపై కసరత్తు మొదలుపెట్టింది. త్వరలో ఐఎఎస్‌ల బదిలీలపై రెండో జాబిత విడుదల కానుంది. తాజాగా 20 మంది ఐఎఎస్‌లను బదిలీ చేస్తూ వారిని ఆయా జిల్లాలకు కలెక్టర్లుగా నియమించారు. జిల్లాల కొత్త కలెక్టర్ల వివరాలు ఇలా ఉన్నాయి.

| జిల్లా పేరు | కలెక్టర్ పేరు |
| --- | --- |
| ఖమ్మం | ముజామ్మిల్ ఖాన్ |
| నాగర్ కర్నూలు | బదావత్ సంతోష్ |
| రాజన్న సిరిసిల్ల | సందీప్ కుమార్ ఝా |
| కరీంనగర్ | అనురాగ్ జయంతి |
| కామారెడ్డి | ఆశిష్ సాంగ్వాన్ |
| భద్రాద్రి కొత్తగూడెం | జితేష్ వి పాటిల్ |
| జయశంకర్ భూపాల్ పల్లి | రాహుల్ శర్మ |
| నారాయణపేట | సిక్తా పట్నాయక్ |
| పెద్దపల్లి | కోయ శ్రీహర్ష |
| హన్మకొండ | ప్రావీణ్య |
| జగిత్యాల | సత్య ప్రసాద్ |
| మహబూబ్ నగర్ | విజయేంద్ర బోయి |
| మంచిర్యాల | కుమార్ దీపక్ |
| వికారాబాద్ | ప్రతిక్ జైన్ |
| నల్గొండ | నారాయణ రెడ్డి |
| వనపర్తి | ఆదర్శ్ సురభి |
| సూర్యాపేట | తేజస్ నందలాల్ పవార్ |
| వరంగల్ | సత్య శారదా దేవి |
| ములుగు | టిస్ దివాకరా |
| నిర్మల్ | అభిలాష అభినవ్ |

## కాళేశ్వరంలో... మా సూచనలు కెసిఆర్ పట్టించుకోలేదు

జస్టిస్ ఘోష్ కమిషన్ ఎదుట రిటైర్డ్ ఇంజనీర్లు

ప్రజాపక్షం / హైదరాబాద్



గత 2015లో ఏర్పాటైన అనంత రాములు కమిటీలోని రిటైర్డ్ ఇంజనీర్లతో కాళేశ్వరం కమిటీ చీఫ్ జస్టిస్ పిసి ఘోష్ శనివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అప్పటి రిపోర్ట్‌ను రిటైర్డ్ ఇంజనీర్లు ఈ సందర్భంగా జస్టిస్ పిసి ఘోష్ ముందు ఉంచారు. ఈ నివేదిక ప్రకారం.. కాళేశ్వరంలో అంతర్భాగంగా మేడిగడ్డ రిజర్వాయర్‌ను అప్పటి ముఖ్యమంత్రి కెసిఆరే సూచించారని వెల్లడించారు. మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల కాకుండా తాము ఇతర చోట్ల ప్రస్తావించినా తమ రిపోర్ట్‌ను మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోనేలేదన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సూచనలను పాటించక తప్పని పరిస్థితుల్లో ఆయన చెప్పినట్టే చేశామని రిటైర్డ్ ఇంజనీర్లు వెల్లడించారు. కనీసం తుమ్మిడిహెట్టి వద్ద ప్రతిపాదించినా వద్దని పక్కనపడేశారని, కనీసం తమ నివేదికను అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అందించినా కనీసం సంతకం కూడా చేయలేదని రిటైర్డ్ ఇంజనీర్లు ఈ మేరకు జస్టిస్ పిసి ఘోష్ దృష్టికి తీసుకువచ్చారు.

**సబ్ కాంట్రాక్ట్ వ్యవస్థపై జస్టిస్ ఘోష్ ఆరా..!**

ఇదిలా ఉండగా సబ్ కాంట్రాక్ట్ వ్యవస్థపై జస్టిస్ ఘోష్ ఆరా తీశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ పనులు కెసిఆర్ ప్రభుత్వంలో వారే చేశారా? లేక ఇంకెవరికైనా సబ్ కాంట్రాక్ట్ ఇచ్చి చేయించుకున్నారా? అన్న దానిపైనా జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ శనివారం నాడు చర్చించింది. ఒక్కో చోట ఒక్క స్థాయి లో సబ్ కాంట్రాక్టుల వ్యవస్థ ఉందని, కొన్ని చోట్ల అయితే 10 నుంచి 15 సబ్ కాంట్రాక్ట్‌లు ఇచ్చారని కమిషన్ దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో వాటి వివరాలనూ సేకరించే పనిలో కమిషన్ ముందుకు సాగుతోంది. ఏఈఈ, డీఈఈ

తరువాయి 2లో

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

8 మంది మావోయిస్టులు హతం, జవాన్ మృతి

- ఇద్దరు జవాన్లకు తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న ఎదురు కాల్పులు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం

ప్రజాపక్షం/భద్రాచలం

ఛత్తీస్‌గఢ్ అబూజ్మడ్ కేంద్రంగా పోలీసులు, మావోయిస్టుల మధ్య గత రెండు రోజులుగా ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 8 మంది మావోయిస్టులు హతమవగా, ఒక జవాన్ మృతి చెందారు. మరో ఇద్దరు జవాన్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆ రాష్ట్రంలోని నారాయణ్ పూర్ జిల్లాలో గత రెండు రోజులుగా సిఆర్‌పిఎఫ్, డిఆర్‌జి, ఐటిబిపి బలగాలు అడవులను చుట్టుముట్టాయి. ఛత్తీస్‌గఢ్ వర్షాలు పడుతుండటంతో మావోయిస్టులు స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. వారి జాడ కనుక్కొని నలువైపుగా దిగ్బంధం చేశారు. విషయం తెలుసుకున్న మావోయిస్టు పార్టీ ఎదురు కాల్పులు జరిపింది ఆత్మరక్షణ కోసం బలగాలు సైతం ఎదురు కాల్పులకు దిగాయి. ఇరు వర్గాల మధ్య రెండు రోజులుగా ఈ ఘటన చోటు చేసుకుంది. మృత దేహాలను స్వాదీనం చేసుకున్న పోలీసులు హెలీకాప్టర్‌లో పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. గాయాలపాలైన జవాన్లను సైతం మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి పంపారు. ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## భూముల మార్కెట్ విలువల సవరణకు మార్గదర్శకాలు జారీ

ప్రజాపక్షం/హైదరాబాద్



రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువలను సవరించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇందుకోసం రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మార్గదర్శకాలను శనివారం విడుదల చేసింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల వారిగా మార్కెట్ విలువలను నిర్ధారించాలని ప్రభుత్వం సూచించింది. మార్కెట్ ధరల సవరణ కోసం ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. మార్కెట్ విలువలకు సంబంధించిన ప్రతిపాదనలను, అందుకు సంబంధించిన నిర్ధిష్ట సమాచారాన్ని అధికారులు ఈ కమిటీకి అందచేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ ప్రక్రియను ఈనెల 18వ తేదీన ప్రారంభించి, జూలై 31వ తేదీ నాటికి పూర్తి చేయాలని, ఆగస్టు 1వ తేదీ నుంచి సవరించిన కొత్త మార్కెట్ విలువలు అమల్లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించింది. భూముల విలువను ప్రభుత్వం మార్కెట్ ధరకు అనుగుణంగా సవరించేందుకు నిర్ణయం తీసుకున్న విషయం తెల్సిందే. భూముల మార్కెట్ విలువల సవరణ కోసం ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

**గ్రామీణ ప్రాంతాలు..**

- జాతీయ, రాష్ట్ర రహదారుల పరిసర ప్రాంతాలలో పాట్లు, గృహాలు, పరిశ్రమలు, ఎస్ఇజెడ్, వినోదం వంటి వ్యవసాయేతర కార్యకలాపాలకు అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించాలి. ఈ గ్రామాలకు అధిక మార్కెట్ విలువలు ఉండే అవకాశం ఉన్నందున మార్కెట్ విలువలో తగిన ప్రాధాన్యత ఇవ్వాలి.
- ఈ గ్రామాల గ్రామ మ్యాప్‌లను పొందాలి. ప్రధాన రహదారులను గుర్తించాలి. ఆ రహదారులకు ఆనుకుని ఉన్న సర్వే నెంబర్లను గుర్తించాలి. (ఎ) ఇంటి స్థలాలుగా మార్చబడిన సర్వే నెంబర్లను, (బి) ఇంటి స్థలాలుగా మార్చుకునే అవకాశం ఉన్న సర్వే నెంబర్లను, (సి) జాతీయ లేదా రాష్ట్ర రహదారులకు ఆనుకుని ఉన్న వాటిని గుర్తించాలి.
- సబ్ రిజిస్ట్రార్, డిఆర్, డిఆర్ (ఎంవి అండ్ ఆడిట్) ఈ గ్రామాలపై దృష్టి సారిస్తారు. సమాచారాన్ని సేకరించేందుకు వ్యక్తిగతంగా సందర్శించాలి. వారు గ్రామంలోని పెద్దలు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులతో చర్చించి, వివిధ రకాల ఆస్తులకు సంబంధించి భూములకు సంబంధించి బహిరంగ మార్కెట్ విలువలను నిర్ధారించాలి.
- వివిధ వనరుల నుండి ఓపెన్ మార్కెట్ విలువలకు సంబంధించిన సరైన సమాచారాన్ని సేకరించాలి. రియల్ ఎస్టేట్ డీలర్లు, బిల్డర్ల బ్రోచర్లు, ప్రకటనలు, ఇతర ప్రచార సామగ్రిని కూడా ఒక మూలంగా ఉపయోగించవచ్చు. భూసేకరణ పరిహారం, రెవెన్యూ, సహకార అధికారులు, బ్యాంకుల ద్వారా బహిరంగ వేలం ఆధారాలను వినియోగించాలి. అటువంటి కసరత్తు తర్వాత, అంతర్గతంగా, డిఆర్‌లు పునపరిశీలన, పైన పేర్కొన్న వివిధ వర్గీకరణల కోసం సాపేక్షంగా సమీపంలో ఉన్న మార్కెట్ విలువకు చేరుకుంటాయి. అప్పుడు

తరువాయి 8లో

## ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

531 సివిల్ అసిస్టెంట్ సర్జన్

193 ల్యాబ్ టెక్నీషియన్

31 స్టాఫ్ నర్సులు

త్వరలోనే నోటిఫికేషన్ల జారీ

ప్రజాపక్షం / హైదరాబాద్

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఆసుపత్రులు, విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీపై దృష్టిసారించింది. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనపర్చుతున్నారు. ప్రతి వర్షాకాలం రాష్ట్రంలో డెంగీ, ఇతర విష జ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ

తరువాయి 2లో

## అలకనంద నదిలో పడిన వాహనం

10 మంది మృతి- 13 మందికి తీవ్ర గాయాలు

**రుద్రప్రయాగ్:** తరచు ప్రమాదాలు జరుగుతున్న ఉత్తరాఖండ్‌లో మరో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. రుద్రప్రయాగ్‌లోని బద్రీనాథ్ జాతీయ రహదారిపై ప్రయాణికులతో వెళ్తున్న వాహనం అదుపుతప్పి అలకనంద నదిలో పడిపోయింది. ఈ ఘటనలో 10మంది మృతి చెందగా, 23 మంది గాయపడ్డారు. ఈ ఘటనను జిల్లా ఎస్‌పి డాక్టర్ విశాఖ అశోక్ ధ్రువీకరించారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్‌డిఆర్‌ఎఫ్, స్థానిక పోలీసులు సహాయ చర్యలు చేపట్టారు. గాయపడినవారిని సమీప ఆస్పత్రికి తరలించారు. కాగా, ఈ ప్రమాదంపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'రుద్రప్రయాగ్‌లో టెంటో ట్రావెలర్ ప్రమాదం గురించిన వార్తలు వచ్చాయి. చాలా బాధాకరమైన సంఘటన. స్థానిక యంత్రాంగం, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప వైద్యశాలకు తరలించారు.



ఘటనపై విచారణకు జిల్లా మేజిస్ట్రేట్‌ను ఇప్పటికే ఆదేశించాను. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను' అని ధమీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వాహనం సుమారు 250 మీటర్ల ఎత్తు నుంచి అలకనంద నదిలోకి పడిపోవడంతో, ప్రమాదం తీవ్రత పెరిగిందన్నారు. ఇలావుంటే, ఉత్తరాఖండ్‌లో తరచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల ముస్సోరీలో జరిగిన ఘోర ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోగా, ఒకరు తీవ్రంగా గాయపడి

తరువాయి 2లో

## ప్రతీకార రాజకీయాలు మీవా? మావా?

బిజెపిపై కర్నాటక సిఎం సిద్ధరామయ్య మండిపాటు



**మైసూరు :** తమ ప్రభుత్వం ఎన్నడూ ప్రతీకార రాజకీయాలకు పాల్పడలేదని, భవిష్యత్తులో కూడా పాల్పడబోదని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. కర్నాటక మాజీ సిఎం యెడియూరప్పకు వ్యతిరేకంగా పోస్కో కేసులో అరెస్టు వారెంట్ అవడంపై బిజెపి, జెడి(ఎస్)లు కాంగ్రెస్ ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతుందని ఆరోపించాయి. గతంలో మాజీ ప్రధాని దేవేగౌడ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్న

తరువాయి 8లో

## విశ్వవిద్యాలయాలకు తక్షణమే రెగ్యులర్ విసిలు




ఎఐఎస్ఎఫ్ డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్

విశ్వవిద్యాలయాల కు తక్షణమే రెగ్యులర్ విసిలను నియమించి యూనివర్సిటీలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎఐఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ కౌన్సిల్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎఐఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు ఇంజనీరింగ్ కళాశాల హ్యూమానిటీస్ బిల్డింగ్ దగ్గర నినాదాలు చేస్తూ

తరువాయి 8లో

## ఫ్రాన్స్‌లో న్యూపాపులర్ ఫ్రంట్ భారీ ప్రదర్శన



**పారిస్ :**ఫ్రాన్స్ జాతీయ అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో కరడుగట్టిన మితవాదులు అధికారంలోకి రాకూడదని కంకణం కట్టుకున్న కమ్యూనిస్టుల సారథ్యంలోని 'న్యూ పాపులర్ ఫ్రంట్' సహా పలు కార్మిక సంఘాలు శనివారం నాడు వేలాదిమందితో భారీ ప్రదర్శన జరిపాయి. మితవాదులకు వ్యతిరేకగా నినాదాలు చేస్తూ పారిస్ సహా అనేక ప్రాంతాలలో ఈ ప్రదర్శనలు జరిగాయి. మేక్రాన్ అతిపెద్ద తప్పిందం చేశారంటూ ఫ్రెంచ్ కమ్యూనిస్టు పార్టీలు సమైక్యంగా ''న్యూ పాపులర్ ఫ్రంట్'' ఏర్పాటుచేసి ఎన్నికల యుద్ధంలోకి దిగాయి. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత మళ్ళీ మొదటిసారి ఫ్రాన్స్‌లో పచ్చి మితవాదులు అధికారంలోకి వస్తారన్న సంకేతాలు బలంగా కనిపిస్తూ ఉండటంతో, జూన్ 9వ తేదీన దేశాధ్యక్షుడు మేక్రాన్ జాతీయ అసెంబ్లీని రద్దు చేశాక అడపాదడపా ప్రదర్శనలు జరుగుతూనే ఉన్నాయి. శనివారంనాడు వేలాదిమందితో జరిగిన ప్రదర్శనల్లో జాత్యాంహంకార వ్యతిరేక గ్రూపులు, ఫ్రాన్స్‌లోని కార్మిక సంఘాలు, కమ్యూనిస్టులు చేతులు కలిపి భారీప్రదర్శన జరిపారు. గడచిన ఆదివారంనాడు యూరోపియన్ యూనియన్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో నేషనల్ ర్యాలీ పార్టీ మెరుపులు మెరిపించడంతో సమస్య మొదలైంది. దేశంలో వ్యతిరేకత తీవ్రంగా పెరిగిపోతూ ఉండటంతో ఎన్నికల్లో గెలుపు అవకాశాలు దెబ్బతింటాయన్న భయంతో మితవాదపార్టీ నాయకురాలు లీ పెన్ కూడా ఈ ఆందోళనలమధ్య శనివారంనాడు ఒక ప్రకనచేస్తూ తాము అధికారంలోకి వచ్చాక ''యూనిటీ గవర్నమెంట్'' ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. మేక్రాన్ పదవీకాలం మరో మూడేళ్ళు ఉన్నప్పటికీ కూడా ఆయన సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని మితవాదులకు మరింత ప్రజాదరణ పెరగకముందే మళ్ళీ ఎన్నికలు జరపాలన్న ఉద్దేశంతో తనకున్న విచక్షణాధికారం ఉపయోగించి ''స్నాప్ ఎలక్షన్స్''కు సిద్ధపడ్డారు. దీంతో జూన్ 30, జులై 7 వ తేదీల్ల రెండు విడతలుగా దేశ జాతీయ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి.

## రష్యా లేకుండా స్విస్ శాంతి సదస్సు దండగ : పుతిన్

**లూసెర్నా : ఉ**క్రేన్–రష్యా మధ్య యుద్ధం ఆపాలనే పేరుతో స్విట్జర్లాండ్ లేక్ లూసెర్నాలోని బుందేస్టాగ్ రిజార్ట్స్‌లో రెండురోజులపాటు జరిగే అంతర్జాతీయ శాంతి సదస్సు శనివవారంనాడు ప్రారంభమైంది. ఉక్రేన్ అధ్యక్షుడు వ్లదిమీర్ జెలెన్‌స్కీ విజ్ఞప్తి మేరకు స్విట్జర్లాండ్ చొరవతో జరుగుతున్న ఈ సదస్సుకు రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఇద్దరూ హాజరు కావడంలేదు. ఈ సదస్సుకు పుతిన్‌ను ఆహ్వానించలేదు. సదస్సుకు వచ్చేందుకు ఆయనకు ఆసక్తి లేదనీ, అందుకే ఆహ్వానం ఇవ్వలేదని స్విట్జర్లాండ్ ప్రభుత్వం ప్రకటించింది. పుతిన్ అనుకూల దేశాలపై ఒత్తిడి తెచ్చేందుకు, జెలెన్‌స్కీకి అనుకూలంగా అంతర్జాతీయ మద్దతు కూడగట్టేందుకు ఈ సదస్సును ఉద్దేశించారు. నీ సుమారు 100 దేశాలకు చెందిన ప్రధానమంత్రులు, అధ్యక్షులు, వివిధ అంతర్జాతీయస్థాయీ కీలక సంస్థల ప్రతినిధులూ ఈ సదస్సుకు వస్తున్నారని స్విట్జర్లాండ్ ప్రభుత్వం ప్రకటనలు గుప్పించింది. ఈ సదస్సువల్ల ఒరిగేదేమీ లేదనీ, ఇదంతా కాలయాపన, సమయం వృథా అనీ, తమకు ఆహ్వానం లేకుండా తమ భాగస్వామ్య లేకకుడా జరిగే ఈ సదస్సుకు విలువ, చెల్లుబాటు లలేదని పుతిన్ కొట్టిపారేశారు. ఈ సదస్సు ద్వారా యుద్ధ విరమణకు తగిన చర్యలు తీసుకోవాలనీ, ఉక్రేన్‌కు మద్దతు ఇవ్వాలనీ జెలెన్‌స్కీ కోరుతున్నారు. అదేవిధంగా హిట్లర్ తరహాలోనే పుతిన్ కూడా అలవికాని ప్రతిపాదనలతో యుద్ధ విమరణకు బ్లాక్‌మెయిల్ హెచ్చరికలు చేస్తున్నారనీ జెలెన్‌స్కీ విమర్శించారు.

# అమెరికా ఎన్నికల్లో ఆరు రాష్ట్రాలే కీలకం



**వాషింగ్టన్ : ఈ** ఏడాది అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఊగిసలాటలో ఉండే ఆరు రాష్ట్రాలే కీలకంగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. అరిజోనా, నెవాడా, విస్కాన్సిన్, మిచిగన్, పెన్సిల్వేనియా, జార్జియా రాష్ట్రాల్లో ప్రజలే కీలకమైన ఓటర్లు కానున్నారట. అందుకే రిపబ్లికన్, డెమోక్రటిక్ పార్టీలు ఈ రాష్ట్రాలపైనే దృష్టి సారించాయి. ఇక్కడే ఎన్నికల ప్రచారానికీ, మోటివేషన్‌కు సమయం అధికంగా కేటాయిస్తున్నాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఈసారి ఎన్నికల్లో 24 కోట్లమంది అర్హులైన ఓటర్లు ఉన్నప్పటికీ వీరిలో పైన పేర్కొన్న ఆరు రాష్ట్రాల ఓటర్లే జో బైడెన్, డోనాల్డ్ ట్రంప్ భవితవ్యం తేల్చడంలో కీలకం కానున్నారు. 2020 ఎన్నికల్లో బైడెన్ గ్రాండ్ క్యాన్‌యన్ రాష్ట్ర ఓటర్ల మద్దతుతోనే ఆయన తృటిలో ట్రంప్‌ను తప్పించుకుని వైట్‌హౌస్‌లో పాగా వేయగలిగారు. ఈ రాష్ట్రం మెక్సికోకు సరిహద్దుల్లో ఉండటం, దేశంలోకి వలస వచ్చే ప్రజల సమస్యకు ఇదే చర్చనీయాంశంగా ఉండటం ఒక ప్రధాన కారణం. బైడెన్ పాలనాకాలంలో వలసలు అధికంగా పెరిగిపోవడం ఆయనకు పెద్ద సమస్యగా మారింది. దీంతోపాటు ఇజ్రాయిల్ విషయంలో ఆయన వైఖరిపట్ల అమెరికా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉండటమే కాదు, ఆయన వృద్ధాప్య సమస్య, మతిమరపు, ఇటీవలికాలంలో బాహాటంగా మీడియా



ఎదుట బయట పడుతున్న ఆయన ప్రవర్తనా లోపాలు ఓటర్లను ఆలోచనల్లో పడేస్తున్నాయి. గర్భవిచ్ఛిత్తికి సంబంధించి రాజ్యాంగం ఇచ్చిన హక్కులపై 2022 నుండి పెద్ద సమస్య రేకెత్తింది. ట్రంప్ పార్టీ ప్రధానంగా ఆరిజోనాలో వలసలు, అబార్షన్ హక్కుల సమస్యలపై బైడెన్‌ను ఇరకాటంలో పెడుతున్నది. ఇక జార్జియాలో గత ఎన్నికల్లో ట్రంప్ ఎన్నికల్లో జోక్యం చేసుకున్నారన్న కారణంగా ఆయనపై నాలుగు క్రిమినల్ కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఈ రాష్ట్రంలో ట్రంప్‌కు పట్టు ఉంది. బైడెన్ మెజారిటీని దెబ్బతీసేందుకు కుట్రచేశారని ట్రప్, మరో 18 మందిపై కేసులు ఉన్నాయి. జార్జియాలోలో ఆఫ్రికా నుండి వలసవచ్చిన అమెరికా జాతీయులే 33 శాతం ఉన్నారు. ఈసారి కోర్టు కేసులు ట్రంప్ నామినేషన్‌పై ప్రభావం చూపించకపోయినప్పటికీ ఆయన విశ్వసనీతకు విఘాతం కలిగింది. తెలుపు–నలుపు జాతి సమస్య పరిష్కారానికి, ఆర్థిక సమస్యల పరిష్కారానికీ కృషి జరగలేదనీ, తమకు అన్యాయం జరుగుతోందనీ ఈ రాష్ట్రంలో తీవ్ర అసంతృప్తి ఉంది. మిచిగన్ రాష్ట్రంలో అరబ్ ప్రాంతాల నుండి వచ్చిన అమెరికన్ పౌరులే అధికంగా ఉన్నారు. గాజాలో శాంతి ఒప్పందం, ఇజ్రాయిల్‌కు ఆయుధ సరఫరా నిలిపివేత సమస్యలు, దేశంలోని అనేక విశ్వవిద్యాలయాల్లో జరిగిన ఇజ్రాయిల్ వ్యతిరేక ప్రదర్శనలు మిచిగన్ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపించనున్నాయి. ట్రంప్ వీటిని తనకు అనుకూలంగా మలచుకుంటున్నారు. ఇక నెవాడా రాష్ట్రంలో ట్రంప్ ఆధిక్యంలో ఉన్నారు. కాలిఫోర్నియా, కొలంబియా తర్వాత దేశంలో నెవాడా రాష్ట్రంలోనే అత్యధికంగా 5.1 శాతం నిరుద్యోగం ఉంది. పెన్సిల్వేనియా రాష్ట్రంలో ధరల పెరుగుదలవల్ల దేశంలో చాలా ఎక్కువగా జీవన వ్యయాలు సమస్యగా మారాయి. బైడెన్‌కు ఈ ధరల పెరుగుదల ఒక సమస్య కానున్నది. విస్కాన్‌సిన్ రాష్ట్రంట్రంప్‌కు ఎంతో ముఖ్యమైనది. ఇక్కడ గెలిస్తే అధ్యక్ష పదవి గెలుచుకున్నట్లేనని ట్రంప్ ఇప్పటికే ప్రకటించారని బిబిసి సర్వే పేర్కొంది.

### రెండోసారి పాలనకు బైడెన్ అనర్హుడు : ట్రంప్



**ఫ్లోరిడా : జో** బైడెన్ రెండోసారి దేశాధ్యక్ష పదవి అధిష్టించడానికి అనర్హుడనీ, ఆయన శారీరకంగా చాలా బలహీనంగా ఉన్నారని రిపబ్లికన్‌పార్టీ అధ్యక్ష అభ్యర్థి, దేశ మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విమర్శించారు. దేశాధ్యక్షులందరికీ పాలనా అర్హత పరీక్షలు చేయాలని ఆయన అన్నారు. జూన్ 14 శుక్రవారంనాడు ఫ్లోరిడా వెస్ట్‌ఫామ్ బీచ్‌లో 78వ పుట్టినరోజు వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్–47 సభ్యులను ఉద్దేశించి ట్రంప్ మాట్లాడుతూ, తనకంటే కేవలం మూడేళ్ళు మాత్రమే పెద్దవాడైన బైడెన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. బైడెన్ మళ్ళీ అధ్యక్ష పదవి చేపట్టడానికి ఆరోగ్యం సహకరించదన్నారు. మరో ఐదు నెలల్లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసి గెలిచేందుకు ఆయన అనర్హుడని పదే పదే ట్రంప్ అన్నారు. ట్రంప్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొనేందుకు ఎంట్రీ టిక్కెట్టు ధరలను 20 నుండి 60 డాలర్లకు విక్రయించారు. ఈ టిక్కెట్లు చాలా రోజులకు ముందుగానే సేలైపోయాయి.

# దక్షిణాఫ్రికాలో ఎఎన్‌సి ఆధిపత్యానికి తెర



యూనిటీ గవర్నమెంట్ ఆవిర్భావం

**కేప్‌టౌన్ : ద**క్షిణాఫ్రికాలో 30 సంవత్సరాల తర్వాత మళ్ళీ యూనిటీ గవర్నమెంట్ ఏర్పడింది. దీంతో ఏకధాటిగా 30 ఏళ్ళుగా పూర్తి మెజారిటీతో దేశాన్ని పరిపాలించిన ఆఫ్రికా నేషనల్ కాంగ్రెస్‌పార్టీ (ఎ ఎన్ సి) ఏకఛత్రాధిపత్యానికి తెరపడినట్లయింది. శుక్రవారం నాడు జరిగిన పార్లమెంటు సమావేశంలో ఎ ఎన్ సి నాయకుడు సైరిల్ రామఫోసా రెండోసారి దేశాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ''దేశం మనుగడ ఒక చరిత్రాత్మకమైన సందిగ్ధంలో ఉంది, ఈ దశలో మనం అందరం కలిసి పన చేయాల్సిన అవసరం ఉంది'' అని రామఫోసా ఈ సందర్భంగా చెప్పారు. ఈ జూన్ 14వ తేదీన దక్షిణాఫ్రికా చరిత్రలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని ఎఎన్‌సికి మద్దతు ఇస్తున్న డెమోక్రటిక్ అలయెన్స్ పార్టీ నాయకుడు జాన్ స్టీన్‌హుస్సేన్ అన్నారు. మే 29న జరిగిన ఎన్నికల్లో ఎ ఎన్ సికి పూర్తి



మెజారిటీ రాకపోవడంతో ఎన్నికల్లో రెండోస్థానంలో నిలిచిన డెమోక్రటిక్ ఎలయెన్స్ (డి ఎ) పార్టీ ఎ ఎన్ సి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడంతో గడచిన 15 రోజులుగా ఏర్పడిన ప్రతిష్టంభన తొలగిపోయింది. డెమోక్రటిక్ ఎలయెన్స్‌తోపాటు ఇంకథా ఫ్రీడమ్ పారర్టీ (ఎ ఎఫ్ పి) కూడా ఎ ఎన్ సితో జతకట్టి ప్రభుత్వంలో చేరుతున్నట్లు ప్రకటించింది. ఎంపీలందరరూ రామఫోసాను 14వ తేదీ శుక్రవారం రాత్రి దిగువసభ సమావేశంలో అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ఇక మిత్రకూటమి పార్టీలకు మంత్రి పదవులు కేటాయించడం రామఫోసాకు అతిపెద్ద సవాలుగా మారనున్నది. దేశంలో ప్రజాస్వామ్యం పటిష్టగా స్థిరపడేందుకు వీలుగా ఆనాడు నెల్సన్ మండేలా యూనిటీ గవర్నమెంట్ ఏర్పాటు చేసి అన్ని పార్టీలను పరిపాలనలో భాగస్వామ్యం చేశారు. తాజాగా ఎ ఎన్ సి హయాంలో యూనిటీ గవర్నమెంట్ మళ్ళీ ఏర్పాటు




కావడంతో దక్షిణాఫ్రికా పరిపాలనలో ఒక సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. దేశంలో నిరుద్యోగ, ధరల పెరుగుదల సమస్యలపై దృష్టి కేంద్రీకరించకపోతే ఈసారి ఎ ఎన్ సి ప్రభుత్వానికి చాలా పెద్ద సమస్యలే ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. భాగస్వామ్య పార్టీ డెమోక్రటిక్ ఎలయెన్స్ కూడా వ్యాపారస్తులకు అనుకూలగా వ్యవహరించే ధోరణిలో ఉంది. అవినీతి ఆరోపణలతో ఎ ఎన్ సి నుండి బయటకు వెళ్ళిపోయి కొత్త పార్టీపెట్టి తృతీయశక్తిగా ఆవిర్భవించిన జాకబ్ జుమాకు ఈ ప్రభుత్వంలో ఎలాంటిపాత్రా లేదు. దక్షిణాఫ్రికా పార్లమెంటులో మొత్తం 400 స్థానాలు ఉండగా 2024 మే 29 ఎన్నికల్లో ఎ ఎన్ సి 71 స్థానాలను కోల్పోవడంతో 159 స్థానాలతోనే ఏకైక పెద్ద పార్టీగా సరిపెట్టుకుంది. డెమోక్రటిక్ ఎలయెన్స్ ఈసార మూడు స్థానాల్లో అదనంగా గెలిచి 87 స్థానాలు దక్కించుకోగా, ఇంకథా ఫ్రీడమ్ పార్టీ కూడా మూడు స్థానాలు అదనంగా గెలుచుకుని 17 సీట్లు దక్కించుకుంది. ఎ ఎన్ సితో చిరకాలంగా ప్రభుత్వంలో ప్రయాణం చేస్తున్న కమ్యూనిస్టుపార్టీ ''ఎకనామిక్ ఫ్రీడమ్ ఫైటర్స్ (ఇ ఎఫ్ ఎఫ్) పార్టీ ఈసారి ఐదు స్థానాలు కోల్పోయి 39 సీట్లకే పరిమితమైంది. కొత్త పార్లమెంటులో ఇతరపార్టీల బలం 40కి పెరిగింది.

## హిజ్బుల్లా-ఇజ్రాయిల్ మధ్య పెరుగుతున్న యుద్ధం



**బీరూట్ : హి**జ్బుల్లా, ఇజ్రాయిల్ మధ్య యుద్ధం రోజురోజుకూ పెరుగుతున్నది. ఈ యుద్ధం విస్తరించే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. ఈ రెండింటిమధ్యా యుద్ధం కొనసాగాలన, విస్తరించాలనీ తాము కోరుకోవడంలేదని అమెరికా ప్రకటించింది. హిజ్బుల్లా సీనియర్ కమాండర్ తలెబ్ అబ్దెల్లా జూన్ 11వ తేదీన ఇజ్రాయిల్ దాడుల్లో మరణించడంతో హిజ్బుల్లా తన దాడులను ఉద్ధృతం చేసింది. ఇజ్రాయిల్ అధీనంలో ఉన్న గోలాన్‌హైట్స్‌పై హిజ్బుల్లా కమాండర్లు, సైన్యం దాడులుపెంచింది. శనివారంనాడు ఏకంగా 50 రాకెట్లు గోలాన్‌హైట్స్‌పై ప్రయోగించింది. ఇజ్రాయిల్‌కు చెందిన 15 మిలిటరీ స్థావరాలపై హిజ్బుల్లా దాడులు చేసి నష్టం కలిగించింది. మరోవైపు రెడ్ సీలో కూడా నౌకలపై హౌతీల దాడులు పెరిగాయి. లెబనాన్, హిజ్బుల్లా కమాండర్లు ఇరాన్ ఆదేశాలతోనే దాడులు చేస్తున్నాయని ఇజ్రాయిల్ ప్రభుత్వ అధికార ప్రతినిధి డేవిడ్ మెన్సెర్ శనివారంనాడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అదేవిధంగా లెబనాన్ సరిహద్దుల్లో జరుగుతున్న యుద్ధాన్ని నివారించేందుకు ఫ్రాన్స్ చొరవ తీసుకోవడాన్ని కూడా ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు.

## ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. దీంతో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ల విడుదలకు రంగం సిద్ధమైంది.

రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పిహెచ్‌సి) సివిల్ అసిస్టెంట్ సర్జన్ల కొరత ఎక్కువగా ఉంది. సమస్యను అధిగమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకుగానూ సివిల్ అసిస్టెంట్ సర్జన్ల పోస్టులు 531 భర్తీచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు (ఎంహెచ్‌ఎస్ ఆర్‌బి) త్వరలోనే ఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనుంది. నియామకాల అనంతరం ఆయా పిహెచ్‌సిలోని డిమాండ్‌కు అనుగుణంగా సర్జన్లను నియమించనున్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ల్యాబ్ టెక్నీషియన్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఈ నేపథ్యంలో 193 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి తెలంగాణ వైద్య విధాన పరిషత్ త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనుంది. అలాగే, వివిధ ఆసుపత్రుల్లో రోగులకు సేవలు అందించే స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ మేరకు 31 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి ఎంహెచ్‌ఎస్ ఆర్‌బి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు ప్రభుత్వ అధికార వర్గాలు తెలిపాయి.

## పట్టించుకోలేదు

(మొదటి పేజీ తరువాయి)

స్థాయి అధికారులను విచారించాలా లేదా అన్నది తర్వాత ఆలోచిస్తామని , ప్రస్తుతానికి ఇంజనీర్లతో విచారణ పూర్తి చేసి మళ్లీ అఫిడవిట్లు వచ్చాకే విచారణ చేయాలని కమిషన్ భావిస్తోంది.

అంతే కాకుండా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ పనులు చేసిన కాంట్రాక్ట్ ఏజెన్సీల అకౌంట్స్, స్టేట్‌మెంట్స్‌ను పరిశీలించే యోచనలో పిసి ఘోష్ ఉన్నట్లు తెలుస్తోంది. ఒక వేళ ఈ పనులు ఎవరు చేశారన్న సమాచారం తనకు తెలియపరచక పోతే తానే నేరుగా ఢిల్లీలోని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నుంచి డేటా తీసుకోవాలని యోచిస్తున్నట్లు సమాచారం. వీరు లెక్కలు సరిగ్గా చెప్పక పోతే.. ఢిల్లీకి అందజేసిన ఆ అకౌంట్ల లెక్కలు చూస్తే ఎంత చేతులు మారాయనేది తెలుస్తుందని అంచనా వేస్తున్నారు. సబ్ కాంట్రాక్ట్ వ్యవస్థ గురించి సమాచారం తెసుకునేందుకు అవసరమైతే మరో సారీ విచారించేందుకు ఆయన ఆసక్తిగా ఉన్నారంటున్నారు. '' తాను పిలిస్తే ఎవరైనా విచారణకు రావాల్సిందేనని కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పిసి ఘోష్ స్పష్టం చేస్తున్నారని అంటున్నారు.

ఒక వేళ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తరహాలో విచారణకు హాజరు కాకుండా కేవలం రాతపూర్వకంగా సమాధానం ఇచ్చి వదిలించుకోవాలనుకుంటే చర్యలు తప్పవని పిసి ఘోష్ కమిషన్ హెచ్చరిస్తోందని తెలుస్తోంది. అలా రాకుంటే ఏం చేయాలో తనకు అధికారాలున్నాయని కూడా జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ చీఫ్ అంటున్నట్లు సమాచారం. కాగా సబ్ కాంట్రాక్ట్ వ్యవస్థపై అన్ని అఫిడవిట్లు పరిశీలించాక అవసరమైతే సిడబ్ల్యూసి వారినీ పిలుస్తామని కమిషన్ చెబుతోంది.

## అలకనంద నదిలో పడిన వాహనం

(మొదటి పేజీ తరువాయి)

చికిత్స పొందుతున్నారు. అప్పుడు కూడా వాహనం లోయలో పడిపోయింది. ముగ్గురు యువకులు, ఒక యువతి అక్కడికక్కడే మృతి చెందగా, ఇద్దరు యువతులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒక యువతి చికిత్స పొందుతూ మృతి చెందింది.

# దర్యాప్తుల దడ

(మొదటి పేజీ తరువాయి)

పశుసంవర్ధక శాఖ సిఇఒ సబావత్ రాంచందర్‌తో పాటు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వద్ద ఒఎస్‌డిగా పనిచేస్తున్న గుండంరాజు కల్యాన్‌కుమార్‌లను పక్షం రోజుల క్రితం ఎసిబి అధికారులు అరెస్టు చేశారు. దీంతో అరెస్టుల సంఖ్య పదికి చేరింది. మూడు రోజుల పోలీసు కస్టడీలో వీరిద్దరి నుంచి కుంభంకోణం జరిగిన తీరుపై కీలక సాక్ష్యాధారాలను ఎసిబి రాబట్టింది. ఈ స్కామ్‌లో రూ.700 కోట్లు చేతులు మారినట్లుగా ఎసిబి గుర్తించింది. తాజాగా ఇడి అధికారులు కూడా ఈ స్కామ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండంతో పశుసంవర్ధక శాఖ మాజీ మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కేసు ఆయన మెడకు చుట్టుకుంటుందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

### ధరణలో భూ దందా..

ధరణి వెబ్‌సైట్‌లో వేలాది కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు ప్రైయివేట్ వ్యక్తుల పరం కావడంతో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న 30 వేల ఎకరాల ప్రభుత్వ భూములలో 10 వేల ఎకరాల భూములలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు గండిపట ఎంఆర్‌ఒ సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటి వరకు ఇద్దరు దరణి వెబ్‌సైట్ ఆపరేటర్లను అరెస్టు చేశారు. ఈ కేసుగనుక లోతుగా దర్యాప్తు చేపడితో బిఆర్‌ఎస్ పెద్దల పేర్లు బయటపడే పడతాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### కాళేశ్వరంపై వేగం పెంచిన కమిషన్..

దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన కాళేశ్వరం కుంభకోణంపై మాజీ జస్టిస్ పినాకి చంద్రగోష్‌తో ప్రభుత్వం విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది.కళేశ్వరం ప్రాజెక్ట్ కింద ఉన్న మేడిగడ్డ, అన్నారం, సుద్దిళ్ల బ్యారేజ్ కట్టడాలు పూర్తిగా దెబ్బతినడంపై జస్టిస్ పినాకి చంద్రగోష్ కమిషన్ దర్యాప్తును వేగం పెంచింది. ఇప్పటికే పలువురు ఉన్నతాధికారులకు నోటీసులు కూడా జారీ చేసింది. సిఎంతో పాటు మంత్రులు కూడా ఈ బ్యారేజ్‌లను సందర్శించి ఆందోళన వ్యక్త పరిచారు.ఈ ఉదంతంలో బిఆర్‌ఎస్ పార్టీ పెద్దలకు ఉచ్చు భిగిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### విద్యుత్ కొనుగోళ్లలో గోల్‌మాల్...

విద్యుత్ కొనుగోళ్లపై కూడా బిఆర్‌ఎస్ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు ఛతీస్‌ఘడ్ బిఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లలో విద్యుత్ కొనుగోళ్లలో వేలాది కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై కూడా ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. దీనిపై నిజానిజాలు వెలుగు తీసేందుకు జస్టిస్ ఎల్.నర్సింహ్మారెడ్డి నేతృత్వం పవర్ కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. దీనిపై దర్యాప్తు ప్రారంభించిన కమిషన్ ఇటీవలే మాజీ సిఎం కెసిఆర్‌కు నోటీసులు సైతం జారీ చేసింది. ఛతీస్‌ఘడ్, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాట్స్‌పై ఆరోపణలు ఉన్నాయి.

### ఈ కార్ రేపింగ్‌లో...

ఈ కార్ రేసింగ్‌లో కోట్లాది రూపాయల అవినీతి జరిగిందనే ఆరోపణలు వస్తున్నాయి. ఇందులో అవినీతి అక్రమాలు జరిగాయని సంబంధిత ఐఎఎస్ అధికారి ఒప్పుకున్నారని, కెటిఆర్ ఇవ్వమంటేనే నిధులు విడుదల చేశామని చెప్పారని కాంగ్రెస్ నేత గజ్జల కాంతం ఆరోపించారు.

# రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్

(మొదటి పేజీ తరువాయి)

మీడియా సమావేశం ఏర్పాటు చేసి కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందని విమర్శించారు. వాస్తవానికి జూన్ 15న కమిషన్ ఎదుట హాజరై సమాధానం ఇవ్వాలని భావించానని... కానీ విచారణ పారదర్శకంగా లేకపోవడంతో తాను హాజరై ఏమి చెప్పినా ప్రయోజనం ఉండదని ఆగిపోయినట్లు తెలిపారు. విచారణ నిష్పక్షపాతంగా జరగడం లేదని అర్థమైందన్నారు. అన్నింటా తాము చట్టాలను, నిబంధనలను పాటిస్తూ కేంద్ర, రాష్ట్ర అనుమతులతో ముందుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈఆర్‌సి సంస్థలు వెలువరించిన తీర్పులపై కమిషన్లు వేయకూడదని, కమిషన్లు వేయకూడదన్న విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయాంలో విద్యుత్ కొనుగోళ్లపై జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి ఇచ్చిన నోటీసులపై శనివారం కెసిఆర్ స్పందిస్తూ 12 పేజీల బహిరంగ లేఖ రాశారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం కాలుష్యం, నిర్మాణ వ్యయం ఎక్కువ అని, అందుకే తమ ప్రభుత్వం సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణాలు చేపట్టినట్లు కెసిఆర్ ఆ లేఖలో వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దురుద్దేశ్యంతోనే తనపై, గత ప్రభుత్వంపై ఆరోపణలు చేసి అప్రతిష్టపాలు చేసే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజకీయ కక్షతో వేసిన ఈ కమిషన్ నుంచి నరసింహారెడ్డి స్వచ్ఛంధంగా వైదొలగాలని సూచించారు. ఆయన కూడా తెలంగాణ బిడ్డేనన్నారు. తమ ప్రభుత్వ హయాంలో కరెంట్ విషయంలో గణనీయ మార్పులు చూపించామని పేర్కొన్నారు. విద్యుత్ సంక్షోభంలో ఉన్న తెలంగాణను తాము అసాధారణ నిర్ణయాలతో గట్టెక్కించామని, 24 గంటల విద్యుత్ సరఫరాను అందించినట్లు తెలిపారు. తనపై కమిషన్ చైర్మన్ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడారని, చైర్మన్ వ్యాఖ్యలు తనకు బాధ కలిగించాయని కెసిఆర్ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ''విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత. ఇరుపక్షాల మధ్య మధ్యవర్తిగా నిలిచి నిజాలు నిగ్గుతేల్చాలి. అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు వెల్లడించాలి. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలని కమిషన్ మాట్లాడుతున్నట్లుంది. ఇప్పటికే నష్టం జరిగినట్లు.. ఆర్థిక నష్టాన్ని లెక్కిస్తున్నట్లు చైర్మన్ మాటలు ఉన్నాయి. కమిషన్ విచారణలో నిష్పాక్షికత ఎంతమాత్రం కనిపించట్లేదు'' అని కెసిఆర్ తన లేఖలో పేర్కొన్నారు.



## ఘనంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పుట్టినరోజు వేడుకలు

### దంపతులకు వేదపండితుల తాంబూలాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క 63వ పుట్టినరోజు వేడుకలు హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో శనివారం ఘనంగా జరిగాయి. తన పుట్టినరోజు సందర్భంగా మల్లు భట్టివిక్రమార్క తన సతీమణి నందినితోకలసి ప్రజాభవన్‌లోఉన్న శ్రీనల్ల పొచ్చమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్రంలోని వివిధ ఆలయాలకు చెందిన 300 మంది వేదపండిత దంపతులకు పట్టువస్త్రాలు, తాంబూలాలు, సంభావనలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజకీయ రంగంలో తిరుగులేని ప్రజాదరణతో నిండు నూరేళ్ళూ ఆనంద, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వేదపండితులు భట్టివిక్రమార్కకు ఆశీర్వచనం అందజేశారు. ఈ పూజ కార్యక్రమంలో స్వర్ణగిరి శ్రీవెంకటేశ్వరా ఆలయం చైర్మన్ మానేపల్లి మురళీకృష్ణ, ప్రముఖ సంఘసేవకులు సంపత్ కుమార్ మురికి, చాణక్య మాధవరం, కొండా కాసి పాల్గొన్నారు.

**పలువురి అభినందనలు...**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు భట్టివిక్రమార్కకు పుష్పగుచ్ఛాలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 'భట్టివిక్రమార్కకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. భగవంతుడు ఆయురారోగ్యాలు, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని సిఎం ట్వీట్ చేయడంతో పాటు ప్రోటోకాల్ అధికారులతో జన్మదిన శుభాకాంక్షల ప్రత్యేక లేఖ, పుష్పగుచ్ఛాన్ని పంపారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఎంపిలు, ఎంఎల్‌ఎలు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ప్రజాభవన్‌కు తరలివచ్చి భట్టివిక్రమార్కకు పుట్టినరోజు క్కాంక్షలు తెలిపారు.

## పాలస్తీనా ప్రజలకు సంఘీభాగంగా కొవ్వొత్తుల ర్యాలీ

### ఇజ్రాయిల్ మారణ హోమం ఆపాలి: అజీజ్‌పాషా

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పాలస్తినాపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణ హోమాన్ని వెంటనే ఆపాలని సిపిఐ మాజీ ఎంపి అజీజ్‌పాషా డిమాండ్ చేశారు. ఇజ్రాయితల్‌పై ఎన్‌డిఎ ప్రభుత్వ వైఖరీని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా, పాలస్తినా దేశానికి సంఘీభావంగా అఖిల భారత శాంతి, సంఘీభావ సంఘం (ఎఐపిఎస్ఒ) ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్‌లోని జరిగిన కొవొత్తుల ప్రదర్శనను ఉద్దేశించి అజీజ్‌పాషా మాట్లాడారు. గాజా నగరంలో ఇజ్రాయిల్ దళాలు పసి పిల్లల నుంచి వృద్దుల వరకు ఊచకోత కోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గాజాలో 15 లక్షల నుంచి 20 లక్షల మంచి ఆకలితో చనిపోయారన్నారు. పాలస్తినాలోని గాజా పట్టణ ప్రజలకు నీరు, తిండి సైతం ఇవ్వడం లేదని, ఎదైనా దేశం మానవతాదృక్పదంతో వారికి సహాయం చేస్తే ఇజ్రాయిల్ దళాలు అడ్డుకోవడం శోచనీయమన్నారు. పాలస్తినాను యుఎన్ఒ ప్రత్యేక దేశంగా గుర్తించిందనే విషయాన్ని అందరు గుర్తించాలన్నారు. యుఎన్ఒలో భారతదేశ వైఖరి దారుణమన్నారు. దేశ ప్రదాని మోదీ వెంటనే పాలస్తిన ప్రజ పక్షాన నిలవాలని అన్నారు. ఇజ్రాయిల్ గనుక దాడులు ఆపకపోతే అఖిల భారత శాంతి, సంఘీభావ సంఘం (ఎఐపిఎస్ఒ) ఆధ్వర్యంలో ఉద్యమం విస్తృతం చేస్తామని హెచ్చరించారు.ఎఐపిఎస్ఒ నాయకులు కె.వి.యల్ మాట్లాడుతూ..పాలస్తినా ప్రజలకు సంఘీభావంగా తాము ట్యాంక్‌బండ్‌పై కొవ్వొత్తుల ప్రదర్శను పోలీసులు అడ్డుకోవడం హేయమైన చర్య అని అన్నారు.శాంతి కోసం తాము ప్రదర్శనలు చేస్తుంటే పోలీసులు అడ్డుకోవడం వింతగా ఉందన్నారు. పాలస్తినాలో శాంతి నెలకొనే వరకు తమ ఉద్యమం సాగుతునే ఉంటుందన్నారు. అక్కడి ప్రజల హక్కుల కోసం తమ సంఘం మద్దతుగా ఉంటుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పాలస్తిన మద్దతు లభిస్తుండగా భారత దేశం మాత్రం వారికి వ్యతిరేకంగా ఉండడం విచారకరమన్నారు.మోదీకి విదేశీ విదానం అంటూ ఏది లేదని, అమెరికా విదానమే మోదీ విదానంగా మారిందన్నారు.ఏడాది కాలంగా గాజాపై ఇజ్రయిల్ యుద్ధం చేస్తుందని వెంటనే దీన్ని ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బొమ్మగాని ప్రభాకర్, డిడ్డి సుధాకర్, తిప్పర్తి యాదయ్య, రఘుపాల్,కాచం సత్యనారాయణ, పల్లె వినయ్‌కుమార్, డాక్టర్ సమతా రోషిణి, సీతరత్నం, రచ్చ కిషన్, వెంకటేశ్వర్లు, పొలగాని రవికిషోర్, రామరాజ్, జెకె శ్రీనివాస్, పిజి నరేంద్రప్రసాద్, అనూషా, గుర్రం వెంకట్‌రెడ్డి, పుష్ప, శ్రీధర్, వినయ్‌లు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేకత వల్లే మోదీకి గుణపాఠం

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి




**ప్రజాపక్షం/ధర్మసాగర్:** దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి రాజ్యాంగాన్ని ప్రమాదంలోకి నెట్టడం వల్లనే లోక్ సభ ఎన్నికల్లో మోడి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చేప్పారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు.హనుమకోండయ జిల్లా ధర్మసాగర్ మండలకేంద్రములో సిపిఐ రాజక్రీయ శిక్షణ తరగతులు శనివారం ప్రారంభం అయ్యాయి.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చాడ వెంకట్‌రెడ్డి శిక్షణ తరతులను ప్రారంభించారు.వారు మాట్లాడుతూ,మోడి పదేళ్ల పాలనలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి భిన్నంగా పాలన జరిగిందని ప్రజాస్వాయ్య వ్యవస్థలను ఖూని చేశారని అన్నారు.దేశంలో ప్రశ్నించే గొంతుకలను అణిచివేసి అనేక మందిపై అక్రమ కేసులను బనాయించి జైలుకు పంపారని అన్నారు,రైతుల కార్మికుల వ్యతిరేఖ చట్టాలు తెచ్చారని అన్నారు.ప్రజాల సంపదను కార్పోరేట్ శక్తులకు దోచి పెట్టారని దాదాపు 12లక్షల కోట్లు రాయితీ ఇచ్చారని అన్నారు.చివరకు తెలంగాణ రాష్ట్రనికి రావాల్సిన విభజన హామిలను కూడా అమలు చేయకుండా మోసం చేశారని అన్నారు.చావు తప్పి కన్నులొట్టబోయిన చందంగా బిజేపికి పూర్తి మెజారిటి రాలేదని టిడిపి జేడియూ మద్దతుతో ప్రభుత్వాడి ఏర్పాటు చేశారని అన్నారు.లోక్ సభకు ఎన్నికైన వారిలో 259మంది నేర చరిత్ర కలవారు ఎంపిలుగా ఉన్నవారితో నిండిపోయిందన్నారు.లోక్ సభ ఎన్నికల్లో ఇండియి కూటమి గతంలో కన్నా గణనీయమైన సిట్లు సాధించి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచిందని భవిష్యత్తులో ఇండియా కూటమి కూడా ప్రజల మద్దతు కూడగట్టెందుకు మరింత పట్టుదలగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో యూపిఎ హయాంలో వామపక్షాల మద్దతు ఉండడం వల్లనే ఆటవీ యాజమాన్య హక్కుల చట్టం సమాచార ఉపాధి హామీ ,ట్టాలు తీసుక రావటం జరిగిందిని అన్నారు.వామపక్షాలు లేకుంటే ప్రజల మేలు కోరే చట్టాలు వచ్చేవి కాదన్నారు.రాష్ట్రంలో గత బిఆరెస్ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరించడం వల్లనే ఇంటికి సాగనంపారని అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ గెలుపులో సిపిఐది కీలకపాత్ర అని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజాపలన సాగించి ప్రజల సమస్యలను తీర్చాలని ఇచ్చిన హామిలను అమలు చేయాలని అన్నారు.కమ్యూనిస్టులకు ఉద్యమాలు పోరాటాలే కర్తవ్యం అని అన్నారు.ఈకార్యక్రమములో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లనల్లి శ్రీనువాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదేనూరి జ్యోతి,జిల్లా కార్యదర్శికర్రె బిక్షపతి,రాష్ట్రసమితి సభ్యులు ఆదరి శ్రీనువాస్,సినియర్ నాయకులు మోతే లింగరెడ్డి.మండ సదాలక్ష్మి,జిల్లా సహాయ కార్యధర్శి మద్దెల ఎల్లేస్,మునిగాల బిక్షపతి.భట్టు మల్లయ్య,కోట్టే వెంకటేష్,ప్రభాకర్ తదితరులు పాల్గోన్నారు.

## గురుకుల నియామకాలు పొందిన అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇవ్వాలి

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలవాలని ఎఐవైఎఫ్ ప్రదర్శన




**ప్రజాపక్షం / హైదరాబాద్:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి గురుకుల విద్యాసంస్థల్లో వివిధ కేటగిరీల్లో కొత్తగా ఉద్యోగాలు దక్కించుకున్న అభ్యర్థులకు సత్వరమే పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి వై జంక్షన్ వరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకుని దాదాపు నాలుగునెలలు కావొస్తున్నా వారికి పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వకపోవడం అన్యాయమని ఎఐవైఎఫ్ నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులను ప్రదరించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర గురుకుల విద్యా సంస్థల్లో ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టిజిటి), పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ (పిజిటి), ఫిజికల్ డైరెక్టర్(పిడి), లైబ్రేరియన్, జూనియర్ లెక్చరర్ (జెఎల్), డిగ్రీ లెక్చరర్(డిఎల్) కేటగిరీల్లో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఎల్‌బి స్టేడియంలో ముఖ్యమంత్రి దాదాపు 7,100 మందికి రెండు దఫాలుగా నియామక పత్రాలు అందజేసినా ఉద్యోగాలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఎఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ నియామకపత్రాలు అందుకున్న అబ్యర్థులు జూన్ 6వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ తొలగిపోవడంతో పాఠశాలలు పునఃప్రారంభం అయ్యే నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని భావించారని, కానీ కోడ్ ముగిసి పదిరోజులు కావస్తున్నా గురుకుల బోర్డు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఒక వైపు ప్రైవేటు జాబులలో జాయిన్ కాలేక, మరోవైపు వచ్చిన ఉద్యోగానికి పోస్టింగ్ లేక కుటుంబాన్ని నడపడానికి డబ్బులు లేక అప్పుల పాలవుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి అభ్యర్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.సత్య ప్రసాద్, ఎం.శ్రీమాన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్.బాలకృష్ణ, నేతలు మాజీద్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 1.83 కోట్ల మద్యం బాటిళ్ళు ధ్వంసం

10,222 లీటర్ల మద్యం నిర్మూలన

686 కేసుల్లో పట్టుబడిన మద్యం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్ శివార్లలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పట్టుబడిన రూ.1.8 కోట్ల విలువైన నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను ఎక్సైజ్ కమిషనర్ ఇ.శ్రీధర్ ఆదేశాల మేరకు శనివారం ధ్వసం చేశారు. రంగారెడ్డి ఎక్సైజ్ డిప్యూటి ధశరధ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గోవా, హర్యానా, ఢిల్లీతో సహ ఇతర రాష్ట్రాల నుంచి ఎక్సైజ్ పన్నులు చెల్లించకుండా తె లంగాణకు బస్సుల్లోను, విమానాల్లోను, వాహనాల్లో తీసుకవచ్చిన సమయంలో పట్టుబడిన మద్యం ఫుల్ బాటిళ్లను చాల కాలంగా పోలీస్ స్టేషన్లలో నిల్వ చేశారు. ఈ మద్యం బాటిళ్లను ఉన్నతాధికారులు అనుమతితో డి ప్యూటి కమిషనర్ దాశరథ్ ఇతర ఎక్సైజ్ అధికారుల సమక్షంలో శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ పరిధిలో ఈ మద్యాన్ని ధ్వంసం చేశారు. ఈ మద్యం వివిధ పోలీస్ స్టేషన్లలో 686కేసుల్లో పట్టుబడింది. బాటిళ్లలో ఉన్న 10,222 లీటర్ల అంచనా మద్యాన్ని ధ్వంసం చేశారు. పట్టుబడిన మద్యం సీసాలను ఒక ఖాళీ స్థలంలో పోసి వాటిపై రోలర్ను తిప్పడంతో మద్యం బాటిళ్లు పగిలి మద్యం నేలపాలయ్యింది. ఈ మద్యం విలువ రూ. 1,83,42,763 విలువ ఉంటుందాని డిప్యూటీ కమిషనర్ దశరథ్ తెలిపారు. వివిధా రాష్ట్రాల్లోని పర్యాటక ప్రాంతాల్లోంచి మద్యం తక్కువ ధరలకు లభిస్తుందాని భావించిన కొందరు తక్కువ ధరలకు మద్యం బాటిళ్లను కొనుగోలు చేసి ఎక్కువ ధరలకు తెలంగాణలో అమ్మకాలు జరపాలని కొందరు తీసుకొని వస్తే.. మరి కొందారు తమ స్వంత అవసరాలకు వాడుకోవడానికి తీసుకొని వస్తారు.

### పర్మిట్లు తప్పనిసరి..

మద్యాన్ని తీసుక రావడానికి అవసరమైన పర్మిట్లు తీసుకోవాల్సి ఉంటుందాని అధికారులు తెలిపారు. ఈ విషయంలో పర్యాటకులు కాని ఇతర వ్యక్తులు కాని తక్కువ ధరలకు లభిస్తుందని మద్యాన్ని తీసుకొని రాకుడదాని డిప్యూటి కమిషనర్ ధశరథ్ సూచించారు. ఇలా మద్యాన్ని తీసుకు వస్తే ఎక్సైజ్ చట్టం ప్రకారం నేరంగా పరిగనించ డుతుందాని తెలిపారు. ఫంక్షన్లలో కూడ నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ వినియోగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎక్సైజ్ సూపరిండెంట్ కృష్ణప్రియ, అసిస్టెంట్ సూపరిండెంట్ శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

## తెలంగాణ బిడ్డ రమేశ్ కార్తీక్ నాయక్‌కు సాహిత్య అకాడమీ ‘యువ పురస్కార్’

న్యూఢిల్లీ : తెలంగాణ రచయిత రమేశ్ కార్తీక్ నాయక్‌కు సాహిత్య అకాడమీ ‘యువ పురస్కార్’ 2024 లభించింది. ఆయన రచించిన దావ్లో (షార్ట్ స్టోరీస్) పుస్తకానికి ఈ పురస్కారం దక్కింది. మొత్తం తొమ్మిది మంది పోటీ పడగా కార్తీక్ నాయక్‌కు యువ పురస్కార్ లభించింది. సాహిత్య అకాడమీ అధ్యక్షులు మాధశ్ కౌశిక్ అధ్యక్షతన జరిగిన ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశంలో వివిధ భాషల రచయితలకు సాహిత్య అకాడమీ యువపురస్కార్ 2024ను ప్రకటించింది. ఈ అవార్డుతో పాటు రూ.50 వేల చెక్కును ప్రధానం చేస్తారు. బంజారా సామాజిక వర్గంలో



జన్మించిన 26 ఏళ్ళ రమేశ్ కార్తీక్ నాయక్ బంజారాల జీవనశైలి గురించి రచనలు చేస్తున్నారు. ఆయన తెలుగు లిపిలో బంజారా భాషలో రాస్తారు. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి తండాలో ఆయన జన్మించారు. కార్తీక్ నాయక్‌కు పదోవ తరగతిలోనే కవిత్వం రాయటం అలవాటయింది. లంబాడాల జీవితాలు కష్టసుఖాలు వస్తువులుగా కవిత్వం, కథలుగా రాయటం ప్రారంభించారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎ తెలుగు చదివారు. ప్రస్తుతం ఇంగీష్ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ దూరదర్శన్‌లో సాహిత్య కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఆయన మొదటి పుస్తకం ‘బల్దేర్ బండి’ ఓ కవితా సంకలనం.

## ఫుడ్ వ్యాపారం నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ



**ప్రజాపక్షం / హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రం లో నాణ్యత ప్రమాణాలతో కూడిన ఆహార పదార్థాలను అందించడంలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా ఉండాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ అన్నారు. నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంతో ఫుడ్ వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆహార తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. హైదరాబాదులోని డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో ఫుడ్ సేఫ్టీపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ ఫు డ్ లాబ్స్ ద్వారా రోజుకు సుమారు 180 నుండి 200 ఆహార నమూనాలను సేకరించి పరీక్షలు చే యాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ హాస్టల్స్, ప్రైవేటు బోర్డింగ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లు, బేకరీలు, డెయిరీ ఫుడ్ తయారీదారులు, రెస్టారెంట్లు, ప్యా కేజ్డ్ ఫుడ్ తయారుదారులు ఎఫ్ఎస్ఎస్ఎఐ లైసెన్స్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంత్రి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిని ఉపేక్షించేది లేదని మంత్రి అన్నారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్ 2006 ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించని ఫుడ్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. టాస్క్ ఫోర్స్, ఫుడ్ సేఫ్టీ అన్ వీల్స్ (ఫుడ్‌లాబ్స్), అకస్మిక తనిఖీలు, అవగాహన సదస్సులను నిరంతరం నిర్వహించాలన్నారు. జి హెచ్ఎంసి పరిధిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల పనితీరుపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. పనితీరు ను మెరుగుపరచుకోవాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రతిశనివారం మొబైల్ ఫుడ్ లా బ్స్ ద్వారా చేపట్టిన టెస్టులను వివరాల నివేదికను అందించాలన్నారు. రానున్నవర్షాకాలాన్ని దృష్టి లో పెట్టుకుని ఆహారం, మంచినీరు కలుషి తం కాకుండా జాగ్రత్తలు పాటించేలా చర్యలు చే పట్టాలని మంత్రి సూచించారు. ఫుడ్ సేఫ్టీపై ఫుడ్ బి జినెస్ ఆపరేటర్స్‌తో అవగాహన సదస్సులను ని ర్వహించాలన్నారు. ఫుడ్ సేఫ్టీపై శిక్షణను అందించాలని మంత్రి వెల్లడించారు. సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టి నా, రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ శివ లీల, స్టేట్ ఫుడ్ ల్యాబ్స్ హెడ్ లక్ష్మీ నారాయణ రెడ్డి, అసిస్టెంట్ ఫు డ్ కంట్రోలర్స్ (జిహెచ్ఎంసి) అమృతశ్రీ, బాలా జీ రాజు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ పద్మజ, జాయింట్ కమిషనర్ హెల్త్ ఎ.శైలజ పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు

వారికి రూ. 10 లక్షల వరకు..

ప్రమాద బీమా, రూ. 2 లక్షల వరకు అప్పు బీమా

అన్ని ప్రధాన ప్రాంతాలలో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం

రాష్ట్రమంత్రి సీతక్క



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మహిళలు బ్యాంకులు ఇచ్చే రుణాలు సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎస్‌హెచ్‌జి బ్యాంక్ లింకేజి వార్షిక రుణ ప్రణాళిక 202425 ఆవిష్కరించారు. రూ. 20,000.39 కోట్లు 3,56, 273 సంఘాలకు లక్ష్యంగా నిర్ణయించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళ సంఘాలకు వడ్డిలేని రుణాల ద్వారా 2,53,864 సంఘాలకు రూ. 264.34 కోట్లు, డిసెంబర్ 2023 నుండి మార్చి, 2024 వరకు అడ్వాన్స్‌గా నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. సంఘాల మహిళలకు రూ. 10 లక్షల వరకు ప్ర మాద బీమా, రూ. 2 లక్షల వరకు అప్పులు బీమా కల్పించామన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుపనులు మహిళా సంఘాలకు అప్పగించారన్నారు. తద్వారా రాష్ట్రంలోని సంఘా ల మహిళలకు రూ. 50 కోట్లు అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. సచివాలయం, కలెక్టర్ కార్యాలయాలలో అన్ని ప్రధాన కార్యాలయాలు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, బస్టాండ్‌లు, పారిశ్రామిక ప్రాంతాలలో మహి ళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని, రాబోయె కాలంలో క్యాంటిన్‌లను ఏ ర్పాటుకు ప్రణాళికలు తయారు చేయడం జరిగిందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో తమ ప్రభుత్వం ముందుకు పోతుందన్నా రు. ఆ దిశగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3,56,273 సంఘాలకు ఇచ్చే రూ. 20,000 కోట్లకు అధనంగా 2,25, 000 మహిళలకు వివిధ జీవనోపాధి కార్యక్రమాలకు రూ. 4,500 కోట్లు బ్యాంకుల నుండి ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. గ్రామీణ మహిళలకు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలైన పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ, ఇతర వృత్తులలో తగిన శిక్షణ కల్పించి, మెరుగైన జీవనోపాధి పొందడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని వివరించారు. మహిళా సంఘాలకు ఏ పూచీకత్తు లేకుండా ఇతోధికంగా రుణాలు అందిస్తున్నందుకు మహిళల తరపున, తమ ప్రభుత్వం తరపున బ్యాంకు అధికారులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించడం, ప్రతి కుటుంబానికి రూ. 500 లకే సిలిండర్, 200 యూనిట్‌ల వరకు ఉచిత విద్యుత్ అందించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇళ్లు లేని వా రికి ఇంటి స్థలం, రూ. 5 లక్షలు, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతినెల రూ. 2,500 త్వరలో ప్రారభిస్తామని అన్నారు. రాబోయే 5 సంవత్సరాలలో బ్యాం క్‌ల ద్వారా మహిళా శక్తి పథకం ద్వారా లక్ష కోట్ల రుణాలు వివిధ ఆర్థిక కార్యక్రమాల కోసం మహిళా సంఘాలకు అందించాలని లక్ష్యాన్ని నిర్ధేశించుకున్నామని తెలిపారు. బ్యాంక్‌ల వారు ఈ ఆర్థిక సంవత్సరం ఎస్‌హెచ్‌జి రుణాల మంజూరీలో నిర్ధేశించుకున్న లక్ష్యాన్ని గత సంవత్సరం మాదిరిగా అధిగమిస్తామని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామీణాభివృద్ధి ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వివిధ బ్యాంకులకు చెందిన ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల నుంచి స్వయం సహాయక మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోడు భూముల విషయంలో.. రైతులు-అటవీశాఖ మధ్య ఘర్షణలకు చెక్ పెడతాం

మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** పోడు రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా, వారి ఉపాధికి భంగం కలగకుండా అటవీశాఖ మార్గదర్శకాలను అనుసరిస్తూ పోడు భూముల రక్షణకు కృషి చేయాలని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. అదే సమయంలో పోడు భూముల్లో సాగుచేసుకుంటున్న రైతు కుటుంబాలు సున్నితమైన పరిస్థితుల్లో అటవీశాఖ అధికారులకు ఎలాంటి హానీ తలపెట్టవద్దనీ, క్రమశిక్షణా చర్యలకు గురికావద్దని మంత్రి సురేఖ సూచించారు. శనివారం సచివాలయంలో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో పోడు భూముల సమస్యల పై సమీక్షా సమావేశం జరిగింది. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ఏళ్ళుగా పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతు కుటుంబాల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, వ్యవసాయం పేరుతో మార్గదర్శకాలకు, చట్టాలకు విరుద్ధంగా కొత్తగా పోడు భూములను ఆధీనంలోకి తీసుకున్నట్లైతే కఠినచర్యలు చేపట్టాల్సి వస్తుందని మంత్రి సురేఖ హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కాల్పోల్ గ్రామంలో ఎఫ్ఆర్ఓ, సెక్షన్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్ ల పై గిరిజనులు చేసిన దాడిని మంత్రి సురేఖ ప్రస్తావించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు ఎంత ప్రాధాన్యత ఇస్తామో, రాష్ట్ర అటవీ సంపద, సహజ వనరుల పరిరక్షణకు అంతే ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ హయాంలో అనర్హులకు పోడు భూముల కేటాయింపు జరిగిన విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పోడు భూముల పంపిణీ పై నివేదికను సమర్పించాలని మంత్రి సురేఖ అటవీశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం వెదకాలని మంత్రి సీతక్క తనతో పలుమార్లు ప్రస్తావించారన్నారు. పోడు భూముల విషయంలో అటవీశాఖకు, రైతులకు మధ్య జరుగుతున్న సంఘర్షణలను నివారించేలా చర్యలు చేపట్టాలని, మార్గదర్శకాలు రూపొందించాలని కోరారన్నారు. వీరి మధ్య జరిగే సంఘర్షణలతో ప్రభుత్వానికి మచ్చ రావద్దనే ఆలోచనతో ఈ సమస్యలకు పరిష్కారం వెదికేందుకు ప్రాథమికంగా నేడు సమావేశమయ్యామని తెలిపారు. ఏళ్ళుగా కొనసాగుతున్న పోడు భూముల చిక్కు సమస్యను పరిష్కారం కనుగొనేందుకు ఈ సమావేశాన్ని ప్రాథమిక సమావేశంగా భావిస్తున్నాం అని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ. .తాను ప్రతిపక్షంలో ఉన్నా, అధికార పక్షంలో ఉన్నా పోడు భూముల పై వివాదాలను చూస్తూనే ఉన్నానని అన్నారు. అటవీ ప్రాంతాల్లో కొత్తగా వెలుస్తున్న గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి అటవీశాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసినా, ఏళ్ళుగా కొనసాగుతున్న గ్రామాల్లో అభివృద్ధి పనులను కొనసాగించేలా అధికారులకు ఆదేశాలివ్వాలని మంత్రి కొండా సురేఖను మంత్రి సీతక్క కోరారు.అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్, అడిషనల్ సెక్రటరీ ప్రశాంతి, డిప్యూటీ సెక్రటరీ శ్రీలక్ష్మి, పిసిసిఎఫ్ డోబ్రియాల్, సిసిఎఫ్ లు భీమా నాయక్, ప్రభాకర్, డిఎఫ్ఓలు రాహుల్ కిషన్ యాదవ్, కిష్టాగౌడ్, సిద్దార్థ్ విక్రంసింగ్, విశాల్, నీరజ్ పాల్గొన్నారు.

## రూ.2 కోట్ల విలువైన బంగారు, వజ్రాలు స్వాధీనం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బంగారు ఆభరణాలు, వజ్రాలను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.2 కోట్ల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, వజ్రాలతో పాటు కారును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి సికింద్రాబాద్ మెట్టుగూడకు చెందిన వ్యాపారి బజ్జూరి పూర్ణచందర్ (49), వరంగల్‌కు చెందిన కారు డ్రైవర్ (25) వీరిద్దరు శనివారం ఉదయం హోండా కారు (టిఎస్03ఇయు4579)లో రెండు పెట్టెల్లో బంగారు ఆభరణాలు, వజ్రాలను తరలిసుతడగా టాస్క్ ఫోర్స్ ఎస్ఐలు బి.అశోక్‌రెడ్డి, శ్రీనివాసులు దాసు, పి.జ్ఞానదీప్‌లు మెట్టుగూడలోని ఎవరెస్ట్ అపార్ట్‌మెంట్స్ వద్ద వారిని అడ్డగించి అదుపులోకి తీసుకున్నారు. కారును తనిఖీ చేయగా రెండు పెట్టెల్లో ఉన్న రూ.2 కోట్ల విలువైన 2.5 కిలోల బంగారు ఆభరణాలు, కెజి వెంటి ఆభరణాలు, వజ్రాలను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం నిందితులను చిలకలగూడ పోలీసులకు అప్పగించారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకున్నది సామాన్యులే

భారత రాజ్యాంగ పీఠిక పుస్తకాన్ని ఆవిష్కరించిన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** నేడు భారత రాజ్యాంగాన్ని కాపాడుకున్నది సామాన్యులేనని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి అన్నారు. సమాజ వనరులు, సంపదను ఎవరి చేతుల్లోకి వెళ్లకుండా ఉండే దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని రాజ్యాంగంలో పొందుపరిచి ఉందని అన్నారు. కేంద్ర సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్, నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ రచించిన ‘భారత రాజ్యాంగ పీఠిక’ పుస్తకాన్ని శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాహితీమిత్రుల ఆధ్వర్యంలో జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని సంఘటిత పరిచే సెక్యులరిజం, సోషలిజం ఈ పుస్తకంలో కనిపిస్తుందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని అంబేద్కరే రచించారని, ఆయన రాజ్యాంగ నిర్మాతలలో ముందు వరుసలో ఉంటారని తెలిపారు. భారత సమాజం శ్వాస ఆగిపోయే స్థితిలో ఉందని, ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటున్నామని అనిపిస్తోందని అన్నారు. నేటికీ సమాజం ఏమీ మారలేదనే భయం వేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సీనియర్ సంపాదకులు కె. రామచంద్రమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగ పీఠిక పుస్తకం ద్వారా భారత రాజ్యాంగ స్వరూపాన్ని మరో సారి తెలుసుకోవచ్చన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ఈ రాజ్యాంగ పీఠిక తెలుగులో రాయడం ద్వారా మరింత సమాచారాన్ని తెలుసుకున్నామన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జి.హర గోపాల్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మార్పులను ఈ పుస్తకంలో మాడభూషి శ్రీధర్ వ్యక్తీకరించారన్నారు. తెలంగాణ జన సమితి (టిజెఎస్) అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ మాట్లాడుతూ రాజ్యాంగంలో మహా కవి శ్రీశ్రీని దర్శించుకున్న అనుభూతి తనకు కలిగిందని, రాజ్యాంగంపై మరో మంచి పుస్తకం మాడభూషి శ్రీధర్ రచనలో తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌కో పబ్లిషర్స్ విజయ్ కుమార్, శ్రీశ్రీ ప్రింటర్స్ ప్రతినిధులు విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై హత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలి: కూనంనేని

**ప్రజాపక్షం / హైదరాబాద్:** తల్లి ఒడిలో నిద్రిస్తున్న ఆరేళ్ల బాలికను మిల్లులో పనిచేస్తున్న కార్మికుడు ఎత్తుకుపోయి అత్యాచారం చేసి హత్య చేసిన ఘటన తీవ్రంగా కలచి వేసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ సమీపంలో మిల్లులో నిద్రిస్తున్న బాలికను నిందితుడు ఎత్తుకెళ్లడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని, అతనిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు. బాలికలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష జరిపి మరింత కఠిన చట్టాలు తీసుకురావాలని కోరారు. బాధిత కుటుంబానికి తగిన సహాయం అందించి ఆదుకోవాలని ఆయన ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### సహస్ర కుటుంబానికి రూ. 25 లక్షల సహాయం ప్రకటించాలి

చిన్నారి సహస్ర హత్య, హత్యాచారం చేసిన నింధితున్ని కఠినంగా శిక్షించాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరేళ్ల చిన్నారిపై పాశవికంగా అత్యాచారం, హత్య చేసిన ఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో గురువారం అర్ధరాత్రి జరిగిన ఘటనకు పాల్పడిన నింధితున్ని కఠినంగా శిక్షించాలని, సహస్ర కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శనివారం హిమాయత్ నగర్‌లో ‘జస్టిస్ ఫర్ సహస్ర’ పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర, శ్రీకాంత్ మాట్లాడుతూ అభం శుభం తెలియని చిన్నారిపై హత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలన్నారు. చట్టాలను మరింత కఠినతరం చేయాలన్నారు. బాధిత చిన్నారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించాలని ధర్మేంద్ర, శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ, నాయకులు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, అనీల్ కుమార్, వంశీ, బాలు, నాగరాజు, జనసేవా దళ్ సీనియర్ బోధకులు మురళి, సౌమ్య, కీర్తి, మృణాళిని, దీప్తి, సంధ్య, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## బడులకు బదులు బార్లు తెరిచిన కెసిఆర్

టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పదేళ్లకాలంలో కెసిఆర్ బడులు బంద్ చేసి, బార్లు తెరిచిందని టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని ద యాకర్ అన్నారు. గాంధీ భవన్‌లో శనివా రం ఆయన మీడియాతో మాట్లాడుతూ తె లంగాణ రాష్టాన్ని తెచ్చిన సిఫాయి కెసిఆర్ ప్రభుత్య విద్యకు పాతర వేసి, తెలంగాణ అంతటా కార్పొరేట్ మాయం చేశాడని విమర్శించారు. గడచిన పదేళ్లలో హాస్టళ్లలో పిల్లలు 36 మంది చనిపోయారని, కెసిఆర్‌కు పేద పిల్లల ఊసురు తగులుతుందని శాపనార్థాలు పెట్టారు. సర్కార్ పాఠశాలు మూసేసి, రాక్షస అనందం పొందాడని విమర్శించారు. బడి బదులు బార్లను పెట్టి తాగుబోతుల తెలంగాణగా మార్చాడన్నారు. ప్రజా పాలన రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనతో రాష్టంలో ప్రతి పేద బిడ్డ విద్య, వైద్యంతో దూరం కావొద్దని ఆలోచనతో ప్రభుత్యం విద్య అభివృద్ధి కోసం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. పదేళ్లలో ఎప్పుడు కెసిఆర్ విద్యాశాఖ అధికారులతో కనీసం సమావేశం నిర్వహించలేదన్నారు. 12 ప్రైవేట్ వర్షిటిలకు కెసిఆర్ అనుమతి ఇచ్చారన్నారు. ప్రభుత్య యూనివర్సిటీలకు మాత్రం నిధు లు, నియామకాలు చేపట్టకుండా నిర్లక్ష్యం చేశాడని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్య విద్య అభివృద్ధి కోసం 6 నెల్లలో 60 సార్లు సమీక్షలు జరగడం అనేక మార్పులు చేపట్టిందన్నారు. నిజాయితిగా అధికారులను నియమించడం శుభ పరిణామం అన్నారు. కెసిఆర్ పాలించాకే విద్య, వైద్యాన్ని వ్యాపారమాయం చేశాడని దుయ్యబట్టారు. రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖకు కమినర్‌ను ఏర్పాటు చేసి, ప్రభుత్య విద్యాను పేద విద్యార్దులకు చేరే విధంగా చర్యలు తీసుకున్నారని అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, MB ఇంట్రా డివిజన్, కరీంనగర్.
టెండర్ నోటీసు No.TO/01 TO 05/2024-25, టెండర్ నోటీసు తేది:12.06.2024
పనుల సంఖ్య: (05), పనుల పేరు: ఎల్లందకుంట (M), బుజునూరు (V) వద్ద PWS స్కీముకు ఆగ్మెంటేషన్ మరియు దిగువ సంతకం చేసిన ఇతర పనులు. మొత్తం ECV: 34.90 లక్షలు. బిడ్ ప్రారంభం & చివరి తేదీ: 18.06.2024 నుండి 24.06.2024 వరకు, ఫైనాన్షియల్ బిడ్ ప్రారంభ తేదీ: 25.06.2024 ఉదయం 11.00 గంటలకు. మరిన్ని వివరాలకు www.eprocurement.gov.in ను చూడవచ్చు
DIPR R.O. No. : 111-DP/CL/ADVT/1/2024-25 Date: 15-06-2024 Sd/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు & భవనాల శాఖ
నెం.01/05/TS/TO/EE/R&B/MBD/2024-25 ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు తేది:12.06.2024
పనుల సంఖ్య: (05), పని పేరు: మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాద్ వద్ద గౌరవనీయ సివిల్ జడ్జ్ నివాస క్వార్టర్లకు మరమ్మతులు. మొత్తం 5 పనులకు ఇసివి: రూ.47.6 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ల జారీ: 15.06.2024న మ.3.00గం.ల నుండి 20.06.2024న మ.3.30గం.ల వరకు. బిడ్ల దాఖలుకు ఆఖరి తేదీ/సమయం: 20.06.2024న మ.3.30గం.ల వరకు, టెండర్ల ప్రారంభ తేదీ: 20.06.2024న సా.4.00గం.ల తరువాత. ఫోన్ నెం. 08719-240716, మరిన్ని వివరాలకు https://tenders.telangana.gov.inను చూడవచ్చు.
సం/- జిల్లా రోడ్లు & భవనాల అధికారి, (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), మహబూబాబాద్.
DIPR R.O. No. : 112-DP/CL/ADVT/1/2024-25 Date: 15-06-2024




## కాలుష్య తీవ్రతను వివరించే కొత్త కళ



యావత్ ప్రపంచాన్ని వేధిస్తున్న ప్రధాన సమస్యల్లో ఒకటైన కాలుష్యాన్ని నివారించాలంటే, ముందుగా ప్రజలను అప్రమత్తం చేయాలి. కాలుష్య కారకాలు, నియంత్రణ విధానాలపై వారికి అవగాహన కల్పించాలి. అమెరికాలవోని లాస్ ఏంజిలిస్, బెల్ఫోర్ట్, బర్మింహామ్‌లలో ఈ దిశగా వినూత్న ప్రయోగం చరిగింది. కాలుష్య తీవ్రతను వివరించే కొత్త కళను అక్కడ ఆవిష్కరించిన తీరు యావత్ ప్రపంచాన్ని ఆకట్టుకుంది. వాయు కాలుష్య అదృశ్య ముప్పును కళ్లకు కట్టేందుకు చిత్రకళతోపాటు విజ్ఞాన శాస్త్రాన్ని విలీనం చేస్తూ, ఓఅంతర్జాతీయ ప్రాజెక్టు 'ఎయిర్ ఆఫ్ ది ఆంత్రోపోసీన్'ను ప్రముఖ కళకారుడు రాబిన్ ప్రైస్, బర్మింహామ్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఫ్రాన్సిస్ పోచ్ రూపొందించారు. ఒక రకంగా చెప్పాలంటే, వాయు కాలుష్యాన్ని దృశ్యమానం చేసే ప్రభావవంతమైన చిత్రాలను సృష్టిస్తారు. కాంతితో పెయింటింగ్ అనేది ఎవరూ ఊహించని ప్రక్రియ. ఇది పార్టిక్యులేట్ మ్యాటర్ (పిఎం) సాంద్రతలను కొలవడానికి తక్కువ ధర సెన్సార్లను వినియోగిస్తుంది. ఎల్ఇడి శ్రేణి దీర్ఘ ఎక్స్‌క్లోజర్ ఫొటో సమయంలో కెమెరాను ముందుకు తీసుకెళతారు. ఫలితంగా ప్రతి కాంతి చుక్క వాయు కాలుష్య స్థాయిని సూచించే దృశ్యంగా మారుతుంది. 'పెయింటింగ్ విత్ లైట్' కేవలం చరిత్రాలుకావు... కాలుష్య తీవ్రతను, మనిషి ఎదుర్కోబోయే భవిష్యత్ సమస్యలను కళ్లకు కట్టే సజీవ దృశ్యాలు. వాయి కాలుష్యం ఎన్ని అనర్థాలకు దారితీస్తుందో ఈ చిత్రాలు వివరిస్తాయి. పరిస్థితులపై హెచ్చరికలు జారీ చేస్తాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) అంచనా ప్రకారం, భూగోళంపై 99 శాతం మంది ప్రజలు కలుషితమైన గాలిని పీలుస్తున్నారు. వాయు కాలుష్యం కారణంగా ఏటా దాదాపు 70 లక్షల అకాల మరణాలు సంభవిస్తున్నాయి. కేన్సర్ వంటి అత్యంత ప్రమాదకరమైన వ్యాధులు పెరుగుతున్నాయి. 'పెయింటింగ్ విత్ లైట్' చిత్రాలు ప్రజలకే కాదు.. అధికారులకు, ప్రభుత్వాలకు కూడా హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. సమస్య తీవ్రతను అర్థమయ్యేలా వివరిస్తున్నాయి. అత్యధికంగా వాయు కాలుష్య సమస్యను ఎదుర్కొంటున్న ఆసియా, ఆఫ్రికా వంటి ప్రాంతాల్లో ఇలాంటి ప్రదర్శనలు పెరగాలి. ప్రజలకు, ప్రభుత్వాలకు కనువిప్పు కావాలి. వాయు కాలుష్య నివారణతోపాటు, పర్యావరణ పరిరక్షణకు కూడా చర్యలు మొదలుకావాలి.

## వేడెక్కుతున్న భూగర్భ జలాలు!



సముద్రాలు వేడెక్కుతున్నాయని, దీని వల్ల వాతావరణంపై ప్రతికూల ప్రభావం ఉంటుందని ఇప్పటికే హెచ్చరిస్తున్న శాస్త్రవేత్తలు, ఇప్పుడు భూగర్భ జలాలకు కూడా ఈ సమస్య తప్పడం లేదని స్పష్టం చేస్తున్నారు. నేచర్ జియోసైన్స్ జనరల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, మధ్యస్థ ఉద్గారాల కారణంగా, భూగర్భ జలాలు వేడెక్కుతున్నాయి. 2100 సంవత్సరం నాటికి 23.5 డిగ్రీల సెల్సియస్ వరకు వేడెక్కే అవకాశం ఉంది. భూగర్భ జలాల్లో చోటు చేసుకుంటున్న ఈ మార్పు సహజంగానే జీవావరణాన్ని ప్రభావితం చేస్తుంది. ఇప్పటికే ఉనికిని కోల్పోయే ప్రమాదం ఎదుర్కొంటున్న వివిధ జాతుల పునరుత్పత్తి చక్రాలు దెబ్బతింటాయి. జీవవైవిధ్యానికి ముప్పు వాటిల్లుతుంది. భూగర్భ జలాలతోపాటు ఉపరితల నీటి వ్యవస్థల ఉష్ణోగ్రతల్లోనూ మార్పులు తప్పవు. మత్స్య సంపదన తగ్గుతుంది. గ్రీన్‌హౌస్ ఉద్గారాలను తగ్గించుకొని, పర్యావరణ సమతుల్యతను కాపాడే ప్రయత్నాలు జరగకపోతే, భవిష్యత్తులో నీటి లభ్యత అత్యంత అథమస్థాయికి పడిపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. మనిషి ఇప్పటికీ మారకుంటే, తనతోపాటు యావత్ జీవజాలాన్ని కూడా ప్రమాదంలోకి నెడతాడు.

## సముద్ర లోతుల్లో కొత్త జాతులు..



మెక్సికో, హవాయి మధ్య, తూర్పు పసిఫిక్ మహాసముద్రంలోని లోతైన ప్రాంతాల్లో కొన్ని మనోహరమైన కొత్త జాతులను అన్వేషకులు గుర్తించారు. 'అబిస్సాల్ ప్లెయిన్స్'లోని సముద్రంలో, 3,500 నుండి 5,500 మీటర్ల లోతులో కొత్త జీవజాతులు కనిపించాయి. సహజంగా ఇలాంటి లోతైన ప్రాంతాల్లో నివసించే జంతువులు లేదా జీవులు చాలా తక్కువ పోషకాహారంతో కూడిన జీవనానికి అనుగుణంగా ఉంటాయి. స్పాంజ్ వంటి ఫిల్టర్ ఫీడర్లు, సముద్ర దోసకాయలు వంటి అవక్షేప ఫీటర్లు ఇలాంటి చోట్ల ఎక్కువ. భూమిపై ఉన్న ఏ జీవికైనా, మూలాలు 15,000 సంవత్సరాలకు పైగానే ఉంటాయని శాస్త్రవేత్తల నమ్మకం. అయితే, సము ద్రలో లోతుల్లో కనిపించే జీవరాశుల ఉనికి అంతకంటే ముందు కాలానికి చెందిందని అభిప్రాయపడుతున్నారు. అంపెరిమా జాతికి చెందిన గులాబీ సముద్ర పంది (పింక్ సీ పిగ్), సముద్ర దోసకాయ (సీ కుకుంబర్) తదితర కొత్త జాతులు ఇటీవలరి పరిశోధనల్లో దర్శనమిచ్చాయి. ఈ జాతులపై, ముఖ్యంగా అంపెరిమాపై లోతైన అధ్యయనం జరుగుతున్నది.

## వర్శిటీ ర్యాంకింగ్స్‌లోఎంఐటి టాప్



క్వాక్వెరెలి సైమండ్స్ (క్యుఎస్) తాజాగా విడుదల చేసిన ప్రపంచ యూనివర్శిటీ ర్యాంకింగ్స్ 2025లో భారత విశ్వవిద్యాలయాలు కూడా చోటు సంపాదించుకున్నాయి. మసచ్యూసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి/అమెరికా)అగ్రస్థానాన్ని ఆక్రమించగా, బ్రిటన్‌లోని ఇంపీరియల్ కాలేజ్ లండన్ రెండో స్థానాన్ని ఆక్రమించింది. భారత్ విషయానికి వస్తే, 61 శాతం విశ్వవిద్యాలయాలు ర్యాంకింగ్స్‌ను మెరుగుపరుచుకోగా, 24 శాతం తమ స్థానాలను పదిలపరచుకున్నాయి. ఐఐటి బాంబే(118వ ర్యాంక్) మన దేశం తరఫున అత్యుత్తమ ర్యాంక్‌లో నిలిచింది. ఐఐటి ఢిల్లీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్/ బెంగళూరు) రెండో స్థానంలో ఉంది. ఢిల్లీ యూనివర్శిటీ ఏకంగా 79స్థానాలు మెరుగుపరచుకొని, 328వ స్థానానికి చేరింది. స్థూలంగా చూస్తే వర్శిటీ ర్యాంకింగ్స్‌లో భారత్‌కు గుర్తింపు లభించిందనే చెప్పాలి. ఆసియాలో భారత్ వర్శిటీలు రెండో స్థానాన్ని సంపాదించాయి. చైనాది మొదటి స్థానం. ఉపాధ్యాయుల సంఖ్య నుంచి చదువుకోవడానికి అనుకూలమైన వసతుల వరకూ అనేకానేక అంశాలను ప్రామాణికంగా తీసుకొని ఈ ర్యాంకింగ్స్‌ను ప్రకటిస్తారు. గతంతో పోలిస్తే భారత్ తన స్థాయిని మెరుగుపరచుకుంది.

## ఖగోళ పరిశీలనకు అతిపెద్ద కెమెరా




ఖగోళ తీరుతెన్నులను భూమి పైనుంచే పరిశీలించడానికి వీలుగా, ప్రపంచంలోనే అతి పెద్ద డిజిటల్ కెమెరాను చిలీలోని అటకామా ఎడారి వద్ద ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన పనులు శరవేగంతో పూర్తవుతున్నాయి. వచ్చే ఏడాది ప్రథమార్థంలోగా ఈ కెమెరా పని ప్రారంభమవుతుందని అంటున్నారు. 'సిమోని సర్వే టెలిస్కోప్'లో ఈ కెమెరాను వెరా సి వద్ద అమరుస్తున్నారు. దీనిని రూబిన్ అబ్జర్వేటరీగా పిలుస్తారు. 3.2 గిగా పిక్సెల్స్ రిజల్యూషన్ సామర్థ్యంగల ఈ కెమెరా బరువు సుమారు మూడు టన్నులు. దీని పొడవు ఎనిమిది మీటర్లు. ఇందులో ఆటోమేటెడ్ డేటా ప్రాసెసింగ్ సదుపాయాలు ఉన్నాయి. విశ్వంలోని డార్క్ ఎనర్జీ, డార్క్ మ్యాటర్ స్వభావాన్ని అర్థం చేసుకోవడం, గ్రహశకలాలు లేదా నక్షత్రాల నుంచి రాలిపడే పదార్థాలు లేదా ఇతరత్రా గ్రహాలు భూమిని ఢీకొనే అవకాశాన్ని అధ్యయనం చేయడానికి ఈ కెమెరా ఉపయోగపడుతుంది. ఇందుకుగాను ఈ అబ్జర్వేటరీ రోజూ సుమారు 20 టెరాబైట్ల డేటాను సేకరిస్తుంది. దశాబ్దకాలం సర్వేలో 15 పెటామైట్ కెటలాగ్‌ను సేకరించడంతో ఈ ప్రాజెక్టు ముగుస్తుంది. ఈ కెమెరాను ఏర్పాటు చేస్తున్న అటాకామా ఎడారి చిలీకి ఉత్తరాన, దక్షిణ అమెరికాలోని పెరూ, బొలీవియా, అర్జెంటీనా సరిహద్దులకు సమీపంలో ఉంది. దీని పొడవు 600 మైళ్లు (1,000 కిలోమీటర్లు). తీర ప్రాంతమైన కార్డిల్లెరా డి లా కోస్టా పర్వత శ్రేణి, అండీస్ పర్వతాల మధ్య ఉన్న అటాకామా ప్రపంచంలోనే అత్యంత పొడిగా ఉండే నాన్‌పోలార్ ఎడారి. అలాగే, ధ్రువ ఎడారి కంటే తక్కువ అవపాతం పొందే ఏకైక నిజమైన ఎడారి. ఈ ఎడారిలో వృక్ష సంపద దాదాపు ఉండదు. చలికాలంలో చినుకులు పడే ప్రాంతాల్లో లేదా మెసిక్ లోయలో అత్యంత పరిమితంగా తేమ ఉంటుంది. అటాకామా ఎడారిలో ప్రపంచంలోనే అతిపెద్ద సోడియం నైట్రేట్ నిక్షేపాలు ఉన్నాయి. ఖగోళ పరిశీలన, పరిశోధనలకు ఈ ప్రాంతం అనువుగా ఉంటుందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. అందుకే, ప్రపంచంలోనే అతిపెద్ద ఖగోళ కెమెరాను ఇక్కడే అమర్చారు.

**బిఎస్ఎస్ మైత్రేయి**

# యుద్ధం-శాంతి: జి-7

ప్రజాపక్షం
16-06-2024, ఆదివారం

రష్యా–ఉక్రేన్ యుద్ధం మొదలై దాదాపు మూడేళ్లు. శాంతి కనుచూపుమేరలో కనిపించటం లేదు. రష్యాను ఆర్థికంగా, సైనికంగా దెబ్బతీసే అవకాశాన్ని ఈ యుద్ధంలో చూసిన అమెరికా, ఇతర జి–7 దేశాలే ఇందుకు కారణం. నాటో మిలటరీ కూటమిలో చేరే ఉక్రేన్ ప్రయత్నాల వల్ల తమ దేశ సరిహద్దుల వరకు పశ్చిమదేశాల సైన్యాలు వచ్చి తిష్టవేసే ప్రమాదం దృష్ట్యా, యూరప్ భద్రత ఒప్పందాలను ఉల్లంఘించిన ఉక్రేన్‌కు గుణపాఠం చెప్పే నిమిత్తం 2002 సంవత్సరంలో తమ సైన్యాలు ఉక్రేన్‌పై దండెత్తాయంటున్నది రష్యా. తాము ఆక్రమించిన నాలుగు రీజియన్స్ (డానెట్స్ పీపుల్స్ రిపబ్లిక్, లుగాన్స్ రిపబ్లిక్, ఖైర్సాన్, జపోజ్‌జియ) నుంచి ఉక్రేన్ సైన్యాలు పూర్తిగా వైదొలిగి, నాటో కూటమిలో చేరే ప్రయత్నాలను ఉక్రేన్ విరమించుకున్న మరుక్షణంలో తమ సైన్యం కాల్పులు విరమి స్తుందని రష్యా అధ్యక్షుడు వ్లదీమిర్ పుతిన్ మొన్న టెలివిజన్ ప్రసంగంలో చెప్పారు. రష్యా సైన్యాలు తమ భూభాగం నుంచి పూర్తిగా వైదొలిగే వరకు శాంతి చర్చలకు అవకాశం లేదంటున్న ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అమెరికా, యూరప్ దేశాల నుంచి భారీగా ఆర్థిక , సైనిక సహాయం పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇటలీలోని పగ్లియలో జి.7 దేశాల సమావేశం జరుగుతుండగా, స్విట్జర్లాండ్ చొరవతో లుసెర్న్‌లో ఉక్రేన్ యుద్ధంపై అంతర్జాతీయ సమావేశం జరగబోతున్న సందర్భంగా పుతిన్ పై ప్రతిపాదన చేశారు.

రష్యాతో యుద్ధం కొనసాగినంత కాలం ఉక్రేన్‌కు ఆయుధ, ఆర్థిక సహాయం చేయాలని జి–7 అగ్రనాయక సమావేశం నిర్ణయం తీసుకున్నందున ఈ యుద్ధానికి ముగింపు అవకాశాలు కనుచూపుమేరలో కనిపించవు. 50 బిలియన్ డాలర్లు సహాయం అందించాలని వారు నిర్ణయించారు. తమ ఆర్థిక వ్యవస్థలు అస్తుబిస్తుగా ఉన్నప్పటికీ, యుద్ధాన్ని ఎగదోసే నిమిత్తం ఈ సహాయం అందిస్తారు. వారు ఎంత తెలివైనవారంటే, యూరప్ బ్యాంకుల్లో స్తంభింపజేసిన రష్యన్ ధనంపై వచ్చే వడ్డీ, ఇతర ఆదాయంతో ఉక్రేన్‌కు రుణం ఇస్తారట. 260 బిలియన్ డాలర్ల రష్యన్ ఆస్తులను ఉక్రేన్‌తో యుద్ధం కారణంగా యూరోపియన్ బ్యాంకులు స్తంభింపజేశాయి. ఈ మొత్తం ఒకేసారి ఉక్రేన్‌కు అందదు. యుద్ధం కొనసాగినంత కాలం అంచెలంచెలుగా అందుతుంది. ఉక్రేన్‌ను ఆర్థికంగా ఆదుకోవటం కాదు వారి ఉద్దేశం, యుద్ధాన్ని ఎగదోయటం. ఉక్రేన్ యుద్ధానికి సహాయంగా అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రతిపాదించిన 60 బిలియన్ డాలర్ల రుణం కాంగ్రెస్‌లో వైరుధ్యాల్లో చిక్కుకుంది. ఇదిలా వుండగాజి–7 సమ్మిట్‌లో బైడెన్ ఉక్రేన్ అధ్యక్షుడు వ్లదీమీర్ జెలెన్స్కీతో 10ఏళ్ల భద్రతా ఒప్పందంపై సంతకం చేశారు. ఉక్రేన్ యుద్ధంలోకి అమెరికా ప్రత్యక్షంగా తమ సైన్యాలు పంపదు. కాని ఆయుధ సరఫరాలు చేస్తూ వాటిని ఉపయోగించటంలో ఉక్రేన్ సైనికులకు శిక్షణ ఇస్తుంది. చైనా అంతర్జాతీయ ఒప్పందాలను ఉల్లంఘించి ఉక్రేన్‌తో యుద్ధంలో రష్యాకు అండగా ఆయుధాలు, విడిభాగాలు సరఫరా చేస్తున్నదని జి–7 హెచ్చరించింది. ఇదిలా వుండగా, అంతర్జాతీయ సంఘర్షణల్లో తటస్థ దేశంగా పేరొందిన స్విట్జర్లాండ్ ఉక్రేన్‌పై ఒక అంతర్జాతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. దాదాపు 160 దేశాలకు, అంతర్జాతీయ సంస్థలకు ఆహ్వానాలు పంపింది. 90 అంగీకారాలు వచ్చాయి. జి7 నాయకులతో పాటు అనేకమంది విదేశీ నాయకులు హాజరవుతున్నారు. భారత ప్రధానిని కూడా స్వయంగా ఆహ్వానించారు. నరేంద్రమోదీ జి–7 నుంచి తిరిగి వచ్చారు. సీనియర్ దౌత్యాధికారి పవన్ కపూర్ భారత ప్రధానిగా పాల్గొంటున్నారు. ఉక్రేన్‌పై సీరియస్‌గా చర్చించదలచుకుంటే ముందే దౌత్యమార్గాల్లో లోతైన చర్చలు జరపాలి. కక్షిదారులిరువురినీ ఆహ్వానించాలి కదా! ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్స్కీని ఆహ్వానించి రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఆహ్వానించకపోవటంలో అర్థమేమిటి? స్విట్జర్లాండ్ ఇయులో సభ్యురాలు కాకపోయినా 2023 డిసెంబర్‌లో జి–7 సమ్మిట్‌లో విధించిన ఆంక్షల ప్రకారం అది రష్యా నుంచి వజ్రాల దిగుమతిపై నిషేధం విధించింది. ఆనాడే దాని తటస్థత మంటగలిసిందని రష్యా వ్యాఖ్యానించింది. అంతేగాక ఉక్రేన్ శాంతికి ఐరాస భద్రతా మండలి ఆమోదించిన చట్టం మిన్‌స్ ఒప్పందాల రూపంలో ఉంది. వాటిని ఉక్రేన్ ఎందుకు అమలు జరపలేదో, భద్రతా మండలిలో ఓటుహక్కులేని సభ్యురాలిగా ఉన్న స్విట్జర్లాండ్ సమాధానం చెప్పాలి. ఈ అంతర్జాతీయ సమావేశం పెళ్లికొడుకు లేని ఏకపక్ష వివాహ ఎంగేజిమెంట్‌గా ఉందని రిటైర్డ్ దౌత్యవేత్త అశోక్ ముఖర్జీ వ్యాఖ్యానించారు. అందువల్ల ఈ సభ ఏమి సాధిస్తుందో చూద్దాం!

# బిజెపి ఓటమిలో ప్రజా ఉద్యమాల పాత్ర

**డాక్టర్ విజూకృష్ణన్,**
**అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి**

ఇటీవలి లోక్ సభ ఎన్నికల్లో నరేంద్ర మోడీ నేతృత్వంలోని నిరంకుశ, మతతత్వ కార్పొరేట్ అనుకూల పాలనకు వ్యతిరేకంగా వచ్చిన తీర్పులో ప్రజాఉద్యమాల పాత్ర పాలు కూడా ఉంది. దశాబ్దం క్రితం నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండే, బిజెపి పాలనకు వ్యతిరేకంగా ఒక స్థిరమైన, అవిశ్రాంత పోరాటం చేసిన వారు రైతులు, కార్మికులే.

2014లో మోడీ ప్రభుత్వం భూసేకరణ ఆర్డినెన్సు విడుదల చేసిన వెంటనే, దానికి వ్యతిరేకంగా సమస్యల ఆధారంగా ఐక్యతను నెలకొల్పడం, భూమి అధికార్ ఆందోళన్ చేపట్టిన పోరాటాలతో పాటు, ప్రతిపక్ష పార్టీలు కూడా పార్లమెంటును ముట్టడించడంతో ఆ ఆర్డినెన్స్ ను ప్రభుత్వం అనివార్యంగా ఉపసంహరించుకోవలసి వచ్చింది.ఇది నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం ఎదుర్కొన్న మొదటి ఓటమి. ఇది నిస్సందేహంగా, పట్టు విడవకుండా , సమస్యలను తీసుకుని చేసిన ఐక్య పోరాటాల కృషి వల్లనే సాధ్యమైంది. కేవలం ఈ విజయంతోనే పోరాటాలు ఆగలేదు.

ప్రజల జీవనోపాధిపై దాడి, పెద్ద నోట్లరద్దు వల్ల ఏర్పడిన సంక్షోభం, గోరక్షణ పేరుతో జరిగిన దాడులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణతో పాటు, వాటి విక్రయాలకు, అటవీ హక్కులను హరించడానికి వ్యతిరేకంగా, జాతీయ మానిటైజేషన్ పైప్ లైన్ లాంటి అనేక సమస్యలపై పోరాటాలు జరుగాయి. కేంద్ర కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక సుదీర్ఘకాలంగా ఉనికిలో ఉండటమే గాక,ఆయా సంఘాలు దశాబ్దాలుగా, నయాఉదారవాద విధానాలను ఎదుర్కోవడంలో ప్రధాన పాత్ర పోషించాయి. వారి అనుభవం కూడా రైతు ఉద్యమానికి లాభించింది. జూన్ 2017 సంవత్సరంలో, బిజెపి పాలిత మధ్యప్రదేశ్ లోని మందసార్ లో జరిగిన పోలీస్ కాల్పుల్లో రైతులు చనిపోయిన తరువాత, 'అఖిల భారత సంఘర్ష్ కోఆర్డినేషన్' కమిటీ అనే పేరుతో మరో సమస్యల ఆధారిత ఐక్యత ఏర్పడింది. ఈ కోఆర్డినేషన్ కమిటీ, విభిన్న మార్గాలలో పోరాటాలనునిర్వహించింది.

మార్చి 2018లో నాసిక్ నుండి ముంబై వరకు సుదీర్ఘంగా సాగిన కిసాన్ లాంగ్ మార్చ్, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్వహించబడింది. ఈ లాంగ్ మార్చ్ బీజేపీని ఓడించటం సాధ్యమేనని, వారు అజేయ శక్తి అనే అభిప్రాయంకేవలం కార్పొరేట్ మీడియా ప్రచార సృష్టి మాత్రమేనని స్పష్టమైన సందేశాన్ని పంపింది. మోడీ నాయకత్వం లోని బి.జె.పి ప్రభుత్వం రైతాంగ వ్యతిరేకి అనే నినాదం, బిజెపి పాలనకు వ్యతిరేకమైన వాతావరణాన్ని సృష్టించడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. 2019 సంవత్సరంలో పుల్వామా ఘటన, బాలాకోట్ వైమానిక దాడి ఆ తరువాత, తీవ్ర జాతీయవాద ప్రచార నేపథ్యంలో బిజెపి విజయం సాధించినప్పటికీ, అంతకుముందు జరిగిన ఎన్నికలలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్ లలో బిజెపి ఓటమిపాలైన సంగతిని మరువలేము.



నరేంద్ర మోడీ రెండవసారి ఎన్నికయిన తరువాత, పోరాటాలు తీవ్రతరమయ్యాయి.తీవ్రమైన నిర్బంధాన్ని ఎదుర్కొని, 750 మంది కామ్రేడ్స్ తమ ప్రాణాలను పణంగా పెట్టడం, చారిత్రాత్మక రైతాంగ, కార్మికుల ఐక్య పోరాటాల ఫలితంగా నరేంద్ర మోడీ అనివార్యంగా తన ఓటమిని అంగీకరించి, కార్పొరేట్ అనుకూల 3 వ్యవసాయ చట్టాలను,4 లేబర్ కోడ్స్ అమలును ఉపసంహరించుకోవడంతో, ఉద్యమ కారులలో ఆశ చిగురించింది. తరువాత లేబర్ కోడ్‌ల అమలును కొనసాగించడానికి కూడా ప్రభుత్వం సాహసించలేదు. సంయుక్త కిసాన్ మోర్చా, ఒక వినూత్నమైన సమస్యల ఆధారిత ఐక్యతతో, విస్తృత శ్రేణులలోని రైతాంగాన్ని వర్గాలను అధిగమించి ముందుకు తీసుకు వెళ్లింది. వారు మొదట మహమ్మారి అనే భయంపై విజయం సాధించారు.ఆ తరువాత రాజ్య అణచివేత పై విజయం సాధించారు.మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకున్నప్పుడు, అంతిమ విజయం సాధించడంలో,పాలక వర్గాలు చేసిన ఏ చిన్న ప్రయత్నం కూడా సహాయపడలేదు. ముజఫర్ నగర్ కిసాన్ మజ్దూర్ మహా పంచాయత్ కార్మికుల, కర్షకుల ఐక్యతతో, బి.జె.పి విభజన వాద మతపరమైన ఎజెండాను ఓడిస్తామని స్పష్టంగా ప్రకటించింది.యస్.కె.యమ్ కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా నిర్ణయాత్మకమైన పాత్రను పోషించింది.

బి.జె.పి ని శిక్షించాలనే కిసాన్ సంయుక్త మోర్చా నినాదం దేశవ్యాప్తంగా విస్తరించింది .యస్.కె.యమ్ జె.ఎ.సి.టి.యు, బి.జె.పి యొక్క కార్పొరేట్ అనుకూల,మతతత్వ విధానాలను బహిర్గతం చేస్తూ అనేక రకాలైన ప్రచారాలను పంజాబ్, హర్యానాలలో రైతుల నిరసనలతో భాజపా అభ్యర్థులు ఎన్నికల ప్రచారంకోసం, గ్రామీణ ప్రాంతాలలోనికి స్వేచ్ఛగా రాలేకపోయారు. ట్రేడ్ యూనియన్ ల సమన్వయంతో విస్తృత సాహిత్యం, పోస్టర్లు, ప్రచారం నిర్వహించారు. లఖింపూర్ ఖేరీ ఘటనకు కారణమైన, అజయ్ మిశ్రా తేని, ఐదుగురు రైతులను ఒక జర్నలిస్టును అతని వాహనంతో తొక్కించి వారి మరణానికి కారణమైన,అతని కుమారుడిపై, ఎడతెరిపి లేని పోరాటం చేశారు.



ఎన్నికల ఫలితాలపై, సమర్థవంతమైన ఈ ప్రచారాల ప్రభావం కూడా ఉంది.రైతాంగ ఉద్యమాలకు, పోరాటాలకు ప్రధాన కేంద్రాలుగా ఉన్న, పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో, చాలా గ్రామీణ నియోజకవర్గాలలో బిజెపి ఘోరంగా ఓడిపోయింది. న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లో జితేంద్ర చౌబే నివేదిక ప్రకారం, ఉత్తరప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, హర్యానా, మహారాష్ట్ర–ఈ ఐదు రాష్ట్రాల వ్యవసాయ బెల్టులలో బిజెపి 38 సీట్లను కోల్పోయింది. పశ్చిమ యూపీలో ముజఫర్ నగర్, సహారాన్పూర్,కైరానా, నగీనా, మురాదాబాద్, సంభాల్, రాంపూర్, మరీ ముఖ్యంగా ,అజయ్ మిశ్రా తేని, లఖింపూర్ ఖేరీ లో ఎన్నికలలో ఓడిపోయాడు. పంజాబ్ లో ఒక్క సీటు కూడా గెలవలేని బిజెపి, హర్యానాలో ఐదు సీట్లు కోల్పోయింది. రాజస్థాన్ లో గత ఎన్నికలలో,బి.జె.పి మొత్తం 25 స్థానాలలో విజయం సాధించగా, వ్యవసాయ ఆధారిత ప్రాంతంలో బిజెపి 11స్థానాలను కోల్పోయింది.మహారాష్ట్రలోని, ఉల్లిగడ్డల సాగు ఉన్న ప్రాంతంలో, ఇద్దరు కేంద్ర మంత్రులు ఓడిపోయారు.ఎన్.డి.ఎ 12 సీట్లు కోల్పోగా,బి.జె.పి కి ఒక్క సీటు కూడా రాలేదు.వ్యవసాయ మంత్రి అర్జున్ ముండా కూడా జార్ఖండ్ లో ఓడిపోయాడు.రైతాంగ పోరాటంలో ముఖ్య నాయకులు,ఆల్ ఇండియా కిసాన్ సభ ఉపాధ్యక్షులు, రాజస్థాన్ లోని షాజహాన్పూర్ సరిహద్దులలో 13 నెలల పాటు పోరాటానికి నాయకత్వం వహించిన కామ్రేడ్ అమ్రారామ్, సికార్ లోక్ సభ నియోజకవర్గం నుండి సి.పి.యం అభ్యర్థిగా, ఇండియా కూటమి మద్దతుతో విజయం సాధించారు.బీహార్ లో కూడా సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులకు, ఉమ్మడి పోరులో నికరమైన మద్దతు నిచ్చిన, ముఖ్యమైన నాయకుడు ఆల్ ఇండియా కిసాన్ మహాసభ జనరల్ సెక్రెటరీ అయిన కామ్రేడ్ రాజారాం సింగ్, మరొక నాయకుడు కామ్రేడ్ సుధామ ప్రసాద్, భాగం కరాకట్, అర్రాహ్ నుండి ఇండియా కూటమి మద్దతుతో ఎన్నికయ్యారు. వీరు సి.పి.ఐ ఎంఎల్ లిబరేషన్ లోక్ సభ ఎన్నికలలో నిరంకుశ, కార్పొరేట్, మత సంబంధమైన బి.జె.పి కి తీవ్రమైన ఎదురు దెబ్బలు తగిలిన నేపధ్యంలో, కొంతమంది వ్యక్తులను 'రక్షకునిగా' పట్టం కట్టాలని ఉవ్విళ్లూరుతోంది. మరికొందరైతే,ఈ పరిణామాలకు, కొందరు వ్యక్తిగత రాజకీయ నాయకులే కారణం అయినట్లు చిత్రించడానికి ఆదుర్దా పడుతున్నారు.కొందరు యూట్యూబర్స్ పై, ధ్రువ్ రాథీ,రవీష్ కుమార్ వంటి స్వతంత్ర పాత్రికేయులు ఎవరైతే, మితవాద, కార్పొరేట్ గోడీ మీడియా రాజకీయ ప్రచారానికి వ్యతిరేకంగా పని చేసారో, అలాంటి అనేకమంది వ్యక్తులపై ప్రశంశలు కురిపిస్తున్నారు. అటువంటి వ్యక్తులు మరియు ప్రతిపక్ష పార్టీల ప్రయత్నాలు నిస్సందేహంగా బిజెపి వ్యతిరేక పోరాటంలో ప్రముఖ పాత్రను కలిగి ఉన్నాయి.వారందరికి ఆ గౌరవం దక్కుతుంది.అయితే ఈ ఆలోచనా విధానంలో ముఖ్యమైన లోపమేమంటే,ఇది ఉద్యమాల సమిష్టి ప్రయత్నాలను బలహీనపరిచేదిగా ఉంది.వాస్తవంగా,ఈ సమిష్టి ఉద్యమాలు,ప్రయత్నాలే నరేంద్ర మోడీ అజేయుడు కాదనే అభిప్రాయాన్ని, విశ్వాసాన్ని ప్రజలలో కలిగించాయి. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమాఖ్య హక్కుల పరిరక్షణకు, ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించకుండా నిస్వార్థంగా పనిచేసిన వేలాది మందినీ మరువలేం.

**అనువాదం: మల్లెంపాటి వీరభద్రరావు.**
**9490300111**

# కోడ్ ముగియడంతో జోరందుకుంటున్న పరిపాలన

లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనపై దృష్టిని సారించింది. పేరుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు మాసాలు గడుస్తున్నాయే తప్ప అందులో దాదాపు సగ కాలం ఎన్నికల కోడ్‌లోనే హరించుకుపోయింది. దీంతో వంద రోజుల్లో నెరవేరుస్తామన్న పలు హామీలు ఆచరణ సాధ్యం కాలేదు. అలాగే పరిపాలన కూడా స్థంభించిపోయింది. అసంబద్ధ కోడ్ నిర్ణయాల ఫలితంగా రాష్ట్రంలో లోక్‌సభ పోలింగ్ ముగిసిన తరువాత కూడా క్యాబినెట్ సమావేశం నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది. చివరకు భారత ఎన్నికల సంఘం అనుమతి తీసుకొని , షరతులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంత్రి మండలి పరిమితులతో క్యాబినెట్ సమావేశం జరుపుకోవాల్సి వచ్చింది. అది కూడా తెలంగాణ పదేళ్ళ పండుగకు సంబంధించిన నిర్ణయాలు తీసునేందుకు. గత వారమే ఎన్నికల కోడ్ ఎత్తివేయడంతో రాష్ట్రంలో స్థబ్దత నెలకొన్న పరిపాలన ఒళ్ళు విరుచుకొని ఉరుకులు పెట్టేందుకు సిద్ధమవుతుంది. ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల బదిలీలు, ఉద్యోగ, ఉపాధ్యాయ బదిలీలను ప్రభుత్వం మొదలెట్టింది. అలాగే దీర్ఘ కాలికంగా పెండింగ్‌లో ఉన్న జిఒ 371 పరిష్కారానికి కూడా త్రిసభ్య కమిటీ చర్యలు ప్రారంభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణ ప్రాధాన్యత అంశంగా రుణమాఫీపై అధికారులను పరుగులు తీయిస్తున్నారు. ఆగస్టు 15 నాటికి ఎలాగైనా రుణమాఫీ చేయాలని సిఎం కంకణబద్ధుడు కావడంతో, దానికి మార్గాలు, వనరులు, నిబంధనలపై పరిశీలన జోరుగా సాగుతోంది. రుణ మాఫీకి రూ.36వేల కోట్ల వరకు అవసరమైనప్పటికీ, పిఎం కిసాన్ నిబంధనలు, ఐటి కట్టే వారికి మినహాయింపు,వంటి న్యాయబద్ధమైన నిబంధనలతో అందులో రూ.10వేల కోట్ల మేరకు భారం సర్కారుపై తగుతోంది. అసలే అప్పుల కుప్పగా మారిన బడ్జెట్‌కు అది పెద్ద ఊరటే కానుంది. రైతు రుణ మాఫీతోనే రైతులకు పెద్ద ఎత్తున ఉపశమనం లభించడంతో, అవసరమైతే ఒక సీజన్ తరువాత పెంచిన రైతు భరోసా ఎలా ఉంటుందనే చర్చలు కూడా సాగుతున్నాయి.

మరోవైపు పూర్తి స్థాయి సమర్పించేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. కేంద్ర ప్రభుత్వం సైతం పూర్తిస్థాయి జూలై మాసంలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దాని ఆధారంగా రాష్ట్రాలకు వచ్చే కేటాయింపులు, బేరీజు వేసుకొని, స్వంత ఆదాయ వనరులు,




అప్పులను చూసుకొని రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌ను రూపొందించేందుకు డిప్యూటీ ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తలమునకలయ్యారు. అదే సమయంలో సత్వరం పూర్తయ్యే ప్రాజెక్టులకు నిధులు కేటాయించేందుకు, మంత్రులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తున్నారు. ఇటీవల ఖమ్మంలో నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి, డిప్యూటీ సిఎంతో పాటు , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో ఆ జిల్లాలో ప్రాజెక్టుల గురించి పరిశీలన చేశారు. అందుకు అనుగుణంగా బడ్జెట్‌లో నిధుల కేటాయింపుపై అంచనాకు వస్తున్నారు. సంక్షేమ పథకాలకు ప్రాధాన్యతనిస్తూనే , ఆరు గ్యారెంటీలను అమలు చేసే రీతిలో బడ్జెట్ ఉండబోతుందని అధికార పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే నిధులకు ఇబ్బందులు ఉన్నప్పటికీ, అనేక ప్రత్యామ్నాయాలను చూస్తూ, ప్రభుత్వం ఆర్థిక వనరులను సమకూర్చుకునేందుకు ప్రయత్నిస్తుంది. ముఖ్యంగా కేంద్రం పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి ఆ నిధులు వినియోగించుకోవడం, రుణాలను రీషెడ్యూలు చేసుకోవడం ద్వారా అప్పుల భారం తగ్గించుకోవడంపై మీద ప్రభుత్వం దృష్టి సారించింది. మొత్తానికి ఈ నెల 18 నుండి జరిగే బడ్జెట్ కసరత్తుల ద్వారా ఏ రంగానికి ఎంత అనేది కొలిక్కి రానుంది.

ఈసారి పాఠశాలలు ప్రారంభం రోజునే యూనిఫామ్‌లను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం సఫలమైంది. అదే సమయంలో ప్రైవేటు పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజులు పెంచి మధ్య తరగతిని దోపిడీ చేస్తున్నప్పటికీ నియంత్రణ సాగడం లేదు. అయితే, దీనికి విరుగుడుగా ప్రభుత్వ పాఠశాలలనే బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది. అందులో భాగంగా వచ్చే వారం వరకు జయశంకర్ బడి బాట పేరుతో డ్రాపౌట్లను గుర్తించడం, వారిని పాఠశాలలో చేర్పించడం, ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించడం, వంటి పనులకు పూనుకుంది. అలాగే డిజిటల్ బోర్డుల ఏర్పాట్లు ద్వారా ప్రభుత్వ పాఠశాల క్లాస్ రూములకు కొత్త హంగులు అద్దింది. కోడ్ ముగియడంతో ఉద్యోగాల భర్తీకి కూడా ఊపందుకుంది. ఎట్టకేలకు గత ప్రభుత్వ హాయంలో రెండు సార్లు లీకేజీలు, ప్రసహనాలతో నిలిచిపోయిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలు మూడవ సారి కొత్త సర్కారులో ఎలాంటి గందరగోళం లేకుండా ముగించడంతో యువత, ఉద్యోగార్థులు ఊపిరిపిల్చుకున్నారు. అలాగే టెట్ పరీక్షను కూడా విజయవంతంగా పూర్తి చేయడంతో డిఎస్‌సి కోసం సిద్ధమవుతున్నారు. మరికొన్ని కొత్త ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. కోడ్ కారణంగా మధ్యలో నిలిచిపోయిన పాలన ఇప్పుడిప్పుడే గాడిలో పడి జోష్ అందుకుంటున్నది. వచ్చే నెల బడ్జెట్ తరువాత కొత్త ప్రభుత్వం అసలు మార్క్‌ను మనకు మనం చూడవచ్చు.

# సర్కారు బడులకు పూర్వ వైభవం

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినీ ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/నూతనకల్:** బిఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యంగా గురైన సర్కారు బడులను కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్వ వైభవం తీసుకవచ్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినీఫోటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 600 పాఠశాలలను మూసివేసి విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రంలో ఎందరో మేధావులు, డాక్టర్లు, ఇంజనీర్లు, రాజకీయ నాయకులు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యనభ్యసించి గొప్ప పేరు ప్రఖ్యాతలు గడించారని గుర్తు చేశారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని నేడు సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నారని చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో రూ. 10లక్షల వ్యయంతో మరుగుదొడ్ల నిర్మాణం, విద్యార్థులకు కంప్యూటర్లు అందజేస్తానని, బాలికలకు ప్రత్యేక వసతి గృహంతో పాటు కంప్యూటర్ శిక్షణ ఇచ్చేందుకు శిక్షకులను ఏర్పాటు చేస్తామన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అనంతరం తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కుమార్తె వనన్య సాయి జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, అదనపు కలెక్టర్ ప్రియాంక, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్,జిల్లా విద్యాధికారి అశోక్ కుమార్, డిఆర్‌డిఓ మధుసూదనరాజు, ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్‌పిటిసి కందాల దామోదర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధా సుధాకర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ సనీత, ఎంఈఓ రాములు నాయక్‌తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిఇఒకు వినతి



**ప్రజాపక్షం/అలంపూర్ :** పాఠశాలలో పాఠ్య పుస్తకాలు, నోటు బుక్స్, యూని ఫామ్ అమ్మకూడదని జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేసినా పట్టించుకోకుండా అమ్ము తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సం ఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యార్థి సంఘాల నాయకులు శనివారం డిఇఒకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో నర్సరీ నుండే వేలకు వేలు ఫీజులు పెంచుతూ తల్లిదండ్రులను ముక్కుపిండి వసూలు చేస్తున్నారని అన్నారు. విద్య అంగట్లో వ్యాపారంగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. అడ్మిషన్ ఫీజు, పుస్తకాలు, యూనిఫాం పేరుతో మరో రకంగా దోపిడికి పాల్పడుతున్నారని అన్నారు. పాఠశాలలకు హాస్టల్స్ అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అలంపూర్‌లో, అలంపూర్ చౌరస్తాలో పలు పాఠశాలల్లో ఆయా పాఠశాలలో యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్, యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామనుపల్లి రంగస్వామి, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు హరీష్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, ఎఐఎస్ఎఫ్ నాయకులు హనుమేష్, నరేష్ పాల్గొన్నారు.

## లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై శనివారం జిల్లా కేంద్రంలోని సిఎంఆర్ షాపింగ్ మాల్‌లో మహిళ శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ చైతన్యం మాట్లాడుతూ మాల్‌లో పని చేసే మహిళలు లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. పని ప్రదేశాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీతో పాటు ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ షాపింగ్ మాల్ మేనేజర్ సతీష్, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది రేవతి, మహిళలు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/కోదాడ :** మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కార్మికులు శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల,కమిషనర్ రమాదేవిలకు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా కార్మికులు ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకవెళ్లారు. మున్సిపాలిటిలో చాలా సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తు న్నామని పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగక దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నామని తెలిపారు.ప్రభుత్వం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్,కమిషనర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కొమ్ము నాగేశ్వరరావు, కుదుముల గోపి,యలమర్తి వెంకటేశ్వర్లు, నాగమణి, పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం : నిందితుడిని ఉరితీయాలి

జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరీ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల బాలికలను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసిన నిందితుడిని బహిరంగంగా ఉరితీయాలని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్య దర్శి దేవరం మల్లీశ్వరీ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో బాలికను అత్యాచారం చేసి హత్యచేసిన నిందితుడిని ఉరితీయాలని జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వ ర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లీశ్వరి అభంశుభం తెలియని ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని బహిరంగంగా ఉరితీయాలన్నారు. అత్యాచా రానికి గురైన బాలిక కుటుంబానికి న్యాయం చేసి నిందితుడిని వేగవంతంగా ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కఠినంగా శిక్షించి భవిష్యత్తులో ఇటువంటి ఘటనలకు ఎవరూ పాల్పడకుండా చూడాలన్నారు.కార్యక్రమంలో మహిళా సమాఖ్య పట్టణ అధ్య క్షురాలు దేవరం సుజాత, షేక్ రేష్మా,షేక్ మీరా, ఇందిరాల సంధ్యా,జడ వెంకటమ్మ,జడ లక్ష్మీ ,షేక్ మీరా, కుర్రి వీరమ్మ,మునగ మంగమ్మ,పుల్లమ్మ,సోమగాని తిరుపతమ్మ,అమరబోయిన వీరమ్మ,రాపర్తి మంగమ్మ,కస్తాల కనకమ్మ,కోటేశ్వరీ, మీరాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పథకంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇవ్వాలి

కలెక్టరేట్ ఎదుట నిరసన



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి**

గొర్రెల పథకంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని, డిడిలు కట్టిన వారికి నగదు బదిలీ చెల్లించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సందబోయిన ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం డిఆర్‌వో పవన్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్నయాదవ్, ప్రసాద్ యాదవ్‌లు మాట్లాడుతూ గొర్రెల పథకంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇవ్వకుండా డిడిలు తిరిగి ఇవ్వడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ప్రాథమిక సహకార సంఘాల ఎన్నికలు గత ఏడు సంవత్సరాలుగా నిర్వహించడం లేదని, వెంటనే సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కోరా రు. గొర్ల కాపరుల సమస్యలపై ప్రభుత్వం స్పంది ంచి వెంటనే పరిష్కరించాలని కోరారు. జిల్లాలో గొల్ల కురుమలకు మటన్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రభుత్వస్థలం కేటాయించాలన్నారు. 559, 1016 జీవో అమలు చేయాలన్నారు. ప్రతి గ్రామ ంలో గొర్ల మేపుటకు స్థలాలు కేటాయించాలన్నా రు.గొర్లకాపరులకు రూ.5 వేల పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు జంగా కొమురయ్య, గాదం శ్రీనివాస్, రాధారపు కుమార్, చిగురుమామిడి మండల అధ్యక్షుడు ముక్కెర సదానందం, మానకొండూర్ మండల అధ్యక్షుడు పరశురామ్ యాదవ్, జిట్ట కొమురవెల్లి, అలుగునూరు యాదవ సొసైటీ అధ్యక్షుడు శంకర్ యాదవ్, ఎగ్లాస్‌పూర్ అధ్యక్షు డు మర్రి ఐలయ్య, ఆసరి రాజు, కమాన్‌పూర్ యా దవ సంఘం అధ్యక్షుడు భూస రాజు యాదవ్, అలుగునూర్ అధ్యక్షుడు శంకర్ యాదవ్, రేకొండ అధ్యక్షుడు సందబోయిన స్వామి, పీరాల రవీందర్ తదితరులున్నారు.

## ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కేసు నమోదు చేయండి



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/మునుగోడు :** మునుగోడు మండలంలో ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకున్న ప్రభుత్వ భూమిని సర్వే చేసి భూ ఆక్రమణకు పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని తాహశీల్దార్ నరేందర్‌కు మునుగోడు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశించారు. శనివారం మునుగోడు మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికులు చందూరు రోడ్లో సర్వేనెంబర్ 78లో చేనేత సహకార సంఘానికి కేటాయించిన భూమిలో కొందరు వ్యక్తులు తమ పేరు మీద అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఎంఎల్‌ఏ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎంఎల్‌ఏ తహశీల్దార్‌కు ఫోన్ లో మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన భూములను సర్వే చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తులపైన చట్టపరమైన కేసులు పెట్టాలని ఎంఎల్‌ఏ తహశీల్దార్‌కు ఆదేశించారు.

## ప్రజాఉద్యమాలకు పురుడుపోసింది ఎర్రజెండానే



**ప్రజాపక్షం/కోదాడ :** ప్రపంచ ఉద్యమాలకు పురుడుపోసింది ఎర్రజెండా అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,కొలిశెట్టి యాదగిరిరావులు అన్నారు.శనివారం పట్టణంలోని వర్తక సంఘం భవన్‌లో సిపిఎం నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రపంచంలో దోపిడి,పీడన,వివక్షత,అణచివేత ఉన్నంతకాలం కమ్యూనిజం అజేయంగా నిలుస్తుందన్నారు.దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమేనని అదే అంతిమ పరిష్కారం అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనని అన్నారు.ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి మూడవసారి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదునెలల్లో ఇచ్చిన ఆరు హామీలలో రెండు హామీలు మాత్రమే అమలు చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ములకలపల్లి రాములు,మట్టిపెల్లి సైదులు, జుట్టుకొండ బసవయ్య, ముత్యాలు,నరసింహారావు, రాపోలు సూర్యనారాయణ, అలసగాని బ్రహ్మయ్య, నాగటి చినరాములు, సత్య నారాయణ, కుక్కడపు నళిని పాల్గొన్నారు.

## పాఠశాలల బలోపేతానికి కృషి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని బకల్‌వాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్, పాఠ్య పుస్తకాలతోపాటు యూనిఫాంలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూర్చడానికి ప్రాధాన్యత క్రమంలో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించిన వారు ఇప్పుడు అనేక రంగాల్లో గొప్ప స్థాయిలో ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు అవగాహన కల్పించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా కృషి చేయాలన్నారు. అనంతరం మరుగుదొడ్లను, మూత్రశాలలను పరిశీలించి మరమ్మతులు చేయించాలని, తాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# బక్రీద్ పండుగకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

* చట్ట విరుద్ధంగా పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు
* అక్రమ రవాణా చేస్తే పోలీసులకు సమాచారం అందించాలి : జిల్లా ఎస్పి చందనా దీప్తి



**ప్రజాపక్షం/నల్లగొండ :** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పి చందనా దీప్తి తెలిపారు. పట్టణ కేంద్రంలోని ఈద్గా సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా గోవులు, లేగదూడల అక్రమ రవాణాను చేయవద్దని, జంతు అక్రమ రవాణాను చెక్ పెట్టుటకు జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. పశువులను అక్రమంగా రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఏవరైనా పశువులను అక్రమరవాణా చేస్తున్నట్టు సమాచారం తెలిస్తే సంబంధిత పోలీస్ అధికారులకు గాని డైయల్ 100 కి గాని సమాచారం అందించాలని, అలా కాకుండా వారిపై భౌతికంగా దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేటు విద్యాసంస్థల ఫీజు దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో లోయర్ డెవలప్మెంట్ అసిస్టెంట్ క్రాంతి కుమార్‌కి వినతి ప్రతం అందజేశారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు తలాల సాయి, చిప్పలపల్లి బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్‌కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తాం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి పట్టణ అర్బన్ కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక అర్బన్ కాలనీలో మురికి కాల్వను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.24 లక్షలతో మురికి కాల్వ పనులు చేపట్టుటకు కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కాల్వ పూర్తి అయితే అర్బన్ కాలనీలో ఉన్న మూడు వార్డుల మురికి కాల్వ సమస్య తీరుతుందన్నారు. పనులు చేపట్టడం కోసం చర్యలు తీసుకుంటామని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ కుమార్,రాజు, బాలు, గౌస్, సందీప్,నర్సిరెడ్డి, మున్సిపల్‌ఏఈ కొండల్‌రావు,కాంట్రాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం



జడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్

**ప్రజాపక్షం/అలంపూర్ :** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్ అధికారులకు సూచించారు. శనివారం అలంపూర్‌లో మండల పరిషత్ కార్యా లయంలో ఎంపిపి బేగం అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా వర్షాలు కురుస్తున్నాయని దీంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. మురుగు నీరు ప్రవహించే ప్రదేశాలలో జాగ్రత్తలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు.

**ఎంపిపి, జడ్పిటిసిలకు సన్మానం**

అలంపూరు మండల సర్వసభ్య సమావేశం చివరి సమావేశం కావడంతో అలంపూరు మండల ప్రజా పరిషత్ సర్వతోముఖాభివృద్ధికి అందించిన సహాయ, సహకారాలకు కృతజ్ఞతగా ఎంపిపి, ఎంపిటిసిలను జడ్పిటిసి శంషాద ఇస్మాయిల్‌ను ఆయా శాఖల అధికారులు సన్మానించారు.

## చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి



**ప్రజాపక్షం/నూతనకల్:** మండలంలోని మిర్యాల గ్రామానికి చెం దిన బింగి లింగయ్య (45) గత కొద్ది రోజుల క్రితం తాటిచెట్టుపై నుండి జారి పడగా తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. మృతుడి కుమారు బింగి మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సూర్యాపేట మున్సిపాలిటిలో రూ.100 కోట్ల అవినీతి

విచారణ జరిపించాలని కోరుతూ...
కమిషనర్‌కు కాంగ్రెస్ కౌన్సిలర్ల వినతి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సూర్యాపేట మున్సిపాలిటిలో హరితహారం మొక్కల కొనుగోలు, నర్సరీల నిర్వహణ పేరుతో 2014 నుండి పదేళ్ళలో రూ. 100 కోట్ల అవినీతి జరిగిందని దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు శనివారం కమిషనర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, వేములకొండ పద్మలు మాట్లాడుతూ హరితహారంలో భాగంగా నర్సరీలను నిర్వహించిన అధికారులు బయట నుండి మొక్కలు ఎందుకు కొనుగోలు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. నాటి మొక్కల కాంట్రాక్టర్ ఇంట్లో జరిగిన శుభ కార్యానికి రెండు రోజుల పాటు మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఉండాల్సిన అవసరం ఏముందన్నారు. బ్లీచింగ్ పౌడర్ కొనుగోలులో లక్షల రూపాయలు అవినీతి జరిగిందన్నారు. ట్రాక్టర్ల కొనుగోలు బిఆర్ఎస్ నాయకునికి ఇచ్చి నాసిరకం ట్రాక్టర్లను కొనుగోలు చేశారని చెప్పారు. ఇదిలా ఉంటే మ్యాన్‌పవర్ ఏజెన్సీ కాంట్రాక్టర్లుగా ఆ పార్టీకి చెందిన కొంత మంది కౌన్సిలర్లు నిర్వహిస్తూ ఒక్కోక్కరి నుండి రూ. 2 నుండి 3లక్షలు దండుకోని నిరుద్యోగ యువతను దోచుకున్నారని ఆరోపించారు. అభివృద్ధి పనులు చేయకుండానే సిఎస్ఆర్ ఫండ్ ఖాతా నుండి కోట్ల రూపాయలు దారి మళ్లించారని చెప్పారు. మున్సిపల్ చైర్ పర్సన్‌గా గతంలో పని చేసిన గండూరి ప్రవళికప్రకాష్, ప్రస్తుత చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్‌లు కాంట్రాక్టర్లు వారి చేయి తడపందే బిల్లులు పాస్ చేయలేదన్నారు. 2015, 17,19,21,23 సంవత్సరాల్లో జరిగిన దురాజ్‌పల్లి జాతరకు మున్సిపాలిటి నుండి కేటాయించిన నిధులు పెద్ద ఎత్తున పక్కదోవ పట్టించి జేబులు నింపుకున్నారని అన్నారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లు అప్పటి కమీషనర్ రామానుజులరెడ్డితో కలిసి జాతర నిధులు స్వాహా చేసిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. వీటిని త్వరలో బయటపెడుతామన్నారు. సూర్యాపేట మున్సిపాలిటిలో జరిగిన అవినీతిపై మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇన్ చార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సిఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నామా అరుణ, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, ధరావత్ రవి, అన్నెపర్తి రాజేష్, ఎలిమినేటి అభినయ్, అనంతుల యాదగిరి, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల వీరమల్లు యాదవ్, కుంభం రాజేందర్, సిరివెళ్ల శభరి, మకట్‌లాల్, లింగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చేయాలి



**ప్రజాపక్షం/కోదాడ :** ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చేయాలని, గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని యువజన సం ఘాల జిల్లా కన్వీనర్ జె.నర సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సుందరయ్యాభవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కూల్ యూనిఫామ్స్, పుస్తకాలు పాఠశాలలో అమ్మకాలు కఠిన చర్యలు తీసుకోవా లని, అధికారులు దీనిపై నిఘా పెట్టాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు నెలకొల్పాలన్నారు. సామాన్యుడికి విద్య అందని ద్రాక్షలా మారిందని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు నెలకొల్పినప్పుడే అందరికి విద్య అందుతుందన్నారు. ప్రైవేట్ స్కూళ్ల బస్సులపై నిఘా ఉంచాలని, పర్మిట్ లేని కాలం చెల్లిన వాహనాలను సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సిబ్బంది లేక విద్యార్థులచే పనులు చేయిస్తూ ఇబ్బందులకు పాల్పడుతున్నారు. ఖాళీగా ఉన్న మండల విద్యాధికారుల పోస్ట్‌ను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఇప్పటికైనా విద్యాధికారులు ప్రైవేట్ పాఠశాలలను వెంటనే తనిఖీ చేయాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. సమావేశంలో జైసాయి,నాగరాజు, నవీదీప్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన తెల్ల గుడ్లగూబ ప్రత్యక్షం



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో శనివారం అరుదైన తెల్ల గుడ్లగూబ ప్రత్యక్షం అయింది.గుడ్లగూబ కాలు, రెక్క విరిగి కిందపడి ఉండటంతో గ్రామస్తులు వింతపక్షి అని చూసేందుకు తరలి వెళ్లారు. గ్రామస్తులు వెటర్నరి వైద్యునికి వద్దకు తీసుకెళ్లడంతో అతను చికిత్స చేశారు.అనంతరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అనిల్‌కుమార్‌కు తెల్ల గుడ్ల గూబను అప్పజెప్పారు.ఈ పక్షి ఎడారి ప్రాంతాల్లో మినహా దాదాపు ఎక్కడైనా కనిపిస్తుందని సాధారణ బార్న్ గుడ్లగూడ అని పిలుస్తారని వెటర్నరీ వైద్యుడు మధు తెలిపారు.

## సామ్రాజ్యవాదుల గుండెల్లో విప్లవ శిఖరం చెగువేరా

ఎఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్




**ప్రజాపక్షం/అలంపూర్ :** చేగువేరా సామ్రాజ్య వాదుల గెండెల్లో విప్లవ శిఖరం అని ఆయన స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ అన్నారు. శుక్రవారం నాడు ఎఐఎస్ఎఫ్ గద్వాల జిల్లా సమితి ఆధ్వర్యంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో చేగువేరా 96వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేగువేరా చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. అనంతరం ప్రవీణ్ మాట్లా డుతూ లాటిన్ అమెరికా సామ్రాజ్య వాదం ప్రజలపై చేస్తున్న దుశ్చర్యలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన వీరుడు చేగువేరా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సహాయ కార్యదర్శి హనుమేష్, నరేష్, ఉరుకుందు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల అవసరం ఉంది

### దేశంలో కమ్యూనిస్టులు బలపడితేనే సమన్యాయం
### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : దేశం భవిష్యత్‌కు కమ్యూనిస్టుల అవసరం ఉందని మేధావులు ఒప్పుకుంటున్నారని, కమ్యూనిస్టులు దేశంలో బలపడితేనే ప్రజలకు సమన్యాయం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. నరాటి ప్రసాద్ ప్రిన్సిపల్‌గా వ్యవహరించగా, మున్నా లక్ష్మీ కుమారి అధ్యక్షతన జరుగుతున్న సిపిఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో భాగంగా చివరి రోజు ఆయన మాట్లాడారు. మతం పేరిట రాజకీయాలు సరైనవి కావని దేశ ప్రజలు చెప్పకనే చెప్పారని, దేశంలో బిజేపికి 400లకు పైగా సీట్లు వస్తాయని భావించినప్పటికీ చతికల పడ్డారని, మతాధరంగా చేసే రాజకీయాలు తాత్కాలికమే అని అన్నారు. దేశ ప్రజలకు అభివృద్ధి అవసరమని, మతం రాజకీయాలు అవసరం లేదని చెప్పారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతోనైనా కేంద్రప్రభుత్వ వైఖరిలో మార్పు తెచ్చుకుని సరైన పాలన సాగించాలన్నారు. సబ్‌కే సాత్ సబ్‌కే వికాస్ అనే నినాదాన్ని పదేపదే చెప్పే మోడి ఆచరణలో మాత్రం సొంత ఎజెండాను పాటిస్తూ కార్పోరేట్‌లకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్టు ప్రస్తుత డిజైన్‌తో జిల్లాకు పెద్దగా ఒరిగిందేమీ లేదని, ఈ పాలకులైనా దాని డిజైన్ మార్చి పంట పొలాలకు గోదావరి జలాలు అందించాలన్నారు. గత పాలకుల వైఫల్యంతో అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నాయని, వాటిని ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తామని, సమస్యలు పరిష్కరించకుంటే ప్రశ్నించక మానమన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, రాష్ట్రసమితి సభ్యులు ముత్యాల విశ్వనాధం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి బ్రహ్మం, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్‌డి సలీం, చంద్రగిరి శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వరరావు, చలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్రకుమార్, దేవరకొండ శంకర్, మండల, పట్టణ కార్యదర్శులు వీశంశెట్టి పూర్ణచంద్రరావు, అడుమిల్లి సాయిబాబా, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, భుక్యా ధస్రు, డి సుధాకర్, పద్మానాభరాజు, గుగులోత్ రామచందర్, బంధం నాగయ్య, బొర్రా కేశవులు, జి.రామకృష్ణ, ఉయికే నారాయణ, ఎండి యూసఫ్, పి సతీష్, ధర్మ, వాగబోయిన రమేష్, అనంతనేని సురేష్, మువ్వ వెంకటేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మెరుగైన సేవలు

### ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

ప్రజాపక్షం/శివ్వంపేట : ప్రభుత్వ పాఠశాలల్లో విధ్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం జరుగుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చెన్నాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో విధ్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందజేశారు. అనంతరం విధ్యార్థులకు అక్షరభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మెరుగైన వసతులు కల్పించడం జరుగుతుందని, విద్యార్థులు వాటి సద్వినియోగం చేసుకొని మంచి ర్యాంకులు సాధించారని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ ఛైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, ఎంఈఓ బుచ్యానాయక్, కోఆప్షన్ సభ్యులు లాయక్, నాయకులు యాదాగౌడ్, గైని బైటి శ్రీనివాస్‌గౌడ్, చంద్రకళ శ్రీశైలంయాదవ్, మర్రి మహేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య సమస్యల పరిష్కారమే లక్ష్యం



### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

ప్రజాపక్షం/`సంగారెడ్డి ప్రతినిధిః ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటుకు 1 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికి అలోబండజోల్ టాబ్లెట్ వేయించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. నులి పురుగులతో వచ్చే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ బిసి మైనార్టీ సంక్షేమ శాఖ కెజిబివి వసతి గృహంలోని విద్యార్థులందరికి అల్బెండజోల్ మాత్ర వేయాలన్నారు. జిల్లాలో 0 నుండి 19 వయసు గల 4,05, 207మంది పిల్లలు ఉన్నారన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 20న జరగనున్న జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్బెండజోల్ మాత్రల పంపిణి ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యపరమైన సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీ హస్టల్‌లలో గురుకులాలు కెజిబివి వసతిగృహాలలోనూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలందరికి మాత్రలు వేయాలని సూచించారు. 20న మిస్సయిన వారికి 27న వేయించాలని పేర్కొన్నారు.

## అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి ప్రతినిధి: గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ పై రైతులు ఎలాంటి ఆందోళన చెందొద్దని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ పై చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన రైతులతో సమా వేశం నిర్వహించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధికి రహదారులు ఏర్పాటు అత్యంత అవసరమని గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. 3 మండలాల పరిధిలోని 13 గ్రామాలలోని రైతుల నుండి భూ సేకరణ చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. భూసేకరణ విషయంలో రైతుల సలహాలు, సూచనలు తెలుసుకుని ప్రభుత్వానికి నివేదికలుపంపనున్నామని,అందుకోసమే రైతులతో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ప్రాజెక్ట్ ల నిర్మాణం కోసం భూ సేకరణ చేయడం జరుగుతుందన్నారు. భూ సేకరణ చట్టం ప్రకారం రైతుల అభీష్టం ప్రకారమే భూసేకరణ చేస్తామని అన్నారు. 350 ఎకరాలు 35 కిలో మీటర్ల దూరంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే వస్తుందని రోడ్డు నిర్మాణం కోసం 45 మీటర్ల వెడల్పు సేకరణ చేయాల్సి ఉన్నదని అన్నారు. రైతులు తెలిపిన డిమాండ్లను ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్తామని భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్ట పరిహారం అందిస్తామని అభివృద్ధితో పాటు రైతులకు న్యాయం జరిగేలా చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగీలాల్, నేషనల్ హైవే అధికారులు, మూడు మండలాల రైతులుపాల్గొన్నారు.

## జనజీవన స్రవంతిలో కలిసి స్వేచ్ఛగా జీవించండి



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి/వెంకటాపురం (నూగూరు): జనజీవన స్రవంతిలో కలిసి స్వేచ్ఛగా జీవించాలని ములుగు ఎస్‌పి శభరీష్ అన్నారు. జిల్లా కేంద్రంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఛత్తీస్‌గడ్ సరిహద్దులో గల వెంకటాపురం మండలంతడపాల అటవీ ప్రాంతంలో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన వెంకటాపురం, వాజేడు ఏరియా కమిటి, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన సిపిఐ మావోయిస్టులు, మిలిషియా సభ్యులు కలిసి కర్రెగుటలపై, వారి గెరిల్లా బేస్ ఏర్పాటు చేయడంలో భాగంగా ప్రజలను, పోలీసులు అటవీ ప్రాంతంలోకి రాకుండా వారిని చంపాలనే ఉద్దేశ్యంతో కాలిబాటలా వెంబడి మందుపాతరలుఅమర్చుతున్నారనేసమాచారం మేరకు పోలీసులు కూంబింగ్ చేస్తుండగా తడపాల గ్రామానికి వెళ్లే కాలిబాట దారిలో మందు పాతరలను అమర్చుతుండగా కొంత మంది నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకిచెందినవనాయకులు,సభ్యులు,మిలిషియా సభ్యులు పోలీసులను చూసి అక్కడి నుండి పారిపోతుండగా పోలీసులు ఇద్దరు మహిళలు, నలుగురు పురుషులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి ఒక డిబిబిఎల్ తుపాకి, నాలుగు కిట్, బ్యాగులు, రెండు వాకి టాకీలు, ప్రేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఇందులో వెంకటాపురం వాజేడు ఏరియా కమిటీ డిప్యూటీ దళ కమాండర్ రీతాతోపాటుఇద్దరు దళ సభ్యులు, ముగ్గురు మిలీషియా సభ్యులు ఉన్నారు. వారు మందుపాతరలను అమర్చడానికి చేసిన ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. పట్టుబడిన వారిలో వాజేడు, వెంకటాపురం ఏరియా కమిటీ దళ డిప్యూటీ కమాండర్ కారం భుద్రి, పామేడు ఏరియా కమిటీ సభ్యురాలు సోడి కోసి(మోతే), బెటాలియన్ సభ్యుడు సోడి విజయ్(ఇడుమ), మిలిషియా సభులు కుడం దస్రు, సోడి ఉర్ర, మడకం భీమలను అరెస్టు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పని చేయుచున్న మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలిసి పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవాలని వారికి ప్రభుత్వం తరుపున పునరావాసం కల్పిస్తామని తెలిపారు. అంతేకాక నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి ప్రజలు ఎవరు సహకరించవద్దని కోరారు.

## పిల్లల బాగోగులపై ఆరా

ప్రజాపక్షం/జనగామ టౌన్: జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప చిల్డ్రన్స్‌హోమ్ (బాలసదన్)ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు పిల్లలు ఎలా చదువుకుంటున్నారు. సరైన వసతులు ఉన్నాయా లేదా సిబ్బంది బాగా చూసుకుంటున్నారా అని వారిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది, టీచర్ల వల్ల ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని సూచించారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వ్యాయామం చేయాలని దీంతో జ్ఞాపకశక్తి పెరుగుతుందని, సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని వారికి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ చీఫ్ ఎం రవీంద్ర న్యాయవాధి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఈ జోష్న న్యాయవాధి, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్ శ్రీహరి, చిల్డ్రన్ హోమ్ సూపరింటెంట్ వరుణిక, సిబ్బంది అధికారులు,తదితరులుపాల్గొన్నారు.

## కల్వర్టు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయండి



### నగర మేయర్ గుండు సుధారాణి

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి బల్దియా పరిధి 9వ డివిజన్‌లోని అలంకార్ జంక్షన్, కాకతీయ కాలనీ, యాదవనగర్ ఈఎల్ఎస్ఆర్, అమృత థియేటర్, హన్మకొండ పోస్టాఫీసు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి పనులు, శానిటేషన్ డి సిల్టింగ్ పనులను పరిశీలించి సుమర్థ నిర్వహణకు సంబంధిత అధికారులకు మేయర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని కాకతీయ కాలనీలో కల్వర్టు సరిగా లేనందున నూతనంగా నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. 100 ఫీట్ల రోడ్డు ప్రాంతంలో రోడ్డు వేయడానికి ప్రతిపాదనలు పంపించడం మంజూరు కావడం జరిగిందని ఆ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, ఇదే ప్రాంతంలో నిర్మాణ వ్యర్థాలు రోడ్డుపై ఉన్నందున ఆ యజమానికి జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. అమృత టాకీస్ ఏరియాలో డ్రైన్ నుంచి తీసిన సిల్ట్‌ను పరిశీలించి వర్షకాలం నేపథ్యంలో సిల్ట్ తొలగింపు ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పోరేటర్ చీకటి శారద ఆనంద్, ఎస్ఈ కృష్ణారావు, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, ఈఈ రాజయ్య, డీఈ రవికుమార్, ఏఈ శ్రీకాంత్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జర్నలిస్టుల స్పోర్ట్స్ మీట్

### పోటీలను ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర నాయకులు తక్కళ్లపల్లి



ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల స్పోర్ట్స్ మీ ట్ కార్యక్రమాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఈ పోటీలలో వరంగల్, హన్మకొండ,కాజీపేట పరిధిలోని జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. శనివారం మూడవ రోజు హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోటీలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అలాగే మరో టీమ్‌ను బీజేపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ప్రారంభించారు. అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్‌లో నాలుగు క్రికెట్ టీమ్‌ల మధ్య పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నిత్యం కాలంతో పోటీపడుతూ పని చేసే జర్నలిస్టులకు క్రీడలు ఒక ఆట విడుపుగా పని చేస్తాయని అని అన్నారు. కాగా సాయంత్రం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన క్యారం,చెస్ పోటీలను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ ఉమ్మడి జిల్లా ఇంచార్జీ ఎ.జగన్‌మోహన్ రావు,టిఎన్‌జీఒ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్,నాయకులుపుల్లూరి వేణుగోపాల్, సోమయ్య, రాజేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ట్రాఫిక్ ఏసీపీ సత్యానారాయణ,సీఐ నాగబాబు,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యామ్, బొడిగె శ్రీను, దుర్గా ప్రసాద్, అల్లం రాజేష్ వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, వలిశెట్టి సుధాకర్, బూర్ల నరేందర్, పొడిశెట్టి విష్ణు వర్దన్, ఈసి మెంబర్‌లు, సీనియర్ జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాల సముదాయం పనులు వేగవంతం



ప్రజాపక్షం/`పటాన్ చెరు : పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో 20 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 168 దుకాణాల సముదాయం పనులను వేగవంతం చేయాలని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సాయంత్రం మార్కెటంగ్ శాఖ అధికారులతో కలిసి మార్కెట్ యార్డులో చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 14 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో అన్ని రకాల వసతులతో మార్కెట్ యార్డును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర ,కర్ణాటక రాష్ట్రాలకు చెందిన రైతులు వ్యాపారులు మార్కెట్ యార్డులో క్రయవిక్రయాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎందుకు అనుగుణంగా 20 కోట్ల రూపాయలతో 168 దుకాణాల సముదాయం నిర్మిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ మూలంగా నిర్మాణ పనుల్లో జాప్యం ఏర్పడిందని త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కూరగాయలు, ఉల్లితో పాటు మేకలు, గొర్రెలు మార్కెట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎడి మాదవ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కమిటీ కార్యదర్శి శ్రీనివాస్‌పాల్గొన్నారు.

## లింగాలఘణపురం అభివృద్ధికి ప్రణాళిక



ప్రజాపక్షం/లింగాలఘణపురం: లింగాలఘణపురం మండలంలోని ప్రతి గ్రామానికి ఆరు నెలల్లో సాగునీరు అందించే బాధ్యత నాదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘణపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఘనపూర్, అశ్వరావుపల్లి రిజర్వాయర్ల నుండి వచ్చే యాసంగిలోపు అన్ని కాలువల మరమ్మత్తులు చేపట్టి ప్రతి గ్రామానికి సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ పనులను నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంత్రితో ప్రాజెక్టుపై సమీక్షసమావేశం నిర్వహిస్తానని తెలిపారు. మండలంలోని ముఖ్యమైన రోడ్లను జనగామ నుండి జీడికల్, జీడికల్ పల్లగూడ వయా గుమ్మడవల్లి, కోడూరు నుండి చీటూరు, సిరిపురం నుండి లింగాలఘణపురం, కిష్టపురం నుండి నేలపోగుల రోడ్లను పూర్తి చేసుకున్న తర్వాత మిగిలిన రోడ్లను పూర్తి చేసుకుందామన్నారు. కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరు శివకుమార్, జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, జీడికల్ దేవస్థాన చైర్మన్ మూర్తి, కాంగ్రెస్ నాయకులు బుషిగంపల ఆంజనేయులు, గుర్రం బాలరాజు, కూకట్ల మల్లయ్య, తూడి వెంకటేష్, కిషన్, బొల్లంపల్లి నాగేందర్, బైరపాక మనోహర్, నర్సింగ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో నిందితురాలు అరెస్టు

ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:ఫోక్సో కేసులో నిందితురాలైనమహిళను టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం సిద్దిపేట టూటౌన్ సిఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం సోలంకి గైక్వాడ్ రాధ(27) భర్త విజయ్,భర్త పిల్లలతో కలిసి సిద్దిపేట పట్టణం హనుమాన్ నగర్‌లో మూడు సంవత్సరాల క్రితం ఒక ఇంట్లో అద్దెకు ఉంటూ ఆ ఇంటి యాజమాని కొడుకు (16)ను మాయ మాటలతో లోబరుచుకొంది. తర్వాత మైనర్ బాలునితో ఎక్కడికైనావెళ్లిపోవాలనేఉద్దేశంతో అతన్ని ఒప్పించి నిందితురాలు బాలుని ఇంట్లో ఉన్న డబ్బులు, బంగారం తెప్పించుకొనితనభర్త, పిల్లలను వదిలి ఈ ఏడాది జనవరి 22న బాలున్ని తీసుకొని చెన్నై వెళ్లిందని తెలిపారు. బాలుని తల్లి ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందన్నారు. కేసును పరిశోధించామని,నిందితురాలు చెన్నైలో ఉన్నట్లు తెలిసిందని, పోలీసులు పట్టుకుంటారనే అనుమానంతో ఈ నెల 11న సిద్దిపేటలో బాలున్ని వదిలిపెట్టింది. ఇంటికి చేరుకోవడంతోబాలుని తల్లి పోలీస్‌స్టేషన్‌కు తెచ్చింది. బాలున్ని విచారించగా చెన్నైలో ఒక రూం అద్దెకు తీసుకుని ఉండేవారమని, డబ్బులు ఖర్చు అయిన తర్వాత బంగారాన్ని చెన్నైలో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మగా వచ్చిన డబ్బులు కూడా ఖర్చు అయినట్లు తెలిపారు. మహిళను పట్టుకొని ఫోక్సో కేసులో అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండుకు పంపించామనిటూటౌన్‌సిఐ ఉపేందర్ తెలిపారు.

## 22న హెచ్‌సిఎ టాలెంట్ హంట్

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: ఫాస్ట్ బౌలర్ల కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) ఆధ్వర్యంలో ప్రత్యేకంగా టాలెంట్ హంట్ ఈ నెల 22వ తేదిన నిర్వహిస్తుందని మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ జిల్లా ఇన్‌చార్జి బి.అజయ్‌సారధి రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో ఆ రోజున ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఆసక్తి గల క్రికెట్ క్రీడాకారులు నేటి నుంచి తమ పేర్లను హెచ్‌సిఏ అధికార వెబ్ సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందులో నమోదు చేసుకునే వారు గతంలో ఇండియా జట్టుకు కానీ హైదరాబాదు జట్టుకు గాని ఆడి ఉండకూడదన్నారు. ఇది కేవలం కొత్త వారి కోసమేనని బి.అజయ్‌సారధి రెడ్డి తెలిపారు.

## ఏజెన్సి మండలాల్లో తనిఖీలు



ప్రజాపక్షం/కొత్తగూడ: ఏజెన్సి కొత్తగూడ, గంగారం మండలాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఎంపీపీఎస్, స్పోర్ట్స్ స్కూల్స్, తాసీల్దార్ కార్యలయాలను అకస్మీకంగా తనిఖీ చేశారు. కలెక్టర్ మండలాలలోని వివిద రికార్డులను, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమయాపాలన పాటించి విధులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చె రోగుల పట్ల వైద్యులు అంకీత భావంతో పని చేస్తూ మెరుగైన వైద్యం, మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. తహశీల్దార్ కార్యలయాన్ని తనిఖి చేసి రికార్డులు పరిశీలించారు. కార్యలయానికి వచ్చె ఆర్జిదారులకు మెరుగైన సేవలందించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇతరత్రా భూసమస్యలను పరిష్కరించాలని అదేశించారు.

## ఎండు గంజాయి పట్టివేత

ప్రజాపక్షం/`సంగారెడ్డిప్రతినిధిః పటాన్ చెరు మండలంలోని ఇస్నాపూర్ తేజ కాలనీ లో ఎండు గంజాయిని అమ్ముతున్న జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సాజిద్ ఇక్బాల్ అనే వ్యక్తిని మెదక్ డివిజన్ ఎక్సైజ్ ఎన్ఫోర్మెంట్ అదికారులు పట్టుకున్నారు. 620 గ్రాముల ఎండు గంజాయ స్వాదీనం చేసుకున్న ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ న్ఫోర్మెంట్ అధికారులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆటపాటలతో సంతోషంగా ఉండాలి




ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: పిల్లలు ఆట, పాటలతో సంతోషంగా ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ కె సందీప అన్నారు. శనివారం అమె జనగామ పట్టణంలోని చిల్డ్రన్‌హోమ్(బాలసదనం)ను సందర్శించారు. అక్కడి మౌళిక వసతులు, ఆహారం అవుట్‌డోర్, ఇండోర్ గేమ్స్ వంటి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఆట, పాటల ద్వారా పిల్లలు సంతోషంగా ఉండాలన్నారు. బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని, నిత్యం ఉల్లాసంగా ఉండాలని, పరిశుభ్రత పాటించాలని, వ్యాయామం చేయాలని సూచించారు. సరియైన బోజనం అందిస్తున్నారా.. సబ్బులు, పేస్టులు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు వ్యాయామం చేయడం వలన జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ చీప్ ఎం రవీంద్ర, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఈ జోష్నా, ఆర్ శ్రీహరి, బాలసదన్ చిల్డ్రన్‌హోం సూపరిండెంట్ వరునిక తదితరులు పాల్గొన్నారు.

## 17 నుండి సదరం స్లాట్ బుకింగ్

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: ఈ నెల 17 నుండి సదరం స్లాట్ బుకింగ్‌కు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మొగులప్ప తెలిపారు. శనివారం ఆయనొక ప్రకటన చేస్తూ 20,27,28 తేదీల్లో సదరం క్యాంపులు నిర్వయిస్తున్నందున ఈ నెల 17 నుండి సదరం బుకింగ్ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతి స్లాట్ బుకింగ్‌కు 35 రూపాయలు మాత్రమే చెల్లించాలని, అంతకంటే ఎక్కువ రుసుము వసూలు చేస్తే సదరం నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. రెన్యూవల్‌కు 100 స్లాట్స్, కొత్తవారికి మరో 100 స్లాట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. మీ సేవా ద్వారా స్లాట్ ముకింగ్ చేసుకోవాలని, ఆదార్‌కార్డు, ఫోటో, మీసేవలో స్లాట్ బుక్ చేసుకున్న రసీదుతో క్యాంప్ సందర్భంగా తెచ్చుకోవాలని తెలిపారు.

## సిపిఐ తరగతులు ప్రారంభం

ప్రజాపక్షం/హనుమకోండ: జిల్లా ధర్మసాగర్ మండలకేంద్రములో రెండు రోజల పాటు జరుగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా స్థాయి శిక్షణా తరగతులు శనివారం ఘనముగా ప్రారంభం అయ్యాయి ఈశిక్షణ తరగతులను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి ముఖ్యలతిధిగా హాజరై ప్రారంభించారు.శిక్షణా తరగతుల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సిపిఐ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీనువాసరావు ఎగురవేశారు.ఈశిక్షణా తరగతులకు ఆదరి శ్రీనువాస్,ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు.మార్కిజంపై నేదునూరి రాజామౌళి పార్టీ నిర్మాణపై మాజీ ఎంఎల్ఏ సిహెచ్ రాజారెడ్డి,బోధించారు.ప్రజానాట్యమండలి నాయకులు లక్ష్మి నారాయణ,ఆరెల్లి రవి,కోట్టేపాక రవి,ఆధ్వర్యంలో పాటలు పాడి చైతన్యపరిచారు.

## భారీగా పోలీస్ బందోబస్తు...

ప్రజాపక్షం/బచ్చన్నపేట: చిన్నరామ్‌చర్ల 174 సర్వేనెంబర్‌లో శుక్రవారం అర్థరాత్రి గుడిసెలు వెలవడంతో జనగామ ఏసీపీ అంకిత్‌కుమార్ ఉదయాన్నే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితులను పర్యవేక్షించారు. ప్రభుత్వ భూమిలో ఎవరు అనుమతులు లేకుండా గుడిసెలు వేయరాదని సీపీఎం నాయకులకు, గుడిసెవాసులకు సూచించారు. అయినప్పటికీ గుడిసె వాసులు తమకు గూడు కల్పించాలని అధికారులను వేడుకున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరు గుడిసెలు వేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వారి వెంట నర్మెట సీఐ సాయి రమణ, తరిగొప్పుల ఎస్ఐ శ్వేత, నర్మెట ఎస్ఐ శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలే..

ప్రజాపక్షం/మంథని: వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత మనదేనని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్‌రెడ్డి సూచించారు. శనివారం మంథని మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో నిత్యం పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడా అపరిశుభ్రత నెలకొనకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.మున్సిపల్ సిబ్బంది, అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. అప్రమత్తంగా ఉండాలన్నారు.

## అసాంఘికశక్తులకు దూరంగా ఉండాలి



ప్రజాపక్షం/ కోటపల్లి/ బెల్లంపల్లి : అసాంఘిక శక్తులకు యువత దూరంగా ఉండాలని, ప్రజా శ్రేయస్సే పోలీసుల ముఖ్య ధ్యేయం అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ వాలీబాల్, క్రికెట్ కిట్స్, జెర్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ యువత అసాంఘిక శక్తులకు దూరంగా ఉంటూ మంచి మార్గం ఎంచుకొని సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయం అని, గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం పరిస్థితులు సౌకర్యాలు ఎన్నో మెరుగు పడ్డాయని అన్నారు. యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, స్పోర్ట్స్ కోటా తో కూడా ఉద్యోగాలకు ఎంపికయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. గంజాయి, మద్యం, జూదం వంటి చెడు వ్యసనాలకు, ఇతర చెడు మార్గాల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఉద్యోగాలు సంపాదించి, తమ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, గ్రామానికి, జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఒక్కరికి ఉద్యోగం వస్తే గ్రామంలో పది మంది తన వెంట వస్తారని అన్నారు. అనంతరం గ్రామంలోని యువకులతో చెడు అలవాట్లకు, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు దూరంగా ఉంటామని, సత్ప్రవర్తన తో అనుకున్న లక్ష్యంను సాధిస్తామని ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, చెన్నూర్ రూరల్ సిఐ సుధాకర్, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, కోటపల్లి ఎస్ఐ రాజేందర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్, యువకులు పాల్గొన్నారు.

## 19న జాబ్ మేళా

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ ప్రతినిధి : ప్రముఖ కంపెనీలలో పనిచేయుటకై జిల్లాలోని నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎ. రవికృష్ణ శనివారం తెలిపారు. ఈ నెల 19న ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో టాస్క్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సహకారంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాగజ్ నగర్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐసిఐసిఐ బ్యాంకులో రిలేషన్షిప్ మేనేజర్ పోస్టు ఖాళీలు 50, యెస్ బ్యాంక్‌లో రిలేషన్షిప్, మేనేజర్ పోస్టు ఖాళీలు 50 వరకు ఉన్నాయని తెలిపారు. ఏదయినా డిగ్రీ, 28 సంవత్సరాల లోపు వయోపరిమితి గల అభ్యర్థులు హాజరు కావాలన్నారు. జీతం రూ.18,000 నుండి 20,000 వరకు ఉంటుందని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 19న ఉదయం 11 గంటలకు జరిగే జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్తో పాటు బయోడేటాతో హాజరుకావాలని తెలిపారు.

## కొనసాగుతున్న మిషన్ భగీరథ సర్వే




ప్రజాపక్షం/లోకేశ్వరం:మండల కేంద్రంతో పాటు బిలోలి మన్మథ్ గ్రామాలలోని పంచాయతీ పరిధిలో జరిగిన మిషన్ భగీరథ ఇంటింటి సర్వే పనులను ఎంపీడీవో సొలమన్ రాజ్ పంచాయతీ కార్యదర్శి వినయ్ సాయి పరిశీలించడం జరిగింది.ఎంపీడీవో సోలమన్ మాట్లాడుతూ భగీదథ ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు సర్వేను చేపట్టినట్లు తెలియజేశారు.భగీరథ సర్వే ద్వారా సమగ్ర వివరాలను లబ్ధిదారుల నుంచి సేకరించాలని సర్వే టీం లకు తెలియజేశారు.

## ఆయిల్‌పామ్‌తోనే అధిక లాభాలు

ప్రజాపక్షం/దిలావర్పూర్: ఆయిల్ ఫామ్ పంటలతో అధిక లాభాలు పొందవచ్చని దిలావర్పూర్ మండల ఏఓ స్రవంతి అన్నారు.శనివారం మండలంలోని ఎక్స్ కమిషనర్ వెంకటరమణారెడ్డి హార్టికల్చర్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటి స్థానంలో మన మండలంలో 750 ఎకరాలలో పామ్ ఆయిల్ పంట సాగుతుందని,మొట్టమొదటి పంట కోతకు కూడా మన మండలంలోనే రావడం జరిగిందని,పంట దిగుబడిని పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు.మొత్తం 2021 మొక్కలను ఈ ఆర్టికల్చర్ లో నాటడం జరిగిందన్నారు.ఈ పంటను ఆసరాపేటలో ఉన్న ఫ్యాక్టరీ కి చేరుస్తారని,ట్రాన్స్పోర్ట్ ఖర్చులు కూడా కంపెనీ భరిస్తుందని రైతులు ఆందోళన చేందల్సిన అవసరం లేదని అన్నారు.ఏఈవోలు, లక్ష్మి ,శ్రీలత రైతులు తదితరులు ఉన్నారు.

## 17న ప్రజావాణి

ప్రజాపక్షం/ రామగిరి : బేగంపేట సెక్షన్ పరిదిలో గల గ్రామాలలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం రత్నాపూర్‌బేగంపేట్ సెక్షన్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకునిర్వహించడం జరుగుతుందని ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి శనివారం తెలిపారు. ఎలాంటి విద్యుత్ సమస్య ఉన్నా వినతి పత్రాలను పరిశీలించి, ఆ పనులను త్వరితగతిన పూర్తి చేయబడుననిఇప్పటి వరకు బుధవారం పేట గ్రామంలోని రామాయపల్లె సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి లైన్ల కింద మరియు ఎల్టీ లైన్లలో వంగిన పోళ్లను తెగిన స్టెలను సరి చేయడం జరిగిందనీ, మిగిలినవి కూడా సరిచేస్తామని తెలిపారు. రైతులు పొలాలలో వేసిన పోల్స్ కు స్టేవైర్ కట్ చేస్తుండటం వలన పోల్ వంగిపోయి వైర్‌లు కిందకు జరుగుతున్నాయని, దయచేసి వైర్‌లను కట్ చేయవద్దని తెలిపారు.

## సమస్యలుంటే ఫిర్యాదు చేయాలి

ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి: సిద్దిపేట జిల్లాలో ఉన్న విద్యార్థి సంఘాల నాయకులు చట్టాన్ని చేతిలోకి తీసుకోని బలవంతంగా పాఠశాలలను మూసి వేయడం,విద్యార్థులకు ఇబ్బందులను కలిగించడం వంటి కార్యక్రమాలను చేపడితే వారిపై చట్టపరమైనా కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి.అనురాధ శనివారం తెలిపారు.పాఠశాలల్లో విద్యార్థులకు ఏమైనా సమస్యలుంటే నేరుగా డిఈవో, అధికారులను,కలెక్టర్‌కు వినతి పత్రాలను అందజేయాలని సూచించారు.

## వ్యాధుల నియంత్రణపై సమీక్ష

ప్రజాపక్షం/ములుగుప్రతినిధి:సీజనల్ వ్యాధులు, అప్రమత్తత, వాటి నియంత్రణ వంటి విషయాలపై డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య రివ్యూ మీటింగ్ శనివారం నిర్వహించారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రవీందర్, డాక్టర్ పవన్, డాక్టర్ శ్రీకాంత్, ఇన్‌చార్జి ఏఎంఓ దుర్గారావు, హెల్త్ ఎడ్యుకేటర్ సంపత్, సబ్ యూనిట్ ఆఫీసర్లు ఉన్నారు.

# పెట్టుబడిదారులదే పెత్తనం

ప్రొఫెసర్ యుగల్ రాయలు




ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : ప్రజలచేత ఎన్నోకబడిన పాలకులు దేశాన్ని నవ్వులపాలు చేస్తున్నారని, వారి కనుసన్నల్లో పెట్టుబడి దారులు పెరిగిపోయి పెత్తనం మొదలు పెట్టారని ప్రొ.యుగల్ రాయలు అన్నారు. నరాటి ప్రసాద్ ప్రిన్సిపల్‌గా వ్యవహరించగా, మున్నా లక్ష్మీ కుమారి అధ్యక్షతన జరుగుతున్న సిపిఐ జిల్లాస్థాయి శిక్షణ తరగతుల్లో భాగంగా చివరి రోజు ఆయన నూతన ఆర్థిక విధానాలు, ప్రభుత్వరంగసంస్థల విధ్వంసం అనే అంశంపై మాట్లాడారు. దేశంలో వ్యవస్థ గాడితప్పుతోందని, పేదలు ఇంకా పేదలుగా, సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతున్నారని చెప్పారు. సంపద కొందరి చేతుల్లోనే ఉందని, దాని ఫలాలు వారికి మాత్రమే దక్కుతున్నాయని చెప్పారు. యువతకు ఉద్యోగ అవకాశాలు లేక జీవన ప్రమాణాలు దిగజారిపోతున్నాయని, పెద్దపెద్ద చదువులు చదువుకున్న వారు సైతం కొద్దిపాటి జీతాల కోసం కొలువులు చేస్తూ కాలం వెల్లదీస్తున్నారు. దేశభవిష్యత్ యువత పైనే ఆధారపడి ఉందని, అలాంటి యువత బ్రతుకులు గాల్లో దీపాలుగా మారిపోయాయని చెప్పారు. పాలకులు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ దేశ సంపదను కొల్లగొడుతున్నారన్నారు. దేశ ఆర్థిక పరిస్థితులు దిగజారుతున్నాయని, ప్రపంచ ఆర్థిక సూచిలో భారతదేశం అడుగుభాగానికి చేరుతోందని చెప్పారు. అధికారం చేపట్టిన తర్వాత ప్రజా శ్రేయస్సు కోసం ఆలోచించాల్సిన పాలుకులు ప్రతీ అంశానికి రాజకీయాలను ముడిపెట్టడం బాధాకరమని, మత, కుల ఆధారంగా పాలుకులు పావులు కదుపుతున్నారని, బడుగులు, బలహీలు బ్రతికే పరిస్థితి లేదన్నారు.పేదల నుండి ముక్కుపిండి వసూళ్లు చేస్తూ అయిన వారికి కోటాను కోట్ల రుణ మాఫీలు చేస్తున్నారని ప్రజాధనాన్ని ధారాదత్తం చేస్తున్నారని తెలిపారు.

## డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద ఉద్రిక్తత



ప్రజాపక్షం/కడెం: మండల కేంద్రం లోని డబుల్ బెడ రూమ్‌లో ఉంటున్న నిరుపేదలను అర్థరాత్రి వెళ్లిపోవాలని అధికారుల ఒత్తిడి చేయడంతో అక్కడికి చేరుకున్న సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు భుక్య రమేష్ పేద ప్రజలకు అండగా నిలిచారు.దీంతో పోలీసులకు నివాసముంటున్న పేద ప్రజల మధ్య వాగివాదానికి దిగడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.కడెం మండల గ్రామ పంచాయతీ ఐదుసార్లు గ్రామ సభ తీర్మానం చేసిన పేదలకు ఇవ్వకపోవడంతో వారు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో నివాసం ఉంటూ ఏర్పాటు చేసుకున్నారు.మండల తాహసిల్దార్,సిఐ,ఎస్ఐ బెదిరింపులకు గురి చేయడం జరిగిందని అధికారుల మూర్ఖత్వానికి ఇది నిదర్శనమని సిపిఐ నాయకులు అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న కడెం తాసిల్దార్ రావడంతో వారితో సిపిఐ నాయకులు రమేష్ వారితో మాట్లాడుతూ ఎవరైతే నిరుపేద వాళ్ళు ఉంటారో వాళ్ల కోసం సర్వే చేసి ఇండ్లు ఇవ్వాలని,లేనిపక్షంలోఇచ్చేంతవరకు ఇక్కడి నుండి కదిలేది లేదని అధికారులకు హెచ్చరిక జారీ చేశారు.రెండు రోజులో సమస్య పరిష్కరించకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# లింక్స్ పేరుతో ఎరవేస్తారు..

మితిమీరుతున్న సైబర్ నేరగాళ్ల మోసాలు.. జాగ్రత్త

జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్



ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల ప్రతినిధి : ప్రజల బలహీనతనే సైబర్ నేరగాళ్ల బలం అని తక్కువ సమయంలో డబ్బులు సంపాదన, వ్యక్తి గత విషయాలు పంచుకోవడం ,మన ప్రమేయం లేకుండా వచ్చే ఓటిపి షేర్ చేయడం, ఆన్లైన్ లో ఉద్యోగాల కోసం వెతకడం, ఆన్లైన్ కస్టమర్ కేర్ నంబర్స్ వెతకడం,మొబైల్ ఫోన్ కి వచ్చే అనుమానిత లింక్స్ పెరితో ఎరవేసి క్లిక్ చేయగానే మన అకౌంట్ లో ఉన్న డబ్బుకు ఊడ్చేస్తారని, ఇలాంటి సైబర్ మోసాలు ఎక్కవగా జరుగుతున్నయని, ఇట్టి సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అప్రమత్తత ద్వారానే సైబర్ నేరాలకు చెక్ పెట్టవచ్చని ఎస్ పి తెలిపారు.

### జిల్లాలో వారం రోజుల వ్యవధిలో నమోదైన సైబర్ కేసులు

సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితునికి సిబిఐ నుండి కాల్ చేస్తున్నామని చెప్పి మీ ఆధార్ తో ఇల్లీగల్ ప్రొడక్ట్స్ ఇండియా టు తైవాన్ ట్రాన్స్‌పోర్ట్ అవుతున్నాయి అని చెప్పి బెదిరించి మీ అకౌంట్ బ్లాక్ చేస్తామని బెదిరించి తన అకౌంట్లో ఉన్న మొత్తం రూపాయలు వారికి ట్రాన్స్ఫర్ చేయించుకున్నారు దాంతో బాధితులు 17,80,000 రూపాయలను నష్టపోయారు. సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుని వాట్సాప్ లో ఐపీఓస్ ఇన్వెస్ట్మెంట్ స్టాక్ మార్కెట్ గ్రూప్ లో ఆడ్ చేశారు స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేపిస్తున్నాము అని చెప్పి అందులో కొంత ఇన్వెస్ట్ చేయించారు ఇనిషియల్ అతనికి రిఫండ్ ఇవ్వడం వలన అతడు నమ్మి దాదాపుగా పది.లక్షల రూపాయలను ఇన్వెస్ట్ చేశాడు.తర్వాత అతడు విత్ డ్రా చేస్తాను అని అడగగా 20 టాక్స్ రూపంలో కడితేనే విత్ డ్రాకు అనుమతిస్తామని చెప్పారు అది ఫ్రాడ్ అని 1930 కి కంప్లైంట్ చేయడం జరిగింది. ఎలా రెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుని ఇంటి పైన సెల్ టవర్ ఇన్స్టాలేషన్ చేస్తామని బాధితుని నమ్మించగా అది నిజమే అని నమ్మి జిఎస్టి చార్జెస్ మరియు అదర్ ఎక్స్పెన్సివ్ రిజిస్ట్రేషన్ చార్జెస్ అని చెప్పి అమౌంట్ అడగగా బాధితుడుని 20,000 రూపాయలు మోసగించడం జరిగింది.

## బడి జీవితానికి భరోసా



సహాయ కార్మికశాఖ అధికారి జగదీశ్వర్‌రెడ్డి

ప్రజాపక్షం/ ఇచ్చోడ: బడి జీవితానికి భరోసానిస్తుందని జిల్లా సహాయ కార్మికశాఖ అధికారి జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. బడీడు పిల్లల్ని పనుల్లో పెట్టుకుని వారి చేత వెట్టిచాకిరి పనులు చేయించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మండల కేంద్రమైన ఇచ్చోడలో శనివారం కార్మిక శాఖ, మహిళ శిశు సంక్షేమశాఖ, బాల ల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనేవిద్యార్థులకుఉజ్వలభవిష్యత్తు ఉంటుందన్నారు. 18 లోపు బడీడు పిల్లల్ని పనుల్లో పెట్టుకుంటే రూ. 2 లక్షల జరిమానా, ఒక సంవత్సరం జైలు శిక్ష ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు మౌలి క వసతులను కల్పించి, మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇచ్చోడలో బడి బయట ఉన్న ఎనిమిది మంది బడీడు పిల్లల్ని గుర్తించి, వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పి ంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాజేంద్ర ప్రసాద్, వినోద్, రాజలింగం, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఉమారాణి, జిల్లా బాలల హక్కుల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ రవికాంత్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించరేమి?



ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు బి.అజయ్ సారధిరెడ్డి

ప్రజాపక్షం/మహబూబాద్ ప్రతినిధి : శనివారం రోజు మహబూబాబాద్ నియోజకవర్గంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు సొంత స్థలం భవనాలు నిర్మించాలని. అంగన్వాడి టీచర్లు ఆయాలకు వేతనాలు పెంచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని మహబూబాద్ పట్టణంలోని కంకర బోర్డ్ విక్రం నగర్ మిలిటరీ కాలనీ జగన్ కాలనీలలో ఖాళీగా ఉన్న ఆయాల పోస్టులను భర్తీ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.అజయ్ సారధిరెడ్డి ఈ సమస్యలన్నీ ఎమ్మెల్యే మురళినాయక్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలన్నీ త్వరలో పరిష్కారం చేయుటకు కృషి చేస్తానన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ అంగన్వాడి నేతలు మహముదా, వరలక్ష్మి పెరుగు కుమార్ వెలుగు శ్రావణ్ పాల్గొన్నారు.

## బడుల్లో మౌలిక వసతుల మాటేమిటి?



ప్రజాపక్షం/ముత్తారం : ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ముత్తారం మండల విద్యాధికారికి ఏఐఎస్ఎఫ్ మంథని నియోజకవర్గ కన్వీనర్ ఎడవెన కౌశిక్ శనివారం ఎంఈఓ కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్ సంపత్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని పారిశ్రామిక ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలలో కనీస సౌకర్యాలు లేవని, ముఖ్యంగా విద్యార్థులకు విద్యా పాఠాలు బోధించడానికి సరిపడా ఉపాధ్యాయులు లేరని, తరగతి గదులలో చదువుకోవడానికి వెలుతురు, బెంచీలు, ఫ్యాన్లు లేవని, రేకులు మిగిలిపోవడం వల్ల వర్షాకాలంలో విద్యార్థులు, వారి పాఠ్యపుస్తకాలు తడిసి ముద్దయి చదవలేని పరిస్థితి ఉందని శిధిలావస్థలో ఉన్న బిల్డింగ్ పెచ్చులు కిందపడి విద్యార్థులు గాయాల పాలయ్యే అవకాశం ఉందని, ఇలాంటివి పునరావృతం కాకుండా పునర్నిర్మాణం చేయాలని అయన అన్నారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, మధ్యాహ్నం భోజ నంలో నాణ్యత లేదని, నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిద్ధార్థ, ఈశ్వర్, సందీప్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బడి మానేసిన పిల్లలను చదువుకునేలా ప్రోత్సహించండి



జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం ఆసిఫాబాద్ మండలంలోని తూంపెల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సమరూప దుస్తులు,పాఠ్యపుస్తకాలు, మధ్యా హ్న భోజన వసతులపై విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలోచురుగ్గా పాల్గొని విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. బడి మానేసిన విద్యార్థులను గుర్తించి పాఠశాలలో చేర్పించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఉపాధ్యాయులుసమయపాలన పాటించాలని తెలిపారు. వర్షాలు కురిసినపుడు పాఠశాల భవనం పైకప్పు కురుస్తుందని, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఉపాధ్యాయులు తెలపడంతో కలెక్టర్ వెంటనే స్పందించి డాంబర్ షీట్ ఏర్పాటు చేయించారు. జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ భాస్కర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : ప్రజలకు సురక్షితమైన నీరు అందించేందుకే మిషన్ భగీరథ సర్వే చేపడుతున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శనివారం ఆసిఫాబాద్ మండలంలోని మోతుగూడ గ్రామంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి పర్యటించి మిషన్ భగీరథ నల్లాల ఇంటింటి సర్వేను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందించేందుకు సర్వే చేపడుతున్నామని, సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. సర్వే వివరాలను యాప్లో నమోదు చేయాలని, తప్పులు దొర్లకుండా త్వరగా పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంటింటి నల్లా కనెక్షన్లు కలిగిన నివాస గృహాలు, ఇంకా ఇవ్వాల్సిన ఇండ్ల వివరాలన్ని నమోదు చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డివిజినల్ పంచాయతీ అధికారి ఒమర్ హుస్సేన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మిషన్ భగీరథ సహాయ ఇంజనీర్ శైలేందర్, తదితరులున్నారు.

## ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయుల కొరత పట్టదా!




ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : పారిశ్రామిక ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని రామగుండం మండల విద్యాధికారి కార్యాలయంలోని సీసీ ఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలలో కనీస సౌకర్యాలు లేవని, ముఖ్యంగా విద్యార్థులకు విద్యా పాఠాలు బోధించడానికి సరిపడు ఉపాధ్యాయులు లేరని, తరగతి గదులలో చదువుకోవడానికి వెలుతురు ,బెంచీలు, ఫ్యాన్లు లేవని, రేకులు పగిలిపోవడం వల్ల వర్షాకాలంలో విద్యార్థులు, వారి పాఠ్యపుస్తకాలు తడిసి ముద్దయి చదవలేని పరిస్థితి ఉందని, శిధిలవస్థలో ఉన్న బిల్డింగ్ పెచ్చులు కిందపడి విద్యార్థులు గాయాల పాలయ్యే అవకాశం ఉందని, ఇలాంటివి పునరావృతం కాకుండా పునర్నిర్మాణం చేయాలని ఆయన అన్నారు.త్రాగునీరు ,మరుగుదొడ్లు ,మూత్రశాలలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, మధ్యాహ్నం భోజనంలో నాణ్యత లేదని నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంగే రాహుల్, పప్పు శ్రీకాంత్, నాగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేకతను చాటుకుంటున్న మదర్‌థెరిస్సా



జాబ్‌మేళా సక్సెస్

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : ఈ సంవత్సరం మరియు గత సంవత్సరం బిటెక్ మరియు ఎంబీఏ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కంపెనీలను సంప్రదించి ప్లేస్మెంట్లో పలువురు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్‌కుమార్, డైరెక్టర్ ఎడవల్లి నవత తెలిపారు.గత 25 సంవత్సరాలుగా తమ కళాశాల వినూతనమైన కోర్సులను ప్రవేశ పెడుతూ ప్రత్యేకతను చాటుతుందని, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్ తెలిపారు.కళాశాల డైరెక్టర్ అడవల్లి నవత మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి సంవత్సరం చదువు పూర్తి చేసుకున్నవిద్యార్థులుతమకళాశాలలోక్యాంపస్ ప్లేస్మెంట్స్ ద్వారా ఉద్యోగాలను పొందడం ఆనందంగా ఉందన్నారు.ఈ ఏడాది బీటెక్ ఇంజనీరింగ్‌లో నూతన కోర్సులు బయోటెక్నాలజీ,ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్‌లను ప్రవేశపెడుతున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. నేడు జరిగిన క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో సుమారు 215 మంది విద్యార్థులు పాల్గొనగా 57మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించినట్టు తెలిపారు.క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ లో కళాశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ తో పాటు విభాగాధిపతులుడాక్టర్ ఉపేందర్ బూర్ల శ్రీనివాస్ జయంత్ రెడ్డి సదానందం సంతోష్ అంబిక వినోద పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అండర్‌గ్రౌండ్ మైన్స్ మూసివేత కుట్రను అడ్డుకుంటాం : రాజ్‌కుమార్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సింగరేణి యాజమాన్యం అండర్‌గ్రౌండ్ మైన్స్‌లలో నష్టాలను చూపిస్తూ ఓసిల ద్వారా లాభాలు వస్తున్నాయని యూజీ గనులను మూసివేసే కుట్ర చేస్తుందని, దాన్ని అడ్డుకుంటామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ హెచ్చరించారు. శనివారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 6 ఇంక్లైన్ లో ఫిట్ సెక్రటరీ జి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో రాజ్‌కుమార్ మాట్లాడుతూ అండర్‌గ్రౌండ్ ఉన్న ఎస్‌డిఎల్‌సి బాండ్ల కాలపరిమితి ముగిసిన పాత వాటితోనే పనిచేయడం వాటికి సరైన మెటీరియల్ తీసుకురావడంలో యాజమాన్యం వైఫల్యం చెందిందని, అండర్‌గ్రౌండ్ గనులలో నష్టాలను చూపించి వాటిని మూసే కుట్ర యాజమాన్యం చేస్తుందని ఈ కుట్రను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని కార్మికులకు వివరించారు. కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, మాతంగి రామ్‌చందర్, చంద్రమౌళి, సత్యనారాయణ, మనోజ్ కుమార్, రాజన్న, హకీమ్, లక్ష్మణమూర్తి, శ్రీను, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమం మరచిన సింగరేణి యాజమాన్యం : ఎఐటియుసి



**ప్రజాపక్షం/మందమర్రి :** సింగరేణి యాజమాన్యం కార్మికుల సంక్షేమం మరచిందని ఎఐటియుసి నాయకులు శైలేంద్ర సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కెకె 5 ఇంక్లైన్ గనిలో ఎస్‌సిడబ్ల్యు, ఎఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో గూట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి కార్మికులు సమిష్టి కృషితో శ్రమిస్తూ లాభాలు గడిస్తుంటే, యాజమాన్యం కార్మికుల సంక్షేమం మరచి సిఎంపిఎఫ్ చిట్టీలు పంచకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. కోల్ ఇండియా లో మాదిరి సింగరేణిలో కార్మికులకు ఆదాయపన్నుపై రాయితీ ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికుల సొంత ఇంటి కలను సాకారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్, బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్, విక్రమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రైతుల ధర్నా

### గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని డిమాండ్



**ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్ :** భూపాలపల్లి–పరకాల 353 జాతీయ రహదారిపై గ్రీన్ ఫీల్డ్ హైవే పథకంలో భూములు కోల్పోయిన బాధిత రైతులు శనివారం ధర్నా నిర్వహించారు. జాతీయ రహదారిపై తమ భూములను వదులుకోనేది లేదంటూ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే కింద జిల్లాలోని మూడు మండలాలు భూసేకరణ జరుగుతుందని, సుమారు 14 గ్రామాలకు చెందిన రైతులు తమ భూములను కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సన్న, చిన్న కారు రైతులు, వితంతువులు, ఒంటరి మహిళలు ఎక్కువగా జీవనోపాధి కోల్పోవలసి వస్తుందని తెలిపారు. సుమారు 350 ఎకరాల భూమి సేకరణలో భాగంగా 14 గ్రామాల ప్రజలకు ప్రభుత్వ అధికారులు నోటీసులు ఇచ్చిందన్నారు. ఇందులో భాగంగా మొగుళ్ళపల్లి, రంగాపురం, అంకుషాపూర్, గిద్దముత్తారం, నవాబుపేట, కాల్వపల్లి, ఇసిపేట పేట్, మేదరమెట్ల, పంగిడిపల్లి, రాఘవాపూర్ గ్రామాలలో ఎక్కువ శాతం భూమి కోల్పోతున్నారన్నారు. అరకోరా డబ్బులు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందని రైతులు వాపోయారు. ఈ వ్యవసాయ భూమి కాస్త పోతే తమకు జీవనోపాధి కోల్పోతామని ఆవేదన చెందారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు.

# మార్క్సిజంతోనే పురోగమనం

### సంస్థాగత నిర్మాణమే లక్ష్యంగా కార్యచరణ శిక్షణా తరగతుల్లో కూనంనేని






**ప్రజాపక్షం/ఖమ్మం :** మార్క్సిజంతోనే దేశం పురోగమిస్తుంది తప్పా మరో ప్రత్యామ్నాయ మార్గం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. కమ్యూనిజం అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. సిపిఐ జిల్లాస్థాయి శిక్షణ తరగతుల్లో భాగంగా రెండవ రోజు 'ప్రస్తుత రాజకీయ పరిస్థితులు–సిపిఐ' అనే అంశాన్ని కూనంనేని బోధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పలు అంశాలు రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయని, ప్రజల నిస్పష్ట అభిప్రాయం ఎన్నికల సందర్భంగా బహిర్గతం కావడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి ఎన్నికల సందర్భంలోను ఏదో ఒక అంశం రాజకీయాలను ప్రభావితం చేసి గెలుపోటములను నిర్దేశిస్తుందన్నారు. ఒకసారి సానుభూతి ఓట్లు, మరోసారి మతపరమైన ఓట్లు కొన్ని పార్టీలను అధికారంలోకి తీసుకువస్తున్నాయన్నారు. పాలనపద్ధతులు పేద, అట్టడుగువర్గాల సంక్షేమం, ఆర్థికవిధానాలు, అభివృద్ధి ఎన్నికల్లో ఎజెండా అంశాలుగా రావడం లేదన్నారు. సిద్ధాంతం లేకుండా కొన్ని బూర్జువాపార్టీలు పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు సిద్ధాంతం మాత్రమే ప్రజల అవసరాలను గుర్తిస్తుందన్నారు. దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని ఇది తీవ్రఅశాంతికి దారితీయడంతో పాటు ఆందోళన కలిగిస్తుందని కూనంనేని తెలిపారు. కమ్యూనిజం మాత్రమే ఈ దేశానికి ప్రత్యామ్నాయమని, పార్టీని మరింత విస్తరించాల్సిఉందని ఆయన తెలిపారు. కమ్యూనిస్టుల అవసరం పెరుగుతున్న నేపథ్యంలో, అందుకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలన్నారు. యువతను పార్టీ వైపు ఆకర్షించాలంటే సంస్థాగత నిర్మాణం ప్రధానమైందని, ఒకపక్క ఆందోళనలు, మరో పక్క సైద్ధాంతిక శిక్షణ, సైద్ధాంతిక ప్రచారం పార్టీని బలోపేతం చేయనున్నాయని ఆయన తెలిపారు. కుల, మత, ఆర్థిక పరిస్థితులకు అతీతంగా ప్రజలందరినీ ఏక దృష్టితో చూడగలిగిన సిద్ధాంతం కమ్యూనిజం మాత్రమే అన్నారు. పార్టీ బలానికి అనుగుణంగా పోరాట కార్యక్రమం రూపొందించబడాలని కూనంనేని సూచించారు.

### ప్రజాసంఘాల బలోపేతంపై దృష్టి : బాగం

పార్టీ అనుబంధ సంఘాలను బలోపేతం చేయడం ద్వారా మాత్రమే పార్టీ విస్తరణ సాధ్యమవుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ తరహాలోనే ప్రజాసంఘాలు దైనందిన కార్యాచరణ రూపొందించుకుని అందుకు అనుగుణంగా పనిచేయాలన్నారు. పార్టీ నిర్మాణంపై కేంద్రీకరించి కార్యక్రమాల రూపకల్పన చేసి అమలుచేయాలని, అప్పుడే పార్టీ విస్తరణ సాధ్యమవుతుందన్నారు. 'పార్టీ నిర్మాణం నూతన సవాళ్లు' అనే అంశాన్ని ఆయన బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూర్జువా పార్టీలు అధికారం లక్ష్యంగా పనిచేస్తున్నాయని, అధికారం కోసం ప్రజలను వంచిస్తున్నారని ఆయన తెలిపారు. అచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి రావడం, ఇచ్చిన హామీలను మరచిపోవడం జరుగుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీలకు ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో బూర్జువా పార్టీలతో పొత్తు తప్పకపోవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని గ్రామ పంచాయితీలు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, మున్సిపాలిటీలు, సొసైటీలకు ఎన్నికలు జరగనున్నాయన్నారు. ప్రతి ఎన్నికలోను బలానికి అనుగుణంగా విజయం సాధించే దిశగా ఆలోచన చేయాలని హేమంతరావు కోరారు. శిక్షణా తరగతుల్లో పార్టీ కార్యక్రమాలపై సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రసంగించగా శిక్షణా తరగతులకు జమ్ముల జితేందర్‌రెడ్డి ప్రిన్సిపాల్‌గా, శింగు నర్సింహారావు వైస్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా పంట నమోదు ప్రక్రియ

### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గతంలో ప్రతి విత్తన కంపెనీ రాష్ట్రప్రభుత్వానికి ఇచ్చిన హామీ మేరకు విత్తన ప్యాకెట్లు సరఫరా చేశారా లేదా, ఆ ప్యాకెట్లు రైతులకు చేరాయా లేదా తనిఖీ చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. పంటల నమోదు ప్రక్రియ పారదర్శకంగా, ఎటువంటి లోపాలకు తావులేకుండా జరగాలని సూచించారు. కేంద్రప్రభుత్వ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ రాష్ట్రానికి అవసరమైన ఎరువులు రెండు నెలల ముందుగానే తెప్పించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేటివ్, సంబంధిత కార్పొరేషన్‌ల రాష్ట్రస్థాయి అధికారులతో మంత్రి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, ఇతర శాఖల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను దేనికోసమైతే కేటాయించారో, ఆ లక్ష్యాలు నెరవేర్చేవిధంగా ఉపయోగంలోకి తీసుకుచ్చి, రైతులకు ప్రయోజనం చేకూర్చాలని సూచించారు. ముఖ్యంగా విత్తనోత్పత్తిక్షేత్రాలలో విత్తనోత్పత్తి, ప్రభుత్వ నర్సరీలలో పూలు, పండ్ల మొక్కలు ఉత్పత్తి చేసి రైతులకు తక్కువ ధరలో నాణ్యమైన విత్తనాలు, మొక్కలు సరఫరా చేసేవిధంగా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. మార్కెటింగ్, గిడ్డంగుల అధికారులు, మార్క్‌ఫెడ్ అధికారులతో సమీక్షిస్తూ, గతంలో సూచించిన విధంగా సౌరవిద్యుత్ యూనిట్లను నెలకొల్పే అవకాశాలపై సంస్థల వారిగా ప్రగతిని ఆరాతీశారు. పహడిషరీఫ్‌లో వక్ఫ్ భూములలో ఏర్పాటు చేసిన తాత్కలిక షెడ్లలో సబ్ మార్కెట్ ప్రారంభించేందుకు అవకాశాలను పరిశీలించాల్సిందిగా మార్కెటింగ్ సంచాలకులను ఆదేశించారు. పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ గురించి వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హరిత మంత్రికి వివరిస్తూ, 61.15 కోట్లు విలువగల 1,09,937 క్వింటాళ్ళ విత్తనాలు రైతులకు అందచేశామని, ఇంకా అవసరమున్న మేరకు విత్తనాలు తెప్పించి ఇస్తున్నామని తెలిపారు. గతేడాది 15 జూన్ నాటికి 64,34,215 పత్తి ప్యాకెట్లు రైతులకు అందుబాటులో ఉంచగా, ఈ సంవత్సరం 1,02,45,888 ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, రైతులు ఇప్పటికే 62 లక్షల ప్యాకెట్లు కొనుగోలు చేశారన్నారు. జూన్, జులై నెలల అవసరాల మేరకు అన్ని ఎరువులు తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామని డైరెక్టర్ గోపి తెలిపారు. 7,97,194 మెట్రిక్ టన్నుల యూరియా, 75,278 మెట్రిక్ టన్నుల డిఎపి, 4,27,057 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 26,396 మెట్రిక్ టన్నుల మ్యూరెట్ ఆఫ్ పోటాష్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉద్యానశాఖ డైరెక్టర్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పాంల కంపెనీల ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, నిర్దేశిత లక్ష్యాల మేరకు ఫలితాలు చూపని కంపెనీలకు నోటీసులు ఇచ్చామని తెలిపారు. మంత్రి స్పందిస్తూ అటువంటి కంపెనీలపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రిప్, స్ప్రింక్లర్స్ సౌకర్యం కేవలం ఆయిల్‌పామ్ పంటకే కాకుండా ఇతర పంటలకు వర్తింపచేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, దానికనుగుణంగా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. సమీక్షా సమావేశంలో వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, హాకా ఇంఛార్జి మేనేజింగ్ డైరెక్టర్ సత్యశారద, ఆగ్రో మేనేజింగ్ డైరెక్టర్ రాములు, వేర్‌హౌస్ మేనేజింగ్ డైరెక్టర్ జితేందర్‌రెడ్డి, మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

### పల్లా నర్సింహారెడ్డి డిమాండ్

**ప్రజాపక్షం/దేవరకొండ :** రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పల్లా పర్వత్‌రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో పోలే వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సిపిఐ నియోజకవర్గ సమావేశంలో నర్సింహారెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున రైతులు మోసపోకుండా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించి, నాసిరకపు పురుగు మందులు అరికట్టాలని అన్నారు. వానాకాలం రైతుబంధు డబ్బులు వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేసి, 24గంటలు వైద్యసదుపాయం అందించాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో ఓపి ఫీజు 300రూపాయల తీసుకుంటున్నారని, ఇది పేదప్రజలకు భారంగా అవుతుందని, 100 రూపాయలు ఓపి ఫీజు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి మైనోద్దీన్, ఉప్పునూతల వెంకటయ్య, ఎస్.కనకాచారి, నూనె రామస్వామి, దేపా సుదర్శన్‌రెడ్డి, బొమ్మ అచ్చయ్య, నూనె వెంకటేశ్వర్లు, వలమల్ల ఆంజనేయులు, జూలూరి వెంకట రాములు తదితరులు పాల్గొన్నారు.




## గురుకుల నియామకాలు పొందిన అభ్యర్థులకు పోస్టింగ్‌లు ఇవ్వాలి

### ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** గురుకుల విద్యాసంస్థల్లో వివిధ కేటగిరిల్లో కొత్తగాఉద్యోగాలు దక్కించుకున్న అభ్యర్థులకు పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వలేదని, సత్వరమే స్పందించి పోస్టింగులు ఇవ్వాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ, మహాత్మాజ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ, తెలంగాణ గురుకుల విద్యాసంస్థల సొసైటీల పరిధిలో 9వేలకు పైబడి ఉద్యోగాల భర్తీకి అర్హత పరీక్షలు పూర్తి చేసి, ఫలితాలను ప్రకటించి 8600 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేసిందన్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా దాదాపు 7100 మందికి రెండు దఫాలుగా నియామక పత్రాలు సైతం అందించారన్నారు. నియామక పత్రాలు అందించిన వారికి పోస్టింగ్ ఇవ్వాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారన్నారు. గురుకుల బోర్డు నుంచి ఎలాంటి ఉలుకుపలుకు లేకపోవడంతో అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి చొరవ తీసుకోని గురుకుల విద్యాసంస్థల్లో ఎన్నికైన వారికి పోస్టులను ఇవ్వాలని ఆయన కోరారు.

## పోలీస్ పహారా మధ్య భూసర్వే : అడ్డుకున్న రైతులు

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పోలీస్ పహారా మధ్య నాగపూర్–అమరావతి జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చేపట్టిన భూసర్వే తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. తమ అనుమతి లేకుండా మా భూముల్లో సర్వే ఎలా చేస్తారంటూ బాధిత రైతులు అడ్డుకున్నారు. నాగపూర్ నుంచి అమరావతి వరకు నిర్మించే జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ఖమ్మం అర్బన్ పరిధిలోని బల్లేపల్లి రెవెన్యూలో, రఘునాథపాలెం మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం రెవెన్యూలో, చింతకాని మండల పరిధిలోని వందనం రెవెన్యూ పరిధిలో భూసేకరణకు సంబంధించి శనివారం సర్వే చేపట్టారు. రెవెన్యూ, జాతీయరహదారుల సంస్థ అధికారుల ఆధ్వర్యంలో నాలుగు బృందాలు పోలీస్ పహారా మధ్య సర్వే చేపట్టారు. సర్వే చేస్తున్నారన్న సమాచారం అందుకున్న బాధితులు ఆ ప్రాంతానికి వచ్చి సర్వేను అడ్డుకున్నారు. తమ అనుమతులు లేకుండా భూసర్వే చేయడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. కోట్ల రూపాయల విలువ చేసే భూమిని అవసరం లేకపోయినా జాతీయ రహదారుల నిర్మాణం పేరుతో తీసుకుంటున్నారని వాపోయారు. ఇప్పటికే ఖమ్మంలో పలు జాతీయ రహదారులు నిర్మాణమవుతున్నాయని వాటికి ఈ రహదారిని అనుసంధానం చేయాలని కోరినా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. సర్వేను అడ్డుకోవడంతో కొంతసేపు వైరా రోడ్డు ప్రధాన రహదారిపై ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. పోలీసులు ఆందోళన చేస్తున్న వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సర్వే నిర్వహించారు. నాగపూర్ నుంచి అమరావతి కి నిర్మించే జాతీయ రహదారికి సంబంధించి 150 అడుగుల విస్తీర్ణం మేర సర్వే నిర్వహించి జెండాలు పాతారు. ఖమ్మం అర్బన్ పరిధిలోని బల్లెపల్లి నుంచి వి.వెంకటాయపాలెం మీదుగా వందనం రోడ్డు కృష్ణావెంచర్ వరకు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారు. గతంలో 200ల అడుగులకుపైగా రోడ్డు నిర్మాణానికి సర్వే చేయగా దానిని 150 అడుగులకు తగ్గించారు. వి.వెంకటాయపాలెం శివదాబా వద్ద 300 అడుగుల మేర భూమికి హద్దులు ఏర్పాటు చేశారు. కొంతకాలంగా ఈరహదారి నిర్మాణం నమూనా మారుతుందని బాధితులు ఆశగా ఎదురు చూశారు. ఇప్పుడు సర్వే చేయడంతో రహదారి నిర్మాణంలో మార్పులు ఉండవని తెలుస్తుంది. ఈ సర్వేలో తహసీల్దార్లు స్వామి, లుథర్ విల్సన్, సిఐలు తదితరులు పాల్గొన్నారు.



## తక్షణమే రెగ్యులర్ విసిలు

(మొదటి పేజీ తరువాయి)

నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, గ్యార నరేష్, ఓయూ కార్యదర్శి నెల్లి సత్య మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత 2014 సంవత్సరం నుండి 2016 వరకు అదేవిధంగా 2019 నుంచి 2021 సంవత్సరం కాలంలో ఇన్చార్జి వీసిలతో (సీనియర్ ఐఏఎస్ అధికారుల) పర్యవేక్షణలో యూనివర్సిటీల నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వీసీలను నియమించడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరే అలసత్వం వహిస్తుందని విమర్శించారు. ఇప్పటివరకు కూడా రెగ్యులర్ వీసీలను నియమించకుండా ఇన్చార్జి వీసీలతో (సీనియర్ ఐఏఎస్ అధికారుల) పర్యవేక్షణలో పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. వైస్ ఛాన్సలర్ నియామకానికి ఏర్పాటుచేసిన సెర్చ్ కమిటీలు ఇప్పటివరకు ఒక్కసారి కూడా సమావేశం కాలేదంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి విసిల నియామకం పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చు తక్షణమే ప్రభుత్వం ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు రెగ్యులర్ వీసీలను నియమించకపోతే దశలవారీగా విద్యార్థులను సమీకరించి ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కొనసాగిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు .

## మీవా? మావా? (మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా యెడియూరప్ప కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నదని కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామి ఆరోపించారు. దీనికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందిస్తూ 'తమపై బిజెపి కేసులు నమోదు చేసినప్పుడు , తమను లక్ష్యంగా చేసుకోవడం కాదా? తనపై, ఉపముఖ్యమంత్రి డి.కె.శివకుమార్‌పై, రాహుల్‌గాంధీపై కేసులు నమోదు చేయలేదా? వాటినెమంటారు, రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు చేయలేదా? దీనిని ఏమనాలి?' అని సూటిగా ప్రశ్నించారు. 'ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను జైలుకు పంపించారని, వాటిని ద్వేష రాజకీయాలు అనాలా? ప్రేమ రాజకీయాలు అనాలా? ఎవరు ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతున్నారు? తామెప్పుడు ప్రతీకార రాజకీయాలకు పాల్పడలేదని, తాను పాల్పడబోనని, తాను నిన్న మొన్న రాజకీయాలలోకి వచ్చినవాడిని కాదని, ప్రతీకారమనేది బిజెపి పని' అని తీవ్ర స్థాయిలో సిద్ధరామయ్య ధ్వజమెత్తారు. కాగా, యెడియూరప్పను పోస్కో కేసు కింద అరెస్టు చేయకుండా కర్నాటక హైకోర్టు సిఐడికి ఆదేశాలు జారీ చేసింది.

## ఆర్‌టిసి రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కార్మికులకు రావాల్సిన రీయింబర్స్‌మెంట్ ను ఆర్‌టిసి యాజమాన్యం ప్రభుత్వం నుండి రాబట్టేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌టిసి బోర్డ్ మాజీ డైరెక్టర్ ఎం.నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంతో ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్‌ను జాప్యం చేస్తుందనే మిషతో ఆర్‌టిసి టిక్కెట్లకు డబ్బులు చెల్లించే పురుషులను ఆకర్షించాలని, వారి సంఖ్యను పెంచాలని యాజమాన్యం డ్రైవర్లు, కండక్టర్లపై ఒత్తిడి చేయడం సరికాదన్నారు. రోజు వారీ సంస్థకు రూ. 20 కోట్ల ఆదాయాన్ని తెచ్చే డ్రైవర్, కండక్టర్లపై ఇప్పటికైనా ఒత్తిడి తగ్గించకపోతే త్వరలో బాయ్‌కాట్ ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## మార్గదర్శకాలు జారీ

(మొదటి పేజీ తరువాయి)

వారు ప్రస్తుత మార్గదర్శక విలువను ప్రస్తుత బహిరంగ మార్కెట్ విలువలతో ధృవీకరించాలి.

■ కావున బహిరంగ మార్కెట్ విలువలు ఒకే విధమైన విధంగా ఉన్నట్లు గుర్తిస్తే సమానంగా నిర్వహించేలా చూడాలి. ఒక బిందువు నుండి మరొక బిందువుకు క్రమంగా తగ్గుదల/పెరుగుదల ఉండవచ్చు కానీ నిర్దిష్ట వ్యాసార్థంలో ఏటవాలుగా పెరుగుదల లేదా పతనం భూమిపై వాస్తవ పరిస్థితిని సరిగ్గా ప్రతిబింబించకపోవచ్చు. డిఆర్‌లు, డిఐజిలు ఈ పనిపై దృష్టి సారిస్తారు. వివిధ రిజిస్ట్రేషన్ జిల్లాలు, జోన్‌లలో ఎస్ఆర్‌ఓలు ఉన్నప్పుడు దానిని పర్యవేక్షిస్తారు.

■ వ్యవసాయ భూములకు సంబంధించి, ప్రస్తుత బహిరంగ మార్కెట్ విలువలను రెవెన్యూ, పంచాయతీ అధికారుల నుండి నిర్ధారించాలి.

■ మునుపటి సవరణలో తప్పుగా స్థిరీకరణ కారణంగా లేదా మార్కెట్ కారణంగా, బహిరంగ మార్కెట్‌లోని ఆస్తి విలువలు మార్గదర్శక విలువల కంటే తక్కువగా ఉంటే, డిప్యూటీ ఇన్స్‌స్పెక్టర్ జనరల్ కాష్ కేసును జాగ్రత్తగా పరిశీలించి, అతని వ్యాఖ్యలను జతపర్చాలి. సరైన నిర్ణయం తీసుకోవడానికి కమిటీ ఉంటుంది.

■ ఏదైనా సర్వే నెంబర్‌ను ఫారమ్ 6లో తప్పుగా చేర్చినట్లయితే, అది సాధారణ వ్యవసాయ రేటు కంటే ఎక్కువ సంభావ్యతను కలిగి లేనప్పటికీ, అది సరైన నిర్ణయం తీసుకోవడానికి కమిటీ ముందు ప్రవేశపెట్టం ద్వారా ఫారం 6 నుండి తొలగించబడుతుంది.

■ పట్టణ ప్రాంతాలు

■ సాధ్యమైనంత వరకు మున్సిపాలిటీలు/కార్పొరేషన్‌లు అధికారిక స్థానిక పేర్లను స్వీకరించాలి. ప్రతి ప్రాంతానికి ఫారం 1లో మొత్తం ప్రాంతం (నివాస) కోసం ఒకే విలువ నిర్ణయించబడుతుంది. ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న ఆస్తులకు వాణిజ్య విలువలు నిర్ణయించబడతాయి. (ఫారమ్ 2) సౌలభ్యం కోసం, వీధులు, కాలనీలు అధికారిక ప్రాంతం కింద క్లబ్ చేయబడవచ్చు కానీ, ఏ సందర్భంలోనూ విభిన్న విలువలు నిర్ణయించడానికి వీల్లేదు. ప్రబలంగా ఉన్న విలువలలో వైవిధ్యానికి దారితీసే అభివృద్ధిలో స్పష్టమైన వ్యత్యాసం ఉన్నట్లయితే, స్పష్టంగా గుర్తించగలిగే ఉపసమితులు సృష్టించవచ్చు. ఇది మార్కెట్ విలువను స్వీకరించడంలో ఎలాంటి అస్పష్టతను సృష్టించదు.

■ వాటి మధ్య వ్యత్యాసం గణనీయంగా లేనప్పుడు స్లాబ్‌ను తగ్గించవచ్చు.

■ నిర్దిష్ట రహదారికి ఇరువైపులా ఉన్న ఆస్తుల మార్కెట్ విలువలు వేర్వేరు అధికార పరిధిలో ఉన్నప్పటికీ అవి ఏకరీతిగా ఉండాలి.

■ ఫారం2 కోసం డోర్ నెంబర్‌ల తాజా జాబితా స్థానిక సంస్థల నుండి సేకరించాలి.

■ మున్సిపాలిటీ, కార్పొరేషన్‌లతో కొత్తగా చేర్చిన గ్రామాలు లేదా గ్రామంలోని కొంత భాగానికి సంబంధించి, నిర్ణయించాల్సిన మార్కెట్ విలువలు వాస్తవికతను ప్రతిబింబిస్తాయి.






Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

ప్రజాపక్షం
మహానగరి
హైదరాబాద్ — రంగారెడ్డి
కరీంనగర్ | ఆదివారం | 16 జూన్, 2024


## ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/ నార్సింగి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన సేవా కేంద్రాన్ని నార్సింగి మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ, వైస్ చైర్మన్ జి.విజయబాబు,కౌన్సిలర్‌లు జి.శివా రెడ్డి, దుర్గేష్ యాదవ్, కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలనలో మహాలక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు , చేయూత , రైతు భరోసాల దరఖాస్తులలో తప్పులు ఉంటే సరి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పూర్తిచేయాలి : సుజాతనాయక్



ప్రజాపక్షం/వనస్థలిపురం : హస్తినాపురం డివిజన్‌లోని శ్రీరమణ కాలనీ ఫేజ్ 2లో చేపడుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ సుజాతనాయక్ సంబంధిత అధికారులను కోరారు. శనివారం డివిజన్‌లోని శ్రీరమణ కాలనీలో సిసిరోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సుజాతనాయక్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి అసిస్టెంట్ ఇంజనీర్ ఏమో నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్, స్థానికులు మమత, మల్లేష్‌గౌడ్, గోపిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మేడి మల్లికార్జున్‌రెడ్డి , అమర్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



ట్రైని ఐఎఎస్ ఎస్.ఉమాహారతి శిక్షణ ముగింపులో భాగంగా శనివారం తెలంగాణ పోలీసు అకాడమీని సందర్శించిన సందర్భంగా అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు అమెకు సెల్యూట్ కొట్టి స్వాగతం పలికారు. విధి నిర్వహణలో భాగంగా తండ్రి, కూతురికి సెల్యూట్ కొట్టిన అరుదైన సంఘటన ఇది. ఉమాహారతి సివిల్స్–2022లో ఆల్ ఇండియా 3వ ర్యాంక్ సాధించి అగ్రస్థానంలో నిలిచింది.

## అక్రమంగా బదిలీలపై వచ్చిన వారిని వెనక్కి పంపించాలి : బిజెపి వినతి



ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: ఉపాధ్యాయుల బదిలీలలో రంగారెడ్డి జిల్లాకు అవకాశం కల్పించి, వివిధ జిల్లాల నుండి అక్రమ బదిలీపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోకి వచ్చిన ఉపాధ్యాయులను వెనక్కి పంపించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వంలో దొడ్డి దారిన పక్క జిల్లాల నుండి వచ్చిన ఉపాధ్యాయులను రంగారెడ్డి జిల్లాలో భర్తీ చేయడం మూలంగా స్థానిక డి.ఎడ్,బి ఎడ్ చేసిన నిరుద్యోగులకు, ఉపాధ్యాయ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు.

## బాధితురాలికి ఎల్‌ఓసి అందజేత



ప్రజాపక్షం /వనస్థలిపురం: నరాల బలహీనతతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్న మహిళకు సిఎం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించిన రూ. 2,50,000/ ఎల్‌ఓసీని మంజూరు చేయించి బాధితురాలి కుటుంబ సభ్యులకు టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధుయాష్కి గౌడ్ శనివారం అందజేశారు. వనస్థలిపురం డివిజన్ శ్రీకృష్ణ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న అయితగోని మంగమ్మ కొన్నాళ్లుగా నరాల బలహీనత వ్యాధితో బాధపడుతుంది. అమెకు చికిత్స అందించేందుకు అధిక మొత్తంలో ఖర్చు అవుతుందని వైద్యులు తెరుపడంతో మంగమ్మ కుటుంబానికి ఆర్థిక ఇబ్బందుల లేకుండా వనస్థపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్ టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. మధుయాష్కి గౌడ్ స్పందించి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. ఈ మేరకు ఎల్‌ఓసి పత్రాన్ని మంగమ్మ కుమారుడు గణేష్‌కు మధుయాష్కిగౌడ్ అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, బుడ్డ సత్యనారాయణ, లింగాల కిషోర్ గౌడ్, బద్దుల వేణుగోపాల్ యాదవ్, చెన్నగోని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/యాచారం : యాచారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తు కౌంటరును సద్వినియోగం చేసుకోవాలని యాచారం ఎంపిపి కొప్పు సుకన్యభాష అన్నారు. శనివారం యాచారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాల దరఖాస్తు కౌంటర్‌ను అమే ప్రారంభించారు. ఈ సంధర్భంగా అమే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అందరు సద్వినియోగం చేసుకొవాలని కొరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సిఆర్ ఫౌండేషన్‌లో డాక్టర్ కూనంనేని రజిని జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/ రంగారెడ్డి ప్రతినిధి: చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ (సిఆర్ ఫౌండేషన్) ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కూనంనేని రజిని 70వ జన్మదిన సందర్భంగా చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఆఫీస్ బేరర్స్, వృద్ధాశ్రమ వాసులు శుభాకాంక్షలు తెలిపారు. చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమంలో డాక్టర్ కె రజిని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రజనీకి ఆమె భర్త సుబ్బరామన్‌కి సిఆర్ ఫౌండేషన్ ప్రధానకార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు, కోశాధికారి వి.చెన్నకేశవరావు, ఏఐటీయూసి మాజీ కార్యదర్శి బివి విజయలక్ష్మి, నవచేతన విజ్ఞాన సమితి కార్యదర్శి మోహన్ రెడ్డి, మహిళా సంక్షేమ కేంద్ర డైరెక్టర్ కృష్ణకుమారి, ప్రిన్సిపల్ జోస్యభట్ల కల్పన, సీనియర్ జర్నలిస్టు ఎబికె ప్రసాద్, ఐదుకల్లు అరుణ, వృద్ధాశ్రమ సలహా కమిటీ సభ్యులు డాక్టర్ పి సరస్వతి,ఎన్ రాజేంద్ర రావు,మేనేజర్ శ్రీనివాస్, సత్యవతి,వి . సాంబశివరావుతో ఆశ్రమ వాసులు శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ రజనీ రెండు దశాబ్దాలకు పైగా ఆశ్రమ వాసులకు, పేద ప్రజలకు వైద్య సేవలను అందిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆశ్రమ వాసి తమ్మారెడ్డి తాన్య రజినిపై రచించిన కవిత చదివి వినిపించారు. అనంతరం వృద్ధాశ్రమ వాసి, సుదీర్ఘకాలం సిపిఐలో పనిచేసిన యెర్నేని సత్యనారాయణ 94 వ జన్మదిన సంధర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# వర్షాకాలం..స్పందించేందుకు పటిష్ట చర్యలు

### మంత్రులతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి





ప్రజాపక్షం/హైదరాబాద్ : వర్షాకాలం ప్రారంభం నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం స్పందించే విధంగా పటిష్ట చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డును యూనిట్‌గా తీసుకుని డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. ఔటర్ లోపల ఉన్న సీసీ కెమెరాలన్నింటిని వీలైనంత త్వరగా కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది కొరత లేకుండా హోమ్‌గార్డుల రిక్రూట్ మెంట్ చేపట్టాలని అధికారులకు సిఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి శనివారం రాత్రి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. సిఎంతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన వారిలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి రవి గుప్త ఉన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు తీసుకుంటున్న చర్యల గురించి అధికారులను సిఎం, మంత్రులు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే 141వరద తీవ్రత ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. వరద నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. నీరు ఎక్కువ వచ్చి చేరే ప్రాంతాల నుంచి సునాయాసంగా వరద నీరు వెళ్లేలా వాటర్ హార్వెస్ట్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. రోడ్డుపై నీరు నిల్వకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపిన అధికారులు. ఫిజికల్ పోలీసింగ్ విధానం ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చరపట్టాలని అధికారులకు సిఎం సూచించారు. ఎఫ్‌ఎం రేడియో ద్వారా ట్రాఫిక్ అలర్ట్స్ హైదరాబాద్ ప్రజలకు అందించేలా ఏర్పాటు చేయాలని సిఎం సూచించారు.

## పేదలకు ఇంటిస్థలాలు ఇప్పించండి

### ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి సిపిఐ నాయకుల వినతి



ప్రజాపక్షం/అబ్దుల్లాపూర్‌మెట్ : పేద ప్రజలు అబ్దుల్లాపూర్ మెట్ మండలం పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ కూంట్లూర్‌లోని భూదాన భూములలో గుడెసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని, రెవెన్యూ అధికారులు వాటిని కూల్చి భూస్వాములకు భూములు ధారదాత్తం చేయాలని చూస్తున్నారని, వారికి న్యాయం చేయాలని సిపిఐ నాయకులు ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు అందోజు రవీంద్రాచారి మాట్లాడుతూ రావినారాయణరెడ్డి నగర్ ఫేస్3లో భూదాన భూమిలలోని వంద ఎకరాలలో వేలాదిమంది పేదలు 2 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకోని జీవనం సాగిస్తున్నారని, వారిని అక్కడి నుంచి వెళ్లిపోవాలని రెవెన్యూ అధికారులు బెదిరింపులకు పాలుపడుతున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. పేదల గుడిసెలు తొలగించకుండా రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. పేదలకు అన్యాయం జరగకుండా తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చినా ఎమ్మెల్యేకు సిపిఐ తరుపున ధన్యవాదాలు తెలిపినారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో సిపిఐ మండల కమిటీ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మ ణ్, సైదులు తదితరులున్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల అందజేత



ప్రజాపక్షం/అబ్దుల్లాపూర్‌మెట్: ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నదని ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. అబ్దులాపూర్ మెట్ మండలంలో శనివారం జరిగిన కళ్యాలక్ష్మి , షాదిముబార్ చెక్కుల పంపిణీ కార్యక్రమనికి ఆయన హాజరై మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రజల సంక్షేమంతో పాటు మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్షంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. నిరుపేద కుటుంబాల తల్లిదండ్రులు తమ కూతురు పెండ్లి చేయాలంటే ఇబ్బంది పడొద్దని ప్రభుత్వం వారికి కళ్యాణలక్ష్మి పథకం ద్వారా అదుకుంటుందన్నారు. కార్యక్రమంలో అబ్దులాపూర్‌మెట్ మండలంలోని గ్రామాలు, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 113 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణి చేశారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్‌గౌడ్, జడ్‌పిటిసి బింగి దాసు గౌడ్, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ చైర్మన్ చెవుల స్వప్న చిరంజీవి, వైస్ చెర్మన్ చామ సంపూర్ణ విజయశేఖర్‌రెడ్డి, అబ్దులాపూర్‌మెట్ తహసీల్దార్ రవీందర్‌దత్తు, కౌన్సిలర్‌లు సిద్దేక్కి క్రిష్ణరెడ్డి, పసుల రాజేంద్రర్, దేవిడి గీత వేనుగొపాల్‌రెడ్డి, జోర్క గీత శ్రీరాములు, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోత్తపల్లి జేపాల్‌రెడ్డి, గౌస్ పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్కకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు



ప్రజాపక్షం/షాద్‌నగర్: పేద ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో ఉండే విధంగా భగవంతుడు సిద్ధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బాబర్‌ఖాన్‌తోపాటు నేతలు పాల్గొన్నారు.

## కుమ్మరికుంట పరిసర ప్రాంతాలు శుభ్రం చేయించిన కార్పొరేటర్



ప్రజాపక్షం/ హయత్ నగర్ : వర్షాలు పడితే పై కాలనిలా నుండి వర్షపు నీరు హయత్ నగర్ కుమ్మరి కుంటలో చేరుతుందని స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కుమ్మరి కుంటలో గుర్రపు డెక్క,చెత్త చెదారం ఉండడం వల్ల వర్షపు నీరు కలిసి దుర్వాసన ఏర్పడే పరిస్థితులు ఉండడంతో సంబంధిత ఎంటమాలజి సిబ్బందితో చెరువు పరిసర ప్రాంతాలను కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి శనివారం శుభ్రం చేయించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు,జిహెచ్‌ఎంసి సిబ్బంది, పాల్గొన్నారు.

# కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ప్రజాపక్షం/కేశంపేట: విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని షాద్‌నగర్ ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండలం కొత్తపేటలో ప్రభుత్వ పాఠశాలలో శనివారం విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించి స్కూల్ యూనిఫాంలను పంపిణీ చేశారు. తెలంగాణలో ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మౌళిక వసతులతో పాటు ఉత్తమమైన విద్యాభోధన అందజేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించి వారి బంగారు భవిష్యత్తు బాటలు వేయాలని ఎంఎల్‌ఏ కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి వశాలశ్రావణ్‌రెడ్డి, ఎంపిటిసి మల్లేష్, ఎంఈఓ మనోహర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ వీరేష్, జగదీశ్వర్, రాఘవేందర్‌రావు, అనసూయమ్మ, గోపాల్, ఉస్మాన్ పాల్గొన్నారు.



షాబాద్: విద్యార్థులు ఇష్టపడి చదవినప్పుడే బంగారు భవిష్యత్తు సాధ్యం అవుతుందని ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య అన్నారు. షాబాద్ మండల పరిధిలోని సంకపల్లిగూడ. ముద్దెంగూడ గ్రామాలోని పాఠశాలలను సందర్శించి విద్యార్థులు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాం అందజేశారు.

కొత్తూరు: బడీడు పిల్లలను బడిలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొత్తూరు ఎంపిపి పిన్నింటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కోడిచర్ల, కాచిగూడ తండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడంతోపాటు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఏఇ హేమంత్, మాజీ సర్పంచులు రవినాయక్, సంతోష్‌నాయక్, సీతారాంనాయక్, కళ్ళెం నర్సింహ్మారెడ్డి, మాజీ ఎంపిటిసి కిషన్‌నాయక్, దాసునాయక్, గోపాల్ నాయక్, బాబు నాయక్, సోమ్లానాయక్, సేవ్యానాయక్, శ్రీనునాయక్, జైపాల్ నాయక్, అనిల్ నాయక్, రాము నాయక్ పాల్గొన్నారు,

## చల్లా సారధ్యంలో భట్టి జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలోడిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో పెద్ద ఎత్తున ప్రజాభవన్‌కు తరలివెళ్లి డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కకు భారీ గజమాల వేసి, శాలువాతో సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. భట్టితో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా కవిత బాల్ రెడ్డి, కర్మఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీడైరెక్టర్ వెంకటేష్‌గౌడ్, కార్పొరేటర్ సిద్దాల మౌనిక శ్రీశైలం, మీర్పేట్ కార్పొరేషన్ సురేందర్ రెడ్డి, నాయకులు భాస్కర్, సిద్ధార్థ దశరథ్, కీసరి యాదిరెడ్డి, కల కుమార్, పైల శేఖర్‌రెడ్డి, పారశురాం, సైదులు, రాజేందర్, సొంటే వెంకటేష్, సంతోష్, బుచ్చయ్య నాయక్, ఆలా శ్రీనివాస్‌రెడ్డి తదితులు పాల్గొన్నారు.

# 'ఉపాధి' సమస్యల పరిష్కారంలో కేంద్రం విఫలం

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య



ప్రజాపక్షం/షాద్‌నగర్ : ఉపాధి హామీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య ఆరోపించారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో ఉపాధి హామీ పథకంలో నెలకొన్న సమస్యలు పరిష్కార మార్గాలు అనే అంశంపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కలకొండ కాంతయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం పేదలకు వరం లాంటిదని, దాని జోలికి వస్తే సహించేది లేదని అన్నారు. ఉపాధి హామీ పథకంలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వివిధ రకాలుగా పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు. నరేంద్రమోదీ ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకానికి ఆశించిన స్థాయిలో నిధులు కేటాయించకపోవడం, పనికి తగిన వేతనాలు ఇవ్వకపోవడం వంటి పరిస్థితుల్లో కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొకుంటున్నారని వివరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వామపక్ష పార్టీలు వ్యవసాయ కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున పోరాడితే 2005లో ఈ చట్టం రూపకల్పన జరిగిందని అన్నారు. యుపిఏ ప్రభుత్వంలో 2010 వరకు ఈ చట్టం బ్రహ్మాండంగా నడిచిందని, కాలక్రమేనా 2011నుండి 2024వరకు ఈ పథకాన్ని నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. కూలీలకు పని ముట్లు ఇవ్వకపోవడమే కాకుండా పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, నిరుపేదలకు కడుపు నింపుతున్న ఈ పథకాన్ని తొలగించేందుకు కుట్రలు చేయడం సరికాదని అన్నారు. ఉపాధి హామీలో సమస్యలు పరిష్కారం కావాలంటే 2.60కోట్లు కేటాయించడంతోపాటు 200రోజులు పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రోజుకు ప్రతి కూలీకి రూ.600ఇవ్వాలని డిమాండ్ చేశారు. బద్ధంగా ఉపాధి హామీ పథకాన్ని ఏర్పాటు చేయడంతోపాటు కూలీలకు సకాంలో డబ్బులు చెల్లించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి నర్సింహ్మారెడ్డి, వ్యాకాస జిల్లా అధ్యక్షుడు జె.అంజయ్య. ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ జిల్లా నాయకులు జి.వెంకటేష్, సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎస్.లక్ష్మ య్య, తాలుకా నాయకులు ఎం.రాములు, ఎం.కృష్ణయ్య, డి.ఎల్లయ్య, మంజుల, నర్సమ్మ, విజయ, లక్ష్మ మ్మ, యాదమ్మతో పాటు జిల్లాలోని 14మండలాల నుండి మెట్లు, ఉపాధి కూలీలు హాజరయ్యారు.



## శారీరక దృఢత్వాన్ని క్రీడలు దోహదం

### జడ్పివైస్‌చైర్మన్ ఠాకూర్‌బాలాజిసింగ్

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** క్రీడలు శారీరకధృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని గ్రామీణ యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని జడ్పివైస్‌చైర్మన్‌ఠాకూర్‌బాలాజిసింగ్, కాంగ్రెస్‌పార్టీ జిల్లానాయకుడు చీమర్ల అర్జున్‌రెడ్డిలు అన్నారు. పట్టణంలోని మినీస్టేడియంలో సీనియర్ క్రీడాకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన కల్వకుర్తి ప్రీమియర్‌లీగ్‌సీజన్3 క్రికెట్‌టోర్నీ శుక్రవారం ముగిసింది. కెపిఎల్ సీజన్3 ఫైనల్‌లో బాలాజి బుల్స్ చీమర్ల చాలెంజర్స్ జట్లు తలపడ్డాయి. చివరకు బాలాజిబుల్స్‌జట్టు విజయం సాధించింది. జడ్పివైస్‌చైర్మన్ ఠాకూర్‌బాలాజిసింగ్, కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకుడు చీమర్ల అర్జున్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై విన్నర్‌జట్టుకు ఎంఎల్‌ఎ కసిరెడ్డినారాయణరెడ్డి సమకూర్చిన రూ.లక్ష నగదు, రన్నర్ జట్టుకు కాంగ్రెస్‌పార్టీ యువనాయకుడు కాయితిఆశాదీప్ రెడ్డి సమకూర్చి రూ.50వేల నగదుతోపాటు తృతీయస్థానంలో నిలిచిన ఎస్ ఎస్ ఇన్‌ఫ్రా జట్టుకు ఐక్యతఫౌండేషన్‌చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన బహుమతులను ప్రధానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకుదూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలన్నారు. కల్వకుర్తి పట్టణంలో సీనియర్ క్రీడాకారులు ఉమ్మడి జిల్లాస్థాయి క్రీడాకారులకు కెపిఎల్ టోర్నీ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ప్రతిభగల గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్‌కౌన్సిలర్ బాలునాయక్, నాయకులు జమ్ములశ్రీకాంత్, రామస్వామి, రాజు, రవీందర్‌రావు, పడకంటి వెంకటేష్, సురేష్, చంద్రకాంత్, కెపిఎల్ నిర్వాహకులు నాగేష్, జహీర్, హరికిషన్‌శర్మ, శ్రీనివాసులు, మూర్తి, చిన్న, రామాంజనేయులు, బాలు, అనిల్ పాల్గొన్నారు.



## మొక్కలను కాపాడితే అవి మనలను కాపాడుతాయి

### జిల్లాప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** పర్యావరణ దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి కోర్టు ఆవరణలో మొక్కలునాటే కార్యక్రమాన్ని జిల్లా న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు శుక్రవారం ప్రారంభించి పలు మొక్కల్ని నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల్ని పెంచడంవలన ఆక్సిజన్‌పెరిగి మానవులు ఆరోగ్యంగా జీవించగలుగుతారన్నారు. ప్రతివ్యక్తి తమధర్మంగా తమతమ పరిసరాలలో మొక్కలునాటాలని మొక్కల్ని మనంకాపాడితే భవిష్యత్తులో మొక్కలు మనల్ని కాపాడుతాయన్నారు. కల్వకుర్తిలో నూతనకోర్టు భవనానికి హైకోర్టు రూ.24కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జిల్లా జడ్జితోపాటు సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి, జూనియర్ సివిల్ జడ్జి కె.కావ్య, బార్ ఆసోసియేషన్ అధ్యక్షులు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌రాజ్, మున్సిపల్‌చైర్మన్ ఎడ్మసత్యంతోపాటు న్యాయవాదులు వెంకటరెడ్డి, లక్ష్మినారాయణ, కృష్ణయ్య, వెంకటేశ్వరరావు, జమీల్, భాస్కర్‌రెడ్డి, జగన్, రాంగోపాల్, నాగరాజు, ప్రశాంత్,శ్రీను పాల్గొన్నారు.



## బడులు తెరిచారు.... బస్సు కరువైంది

**ప్రజాపక్షం/వంగూర్ :** బడులుతెరిచిన గ్రామాలకు బస్సులురాకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అట్టహాసంగా బడిబాటకార్యక్రమం చేపట్టి బడులుతెరిచి మూడురోజులు అవుతున్న గ్రామాల్లోకి పల్లెవెలుగు బస్సురాకపోవడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లలేక పొలంపనులకు వెళుతున్నారు. విద్యావ్యవస్థకు పెద్దపీటవేస్తామన్న ప్రభుత్వం గ్రామాలకు పల్లెవెలుగు బస్సులను నడపడంలో పూర్తిగా విఫలమైందని విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా కల్వకుర్తి నుండి వంగూర్ మండలకేంద్రం మీదుగా వెంకటాపూర్ మాచనోనిపల్లి, ఉప్పల్‌పాడు, ఉమ్మాపూర్, నిజాంబాద్, గాజర, తిప్పారెడ్డిపల్లి, తిరుమలగిరి గ్రామాలనుండి డిండివరకు బస్సు సౌకర్యంలేకపోవడంతో ఇటు విద్యార్థులు అటు ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఆర్‌టిసి ఉన్నతాధికారులు స్పందించి గ్రామాలకు పల్లెవెలుగు బస్సులను పునరుద్దరించాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీశైలం అడవిలో చిరుత శవం లభ్యం



**ప్రజాపక్షం/అచ్చంపేట :** శ్రీశైలం అడవిలో చిరుతపులి శవం శనివారం లభ్యమైంది. శనివారం ఉదయం 8గంటలకు శ్రీశైలండ్యాం సమీపంలో చిరుతపలి శవం లభ్యమైనట్లు అటవీశాఖ ఐఎఫ్‌ఎస్ అధికారి సుశాంత్ తెలిపారు. వివరాల ప్రకారం శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో చిరుతచనిపోయినట్లు అధికారులద్వారా తమకు తెలిసిందని తెలిపారు. శ్రీశైలం డ్యాంసమీపంలో ఉన్న రహదారి ప్రహరీగోడ పక్కన లభించినట్లు తెలిపారు. 8నెలల మగ చిరుతపులి అని తెలిపారు.



## ఘన సన్మానం

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా డాక్టర్ మల్లురవి ఎంపిగా గెలిచిన సందర్భంగా పెద్దకొత్తపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్, మండల ఎంపిటిసిలు డాక్టర్ మల్లురవిని ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వైస్‌ఎంపిపి దీపికలక్ష్మణరావు, జడ్పిటిసి మేకలగౌరమ్మచంద్రయ్య, ఎంపిటిసిలు ప్రతాప్‌రెడ్డి, ఇందిర, తలారి వెంకటస్వామి, రామచందర్, ఆంజనేయులు, ఖాజ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### కంటోన్మెంట్ సిఇఓకు కార్మిక సంఘం విజ్ఞప్తి

### చర్యలకు ఆదేశించిన సిఇఓ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారించాలని ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి, యూనియన్ అధ్యక్షులు ఎం.నరసింహ అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. కార్మికుల సమస్యలను సిఈఓకు నరసింహ వివరించారు. చెత్త సేకరణ, తరలింపు లారీలపై పనిచేస్తున్న కార్మికులకు మధ్యాహ్నం భోజనం చేసేందుకు, పని అనంతరం స్నానాలు చేసేందుకు బాత్రూమ్‌లు, తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. రోజంతా మురికిలో పనిచేస్తున్న కార్మికులు కనీసం భోజనాలు చేసేందుకు సౌకర్యాలు లేవన్నారు. మంచినీటి సౌకర్యం సైతం లేదన్నారు. కంటోన్మెంట్‌లో అనేక సంవత్సరాలుగా కార్మికులు పనిచేస్తున్నా, వారికి కనీస సౌకర్యాలు అమలు కావడం లేదన్నారు. సమస్యలు విన్న సిఈఓ మధుకర్ నాయక్ తక్షణం స్పందించారని నరసింహ తెలిపారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి, సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారని తెలిపారు. తక్షణం ఈ కార్మికులకు మంచినీటి సౌకర్యం, భోజనాలు చేసేందుకు షెల్టర్, స్నానాలు చేసేందుకు బాత్రూమ్, లైబయ్ సబ్బులను ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు బిక్షపతి, అరుణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తిరిగి ప్రారంభమైన 'డయల్ యువర్ ఎండి'



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జలమండలిలో డయల్ యువర్ ఎం.డి. కార్యక్రమానికి పున ప్రారంభమైంది. జలమండలి ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఎం.డి. సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని పునఃప్రారంభించారు. వినియోగదారుల నుంచి నేరుగా ఫోన్ కాల్స్ స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలన్నారు. తాగునీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణ, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదులు వచ్చిన ప్రాంతాలను తక్షణమే సంబంధిత డిజిఎంలు, మేనేజర్లు సందర్శించి, వాటిని పరిష్కరించాలన్నారు. కొవిడ్ అనంతరం ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకున్నారు. నగరంలోని ఉప్పల్, దిల్ సుఖ్ నగర్, నాగోల్, షేక్ పేట్, ఓల్ సిటీ, గౌలిపుర, బాలానగర్, జూబ్లీ హిల్స్, పంజాగుట్ట, నాంపల్లి తదితర ప్రాంతాల నుంచి ఫోన్ చేసి వారి సమస్యల్ని వివరించారు. సమస్యల్లో ఎక్కువగా తాగునీటి సరఫరా, కలుషిత నీరు, లో ప్రెజర్, సీవరేజి ఓవర్ ఫ్లో, పైపు లైన్ల నుంచి లీకేజీలు, డ్రైనేజీ సమస్యలున్నాయి. జిహెచ్ఎంసి అవతల, ఓఆర్ ఆర్ లోపలి ప్రాంతాల నుంచి కొత్త కనెక్షన్ల కోసం ఫోన్‌లు వచ్చాయి. ఈ పరిధిలో ఓఆర్‌ఆర్ ఫేజ్2 ప్రాజెక్టులో భాగంగా రిజర్వాయర్లు పూర్తి కాగా, డిస్ట్రిబ్యూషన్ లైన్ల నిర్మాణం పూర్తయిన వెంటనే కనెక్షన్లు మంజూరు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. వినియోగదారుల నుంచి వచ్చిన సమస్యలు, ఫిర్యాదుల్ని సంబంధింత జిఎం, సిజిఎంలు నోట్ చేసుకుని, వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ.డి. డాక్టర్ ఎం.సత్యనారాయణ, రెవెన్యూ డైరెక్టర్ వి.ఎల్.ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్2 స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

### మంత్రి జూపల్లికృష్ణారావు



**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** ప్రజాపాలనలో ప్రజాకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఎక్సైజ్ టూరిజంశాఖమంత్రి జూపల్లికృష్ణారావు అన్నారు. పెద్దకొత్తపల్లి మండలకేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్ అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఈసమావేశానికి మంత్రి జూపల్లి కృష్ణారావు , ఎంపి డాక్టర్ మల్లురవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతపాలకుల నిర్లక్ష్యంకారణంగా సంక్షేమం ఆర్థికంగాఅభివృద్ధిలో కొల్లాపూర్ ప్రాంతం వెనకబడిందని, వివిధశాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడకుండా నీతి నిజాయితీతో నిబద్ధతతో ప్రజలకు సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్, జడ్పిటిసి మేకలగౌరమ్మ, వైస్ ఎంపిపి లోకినేని దీపికలక్ష్మణరావు, పెద్దకొత్తపల్లి సింగిల్‌విండోచైర్మన్‌లు బుడుగు శ్రీనివాస్, తహసీల్దార్ యూసుఫ్‌అలీ, ఎంపిడిఓ నాగేంద్రం, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు నర్సింహ్మ, ఆదిధర్మేందర్ పాల్గొన్నారు.

### సిఎం పదవిలో కొనసాగేందుకే

## మోదీ కాళ్ళను నితీశ్ మొక్కాడు : ప్రశాంత్ కిశోర్

భాగల్పూర్ : తన అధికారాన్ని కొనసాగించుకోవడం కోసమే ప్రధాని మోదీ కాళ్ళను బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మొక్కారని రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఆరోపించారు. నితీశ్ చర్య బిహార్‌కు తలవొంపులు తీసుకువచ్చిందన్నారు. జన్ సురాజ్‌యాత్రలో భాగంగా భాగల్పూర్‌లో శనివారం నాడు ఆయన మాట్లాడుతూ ఒక రాష్ట్ర నాయకుడు అంటే ఆ రాష్ట్ర ప్రజలకు గర్వకారణంగా ఉండాలని, కాని ఇటీవల ఎన్‌డిఎ సమావేశంలో మోదీ కాళ్ళ మొక్కడం ద్వారా నితీశ్ కుమార్ బిహార్ పరువు తీసారని అన్నారు. లోక్‌సభలో 12 స్థానాలు గెలుచుకోవడం ద్వారా ఎన్‌డిఎలో జెడి(యు) రెండవ అతి పెద్ద భాగస్వామిగా నిలిచిందని, 2025 శాసనసభ ఎన్నికల తరువాత కూడా తానే బిహార్ ముఖ్యమంత్రిగా ఉండాలని మోదీ కాళ్ళకు నితీశ్ దండం పెట్టారని ఆరోపించారు.

## ఉచిత వైద్య శిబిరంలో 150 మంది శారీరక వైకల్యం రోగులకు చికిత్స

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఆకర్ ఆశా హాస్పిటల్ సహకారంతో నగర పోలీసులు శనివారం భరోసా సెంటర్‌లో శారీరక వైకల్యాలం కలిగిన 150 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆనంతరం వీరికి ఉచితంగానే శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారు. ఉచిత వైద్య శిభిరానిన నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్ డిసిపి డి.కవిత, డాక్టర్లు శర్తేందు స్వైన్, షాలిని సంప్రీతి, తేజస్వీ దస్‌లు పాల్గొన్నారు. 150 మందికిపైగా పుట్టుకతో వచ్చే లోపాలు, బలహీనమైన కాలిన గాయాలు కలిగి శస్త్ర చికిత్సలు చేయించుకుంటున్న రోగులకు స్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.

## ఎస్‌సి, ఎస్‌టి కేసు నిందితుడికి జీవిత ఖైదు

**ప్రజాపక్షం / మహబూబ్‌నగర్ ప్రతినిధి :** పట్టణంలోని బోయపల్లి గ్రామం వద్ద జరిగిన షెడ్యూల్డ్ కులాల బాలికపై లైంగిక వేధింపుల కేసులో నిందితుడు గోదా మల్లేష్ , మల్లికార్జున్ సన్నాఫ్ గోదా కృష్ణయ్య (29) బోయపల్లి గ్రామంలో శారీరకంగా ఎదగని బాధిత బాలికపై బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడని, ఫిర్యాదు ఆధారంగా సబ్ ఇన్‌స్పెక్టర్ జి. రాజేశ్వర్‌గౌడ్ పలు సెక్షన్ కింద కేసు నమోదు చేశారర్ననారు. అప్పటి సబ్ డివిఎన్‌ఎల్ పోలీసు అధికారి మహబూబ్‌నగర్ 10 పి. కృష్ణమూర్తి విచారణ పూర్తి చేసి నిందితుడిని అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపారు. చార్జ్ షీట్ వేయగా తదుపరి వి. శారదా దేవి, స్పెషల్ సెషన్ జడ్జి ఎస్సీ, ఎస్టీ, పిఓఎ యాక్ట్ , అడిషనల్ డిస్టిక్ సెషన్ జడ్జి మహబూబ్‌నగర్ ఇరువర్గాల సాక్షులను విచారించిన తర్వాత ముద్దాయని గోదా మల్లేష్ , మల్లికార్జున్‌కి సెక్షన్ 376 కింద 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. ఐదు వేల జరిమానా దీనితో పాటు సెక్షన్ 3(2), (వి) ఆఫ్ ఎస్సీ/ఎస్టీ యాక్ట్ కింద జీవిత ఖైదు, రూ. 3వేల జరిమానా విధించడం జరిగింది. ఈ కేసు విచారణ జరిపిన రాంబాక్ట్ , స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్సీ, ఎస్టీ కోర్టు మహబూబ్‌నగర్ రూరల్ పిఎస్ సురేష్ కుమార్ , హెచ్‌జి 154 ఎస్సీ, ఎస్టి కోర్టులైజర్‌గా పని చేసిన వీరందరికి శనివారం మల్టీజోన్ 2 ఐజీ సుధీర్ బాబు , జోగులాంబ జోన్ డిఐజి ఆఫీస్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్‌ఎస్. చౌహాన్ , అదనపు ఎస్పీ రాములు, డిఎస్పీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మందుబాబులకు బిగ్ అలర్ట్..

### బహిరంగ ప్రదేశాల్లో మందు బంద్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మద్యం ప్రియులకు పోలీసులు బిగ్ అలర్ట్ జారీ చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మందు తాగుతున్నారా.. అయితే ఇకపై మీరు జైలుకు వెళ్లాల్సిందే. విధులు మగించుకుని ఇంటికి వెళ్తూనో..స్నేహితులతో సరదాగా మందు తాగుదామని అనుకుంటున్నారా.. అయితే జరజాగ్రత్త. ఇంట్లోనే లేదా బార్లోనే కూర్చుని మద్యం సేవించండి. అలాకాదని బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ పోలీసుల కంట పడ్డారో ఇక అంతే సంగతి మీకు ఆరు నెలల జైలుశిక్ష తప్పదు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం నేరమంటూ హెచ్చరిస్తూ పోలీసు శాఖ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది.'బహిరంగ మద్యపానం చట్టరీత్యా నేరం. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం ప్రజలకు, స్థానికులకు ఇబ్బంది కలిగిస్తుంది. ఇలా రోడ్లపై కానీ, ఖాళీ ప్రదేశాల్లో కానీ మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఈ నేరానికి 6 నెలల వరకు జైలు శిక్ష పడుతుంది' అంటూ ట్వీట్ చేసింది. ఇలాంటి ఘటనలపై డయల్ 100కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించింది.

### జగన్ నివాసం వద్ద

## పోలీసు ఔట్‌పోస్టులు కూల్చివేత

### ఫుట్ పాత్ ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని స్థానికుల ఫిర్యాదు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బంజారాహిల్స్‌లోని లోటస్ పాండ్ లోని ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ నివాసం వద్ద అక్రమ నిర్మాణాలను జిహెచ్ఎంసి అధికారులు శనివారం తొలగించారు. జగన్ భద్రత కోసం అంటూ నిర్మించిన ఈ సెక్యూరిటీ అవుట్ పోస్టు కట్టడాలకు అనుమతులు లేవని ఆరోపణలు వచ్చాయి. రోడ్డును ఆక్రమించి ఈ నిర్మాణాలు చేపట్టారని, ఇవి ప్రజలకు అసౌకర్యకంగా కలిగిస్తున్నాయని, ట్రాఫిక్ కు ఇబ్బందికరంగా మారాయని ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో, జిహెచ్ఎంసి అధికారులు స్పందించి, జగన్ నివాసం ఎదుట ఉన్న పలు నిర్మాణాలను జెసిబిల సాయంతో కూల్చివేశారు. కాగా, జిహెచ్ఎంసి చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఇకపై ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోతాయని పేర్కొన్నారు.

## యువకుడి హత్య కేసులో ఐదుగురి అరెస్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఆసీఫ్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో నడిరోడ్డుపై ఓ యువకుడిని నరికి దారుణంగా హత్య చేసిన ఐదుగురు నిందితులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. దర్యాప్తులో ఇది ప్రతికార హత్యగా తేలింది. వారి నుంచి మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. డిసిపిలు స్నేహమెహ్రా, అష్ఫాక్‌ల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కిషన్‌నగర్‌కు చెందిన ముజాహిద్ (19 )ను గతంలో ఆసీఫ్‌నగర్‌కు చెందిన మహమ్మద్ కుత్బుద్దీన్ అలియాస్ కుద్దూస్ (25) హత మార్చాడు. ఈ కేసులో కుద్దూస్ జైలుకు కూడా వెళ్లి వచ్చాడు. తమ సోదరుడిని చంపిన కుద్దూస్‌ను ఎలాగైనా చంపాలని ముజాహిద్ సోదరులు సయ్యద్ తాహెర్ (27), సయ్యద్ ఇమ్రాన్ (24), సయ్యద్ ముజాఫర్ (32)లు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు హతుడు కుద్దూస్‌పై కక్ష పెంచుకున్నారు. ఈ క్రమంలోనే తమ స్నేహితులైన సయ్యద్ అమన్ (24), షేక్ జావేద్ (22)లతో కలిసి కుద్దూస్ హత్యకు పథకం పన్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఆసీఫ్‌నగర్ క్రాస్ రోడ్డు వద్ద కుద్దూస్ వెళ్తుండా పై ఐదుగురు కత్తులతో దాడి చేసి నడిరోడ్డుపై నరికి చంపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ఆసీఫ్‌నగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న ఐదుగురు నిందితులను శనివారం అరెస్టు చేశారు. నిందితుల నుంచి కత్తితో పాటు ఐదు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.



## అషాఢ బోనాలు ఘనంగా నిర్వహిస్తాం

### మంత్రి కొండా సురేఖ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ట ఇనుమడించేలా ఆషాఢ బోనాలు నిర్వహించాలని దేవాదయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. గతంలో కంటే వైభవోపేతంగా ఆషాఢ జాతరలో ఆధ్యాత్మిక సౌరభాలు వెల్లివిరిసేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికతో అమ్మవార్లకు పండుగ చేస్తుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంతో ముడిపడి ఉన్న అన్ని శాఖల అధికారులు జాతర ముగిసే దాకా సంకల్పబలంతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. శనివారం హైదరాబాద్ జూబ్లిహిల్స్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్హెచ్‌ఆర్డీఐ)లో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో ఆషాఢ బోనాల జాతర సన్నాహక సమావేశం జరిగింది.తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ఈ యేడాది జూలై 7 నుండి 29 వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. సోనియాగాంధీ ప్రసాదించిన తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని ఈ జాతరతో ప్రపంచానికి చాటుతామని అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో నెలకొన్న 3 వేలకు పైగా దేవాలయాలకు బోనాల జాతర నిర్వహణ నిమిత్తం 25 కోట్ల రూపాయల గ్రాంట్ ఇన్ ఎయిడ్ ను అందించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డిగారిని కోరామని, మరో రెండు మూడు రోజుల్లో ఈ నిధులు విడుదలైన వెంటనే దేవాలయాల అలంకరణ, సౌకర్యాల కల్పన పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతారెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత రావు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్ కృష్ణయ్యకు కాంగ్రెస్ నాయకుల నివాళి

ప్రజాపక్షం / కొత్తకోట : కొత్తకోట మున్సిపాల్టీ కేంద్రంలో 14వ వార్డులో డ్రైవర్ కృష్ణయ్య మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కొత్తకోట పట్టణ అధ్యక్షులు మేస్త్రీ శీనన్న, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లె పాగు ప్రశాంత్ , వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎన్.జె. బోయజ్ , కొత్తకోట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మిషేక్ , కొత్తకోట పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు జె.కె. రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీరల యాదయ్యసాగర్ తదితరులు పార్థివ దేహానికి పూలమాలలు ఉంచి నివాళులర్పించారు.



## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న జడ్పి వైస్ చైర్మన్

**ప్రజాపక్షం / కొత్తకోట :** కొత్తకోట మండలంలోని కనిమెట్ట గ్రామం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకునే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, మాజీ సిడిసి చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ అధికార ప్రతినిధి ప్రశాంత్, గ్రామ అధ్యక్షులు రామచంద్ర యాదవ్, మాజీ సర్పంచ్ పరమేష్ , మాజీ ఎంపిటిసి బాల్‌రాజ్ , వార్డు మెంబర్ బాబు, నాయకులు ప్రభాకర్ రెడ్డి, నర్సింహరెడ్డి, కావలి రమేష్, జములన్న, బాలస్వామి, శ్రీను, బాలేశ్వరమ్మ, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్‌కు విద్యార్థులు ఎంపిక

ప్రజాపక్షం / వీపనగండ్ల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ ఎంపికైనట్లు పాఠశాల ఇంచార్జీ హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండలంలోనే ఈ స్కాలర్షిప్ పొందిన ఏకైక పాఠశాలగా నిలిచిందని, జిల్లాలో 43 మంది విద్యార్థులకు ఈ స్కాలర్షిప్ పొందగా ఈ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి గౌతమ్ చక్రి, అభిషేక్ , జోష్న ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జీ హెడ్మాస్టర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులను ప్రోత్సహించి ఈ స్కాలర్ షిప్ ఎంపిక చేసినందుకు ఉపాధ్యాయులను , విద్యార్థులను అభినందించారు. ఈ స్కాలర్షిప్ పొందిన విద్యార్థులు 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం ఒక్కొక్క విద్యార్థి 12 వేల రూపాయలను కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వారి అకౌంట్‌లో జమ చేయటం జరుగుతుందని, మొత్తంగా ఒక్కొక్క విద్యార్థి 48 వేల రూపాయలు స్కాలర్షిప్‌ను పొందుతారన్నారు. ఈ సౌకర్యం కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించినట్లు అయితే ఉచిత పుస్తకాలు, దుస్తులు , మధ్యాహ్న భోజనం, నోట్ పుస్తకాలు సకల సౌకర్యాలతో విలసిల్లుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించవాల్సిందిగా ఈ సందర్భంగా ఇంచార్జీ హెడ్మాస్టర్‌గా విద్యార్థులు తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేశ్వర్ , బాబు, మౌలానా, శేఖర్ నాయుడు, సిఆర్పి వెంకటేష్ పాల్గొని విద్యార్థులు అభినందించారు.

## రేపు జిహెచ్ఎంసిలో ప్రజావాణి లేదు

### జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రతి సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ఈనెల 17న బక్రీద్ పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉన్నందున నిర్వహించడం లేదని కమిషనర్ ఆమ్రపాలి కాట తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆమె కోరారు.

## అనుమతులు లేని షెడ్ల కూల్చివేతలు



**ప్రజాపక్షం/దుండిగల్ :** దుండిగల్ మున్సిపల్ పరిధి లోని గండి మైసమ్మ బోరంపేట్ పరిధిలలో అక్ర మంగా అనుమతులు లేకుండా వెలిసిన నిర్మాణాలను షెడ్లను శనివారం మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణ రావు టిపిఓ సంజునా నేతృత్వంలో కూల్చివేతలు చేపట్టారు. అనుమతులు లేకుండా బహుళ అంతస్తు నిర్మాణాలు,షెడ్లు నిర్మిస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి అని అధికారులు అన్నారు.

## ముస్లిం మత పెద్దలతో సమావేశం



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ముస్లిం మత పెద్దలతో వికారాబాద్ సిఐ నాగరాజు ,బక్రీద్ పండుగా సందర్భంగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా అయాన మాట్లాడుతూ పోలీస్ అధికారులను సుచనాలు సలహాలు పాటించాలని కోరారు. బక్రీద్‌పండుగలో ఉపయోగించే జంతువులకు ఖచ్చితంగా ఫిట్ ఫార్ స్లాటిరంగ్ సర్టిఫకెట్ కల్గి ఉండాలని ,ఎట్టి పరిస్థితులలో అవులు ,లేగ దూడలను ఉపయోగించవద్ద,శాంతి భద్రతలకు విఘతం కలగకుండా సహకరించాలని తెలియజేశారు. హాజీపాషా ,తదితరలు పాల్గోన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు మత్స్యకారులకు అందించాలి



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** గంగపుత్ర మత్స్యకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వివిధ పథకాలు లబ్ది పొందేలా సభ్యులకు అవగాహేన కల్పించటం ద్వారా అభ్యున్నతికి కృషి చేయాలని తెలంగాణా గంగపుత్ర రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజేష్‌ఖన్నా సూచించారు. మేడ్చల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘ వైస్ చైర్మన్‌గా శుక్రవారం ఎన్నికైన కాపర్తి మోహనకృష్ణను కల్సి శాలువా కప్పి అభినందించారు.

## గాంధీనగర్‌లోని సమస్యలు వెంటనే పరిష్కరించండి

గాంధీనగర్ సంక్షేమ సంఘం నాయకులు జల్ద లక్ష్మి నాథ్



**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట:** రంగా రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్క రించాలని కోరుతూ శనివారం గాంధీనగర్ సంక్షేమ సంఘం నాయకులు జల్దా లక్ష్మి నాథ్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే గాంధీ నగర్ ప్రభుత్వ పాఠశాల లో నూతన రైలింగ్ నిర్మాణం, గాంధీ నగర్ లో నూతన బస్ షెల్టర్ ఏర్పాటు, నూతన సీసీ రోడ్డు నిర్మాణం పనులను త్వరిత గతిన ప్రారంభించాలని ఎమ్మెల్యే ని కోరారు. ఈ కార్యక్రమంలో గాంధీ నగర్ సంక్షేమ సంఘం నాయకులు జల్ద లక్ష్మి నాథ్, తుమ్మ శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సినీ దర్శకుడు చక్రి జయంతికి రక్తదానం



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** సినీ సంగీత దర్శకుడు స్వర్గీయ చక్రవర్తి జయంతి సందర్బంగా శామీర్‌పేట మండలం తుర్కపల్లిలో ప్రగతి యువజన సంఘం ఆద్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. మహిత్ నారాయణ సహకారంతో చక్రి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. తలసేమియా వ్యాదితో భాదపడుతున్న చిన్న పిల్లల కోసం సేకరించిన రక్తాన్ని పంపిస్తామని యువకులు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలంటూ వక్తలు యువకులకు సూచించారు. ఈ శిభిరంలో సుమారుగా 40 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యువజన సంఘం అద్యక్షుడు శ్రీధర్ ముదిరాజ్, ఉపాద్యక్షులు షేక్ ఇబ్రహిం, ఆర్గనైజర్స్ బాబు, మల్లేష్, శ్రావన్, రుద్రబోయిన సాయికిరన్, ఆర్టిస్ట్ విజయలక్ష్మి , జబర్దస్త్ ఫేమ్ రాకింగ్ రాకేష్, యూసుఫ్, దాసరి రవి, నీరుడి అశోక్, బండి రాజేష్, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## థార్ దొంగల గ్యాంగ్‌తో జాగ్రత్త

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** థార్ దొంగల ముఠాతో ప్రజలు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని దొంగతనాల నివారణకు ప్రజలు సహకరించాలని శామీర్‌పేట సిఐ సనా శ్రీనాథ్ తెలిపారు. శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ హయత్‌నగర్ శివారు పరిసర ప్రాంతాల్లో థార్ అనే భయంకరమైన దొంగల ముఠా సంచరిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. ఈ గ్యాంగ్‌లో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఐదు నుంచి ఆపైన వ్యక్తులు దొంగల ముఠాగా ఏర్పడి పట్టణ శివారు ప్రాంతాల్లో చిన్న చిన్న లాడ్జిల్లో తాత్కలికంగా ఉంటున్నారని తెలిపారు. ఈ గ్యాంగ్‌లోని వ్యక్తులు పగలు సమయంలో రెక్కి నిర్వహించి తాళం వేసిన ఇండ్లతో పాటు నగర శివారు ప్రాంతాల్లో నివసించే ఇండ్లను అలాగే గెటెడ్ కమ్యూనిటిలో నివసించే విల్లాలు, అపార్ట్‌మెంట్‌లను పగటి సమయంలో షేరింగ్ ఆటోల్లో తిరుగుతున్నారని ముఠా సభ్యులు టార్గెట్ చేసిన ఇండ్లను రాత్రి సమయంలో మెయిన్ గేట్ నుంచి కాకుండా ప్రహారీగోడలు దూకి ప్రధాన దర్వాజలు కొట్టి డోర్ తీయగానే ఇంట్లో ఉన్న వ్యక్తులను కొట్టి, భయపెట్టి, చంపి ఇంట్లో ఉన్న బంగారం, డబ్బులు, ఇతర విలువైన వస్తువులు దోచుకుంటున్నారని చెప్పారు. కావునా ఉమ్మడి శామీర్‌పేట మండల ప్రజలకు విజ్ఞప్తి రాత్రి పూట ఎవరైన తలుపు తడితే ఎట్టి పరిస్థితిలో తలుపు తీయకూడదని వచ్చింది ఎవరు అని నిర్ధారించుకున్న తర్వాతే తలుపు తీయాలని చెప్పారు. ఏదైన అనుమానం ఉంటే 100 డయల్ చేయాలని, శామీర్‌పేట పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అపరిచిత వ్యక్తులైతే కిటికీలోంచి చూసి కాలనీ వాసులను అప్రమత్తం చేయాలన్నారు. అనుమానస్పందంగా సంచరిస్తే 100 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులకు సహకరించాలని కోరారు.

## నవాబ్ పేట్ ఎంపిడిఒగా అనురాధ



**ప్రజాపక్షం/నవాబుపేట్ :** నవాబ్ పేట్ మండల నూతన ఎంపీడీవో అనురాధ బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జ్ ఎంపీడీఓ అజేయ్ కుమార్ నుంచి ఆమె బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో నవాబ్ పేట్ మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవకు అంకితం అవుతానన్నారు. అలాగే మండలంలోని ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో మండల అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన అనురాధకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**పజాపక్షం/చర్లపల్లి:** విద్యుత్ మరమ్మతులు,చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఆదివారం విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రవీందర్ తెలిపారు.చర్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి ఫేస్4,గజానన్ తమార ఫీడర్లను 10.30 గంటల నుండి 12.30 గంటల వరకు విద్యుత్‌ను నిలిపి వేయడంతో బిఎన్ రెడ్డి నగర్ కాలనీలో కొద్ది ప్రాంతాలు,11 కెవి రుచి అయిల్,మైక్రో మీడియా ఫీడర్లను మధ్యాహ్నం 2.30 గంటల నుండి 4.30 గంటల వరకు నిలిపి వేయడంతో ఐడిఎ ఫేస్4,5,రైల్ విహార్ కాలనీలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని,ప్రజలు సహకరించాలని ఏఈ రవీందర్ కోరారు.

# అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/చర్లపల్లి:** నియోజకవర్గంలో అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శని వారం కాప్రా డివిజన్ పరిధిలోని అరుణ్‌నగర్,వినాయక్ నగర్ ఫేస్3లో 40 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.నియోజక వర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని,తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణ రాజ్,నాయకులు నవీన్‌గౌడ్,డిజిఎం సతీష్,ఏఈ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సిఎం భట్టి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నాగారం:** తెలంగాణ డిప్యూటీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకులు దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ మహిళ నాయకురాలు గుజ్జుక నర్మదపరశురాం ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్ప కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో చట్టసభల్లో క్రియాశీలక పాత్ర పోషించినటువంటి దళిత బహుజన రైతు బిడ్డని,రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్‌సి,ఎస్‌టి మైనార్టీ వర్గాల ప్రతినిధి అని,గొప్ప అంబేద్కర్ వాది డాక్టర్ భట్టి విక్రమార్కను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రవికిరణ్,డాక్టర్ గడ్డం శ్రీనివాస్,మొగిలి పాక వెంకటేష్, గుజ్జుక పరశురాం,నర్సింహ,విష్ణు,చంద్రమౌళి,ముబారక్, సులోచన, అహమద్, సమీర్, రేష్మ ,రమణమ్మ,లక్ష్మి పాల్గొన్నారు.

## ఆరెంజ్‌బౌల్ చౌరస్తాలో బస్టాప్ ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/ శామీర్‌పేట :** శామీర్‌పేట గ్రామపంచాయతిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామానికి చెందిన యువకులు, గ్రామస్థులు పంచాయతి కార్యదర్శికి కార్యలయంలో శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శామీర్‌పేట ప్రధాన రోడ్డు మార్గంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎదురుగా ఉన్న ఆరెంజ్ బౌల్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాప్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఆరెంజ్ బౌల్ నుంచి కట్టమైసమ్మ వరకు వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. సబ్ రిజిస్ట్రార్, బ్యాంకులు, పోలీస్‌స్టేషన్, వైఎస్సార్ చౌరస్తా వద్ద ఉచిత బహిరంగ మూత్రశాలలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను నరికించాలని చెప్పారు. అవసరమైన ప్రధాన కూడళ్ల వద్ద సిసి కెమరాలు ఏర్పాటు చేయాలని కార్యదర్శికి గ్రామస్థులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఖాళీలు భర్తీ చేయాలి

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఏసురత్నం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్‌లో ఉన్న పారిశుద్ధ్య కార్మికుల ఖాళీలను భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఏసురత్నం అన్నారు. జిహెచ్‌ఎంసి కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏసురత్నం మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఎఐటియుసి కార్మిక సంఘం నాయకత్వాన గత 2 సంవత్సరాల నుండి ఖాళీలను భర్తీ చేయాలని వినతి పత్రం ఇస్తూనే ఉన్నామన్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ గ్రూపులలో ప్రతి గ్రూపులో ఎడుగురు కార్మికులు ఉండాలని, కానీ 5 గురు మాత్రమే ఉంటున్నారని, కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. కార్మికులు నిస్వార్ధంగా పనిచేస్తున్నారని, కానీ శానిటరీ సూపర్‌వైజర్లు అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. వారికి కొంతమంది అధికారుల అండదండలు ఉన్నందున అవినీతి అక్రమాలు యధేచ్ఛగా సాగుతున్నాయని అన్నారు. ఎస్‌ఎఫ్‌ఎల సహకారంతో కార్మికులను వేధించి తప్పుడు హాజర్లు వేస్తూ వారి వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని, ఈ అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఏసురత్నం డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఎలు నాలుగు సంవత్సరాల నుండి ఒకే డివిజన్‌లో ఉన్నందున కార్మికులు వేధింపులు జరుగుతున్నాయన్నారు. వారిని ఇతర సర్కిళ్లకు బదిలీలు చేయాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు గత 3 సంవత్సరాల నుండి సుదీర్ఘంగా ఒకే ప్రాంతాలలో పనిచేస్తున్నారన్నారు. వారికి రవాణ సౌకర్యం లేకపోవడంతో సకాలంలో విధులకు హాజరుకాలేకపోతున్నారని తెలిపారు. వారికి సమీపంలో ప్రాంతాలలో విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పించాలన్నారు. కమిషనర్ త్వరలో పరిశీలిస్తామని జోనల్ కమీషనర్లకు ఆదేశాలు జారీ చేస్తామని హామీనిచ్చారన్నారు. హామీలు పరిష్కారం కాకుంటే భవిష్యత్తు పోరాటాలకు మున్సిపల్ కార్మికులు సిద్ధంగా ఉన్నారని ఏసురత్నం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె.రవిచందర్, యూనియన్ అధ్యక్షులు, హరినాథరావు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మహిళాసంఘం సేవలు శ్లాగనీయం

పుడ్ మేళా గ్రాండ్ సక్సెస్

రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు బాలేశ్వర్ గుప్తా

**ప్రజాపక్షం/తాండూరు:** వాసవి మహిళ సేవాసంఘం సేవలు స్లాగనీయమని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు, యాలాల ఎంపిపి తాళ్ళపల్లి బాల్వేర్ గుప్తా అన్నారు. శుక్రవారం రాత్రి తాండూరు ఆర్యవైశ్య సంఘం సౌజన్యంతో వాసవి మహిళ సంఘం ఆద్వర్యంలో తాండూరు పట్టణంలోని ఆర్య వైశ్య ఓపెన్ ఆడిటోరియంలో పుడ్ మేళా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తాండూరు పట్టణం అంటే అన్ని వివిధ కళలకు, చక్కని రుచులను పేరు ప్రఖ్యాతులు గాంచిందన్నారు. వాసవి మహిళా సంఘం నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమన్నారు. తాండూరు ఆర్యవైశ్య సంఘం నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్విహించిందన్నారు. భవిష్యత్తులో తాండూరు ఆ ర్య వైశ్య సంఘం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పోరేషన్ స్టేట్ చైర్‌పర్సన్ కల్వ సుజాత మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్నపరిమళ్, మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి లు హాజరై ప్రదర్శలను పుడ్ మేళా ప్రదర్శలను ప్రారంభించడంతో వారి అబినందించారు. సాహు శ్రీలత మహిళ సంఘం నాయకులు వివిధ పార్టీల నేతలు పాల్గోన్నారు.

## పారిశుద్ధ్య టెండర్లకు ఆహ్వానం



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల జగద్గరిగుట్ట (శామీర్‌పేట) డిగ్రీ, పీజి కళాశాలలో పారిశుద్ధ్య టెండర్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ అన్నారు. శనివారం ప్రిన్సిపల్ ఇష్రత్ కళాశాలలో మాట్లాడుతూ టి జి ఎస్ డబ్ల్యూ ఆర్‌డిసిలో జగద్గరిగుట్ట (శామీర్‌పేట) కళాశాలలో పారిశుద్ధ్య టెండర్ కోసం ఆసక్తిగల వారు ఈ నెల 25వ తేది వరకు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తులకు రూ. 1వేయి (డి డి) రూపంలో శామీర్‌పేట కళాశాలలో సమర్పించాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9392697760 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## మైనార్టి గురుకుల పాఠశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తులు

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడలోని తెలంగాణ మైనార్టి గురుకుల పాఠశాలలో అలాగే మేడ్చల్ గురుకుల కళాశాల బాలుర విద్యార్థుల ఖాళీల భర్తీని పూరించడానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని ప్రిన్సిపల్ ఎం కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మైనార్టిలు, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, కులాల్లో 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు పరిమితి సంఖ్యలో ఖాళీలను భర్తీ చేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ ఖాళీలకు వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లక్కిడీప్ నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు. ఇంకా దరఖాస్తు చేసుకోని వారు తేది 16/ 06/2024 బుధవారం రోజున తగు పత్రాలను తీసుకుని పూరించాలన్నారు. 9వ తరగతి ప్రవేశం కొరకు విద్యార్థులకు పరీక్ష నిర్వహించి ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసుకుంటామని తెలిపారు.

అలాగే కళశాల స్థాయిలో ఎంపిసి, బైపిసి గ్రూప్‌ల్లో బిసి 2, క్రిష్టియన్2, ముస్లిం మైనార్టిలు 22, విద్యార్థుల ఖాళీలు ఉన్నాయన్నారు. కావునా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో కోరారు

## బాధితా కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యాచారం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఏఎస్‌ఐ జంగయ్య కుటుంబ సభ్యులకు రాచకొండ కమిషనర్ తరుణ్‌జోషి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రారెడ్డితో కల్సి ఏడు లక్షల తొంభై మూడు వేల ఎనిమిద వందల రూపాయల భద్రతా చెక్కును శనివారం అందచేసారు. దీంతో పాటు మృతుడికి శాఖాపరంగా రావల్సిన పెన్షన్‌తో పాటు ఇతర ప్రయోజనాలను త్వరలో అంద చేసేందుకు ఏర్పాటు చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు.

## వైద్య చికిత్సకు సిఎం నిధి నుంచి రూ.1.5 లక్షల ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** ఆర్థిక భారంతో చికిత్సకు నోచుకోలేని ఓ వ్యాధిగ్రస్తుడికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద లక్షన్నర రూపాయల ఆర్థిక సహాయాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి బుధవారం అందించారు. మౌలాలి డివిజన్ 'సాయినాథ్‌పురం ప్రాంతానికి చెందిన నవీన్‌కుమార్ గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ వైద్యులకు చూపించుకోగా శస్త్ర చికిత్సలకు భారీ మొత్తంలో ఖర్చు అవుతుందని తెలిపారు. చిన్నా చితకా పనులతో కుటుంబాన్ని పోషించుకొనే అతడి వైద్యం కోసం ఇబ్బందులు తలెత్తడటంతో ఆర్థిక సాయం కోసం స్థానిక ఎమ్మెల్యేను సంప్రదించి సిఎం రిలీఫ్ ఫండ్ కోసం ధరఖాస్తు చేసుకొన్నాడు. ఈ మేరకు అతడి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.60 వేల రూపాయల చెక్కును బోయనపల్లిలోని క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్‌కు చెందిన డివిజన్ అధ్యక్షుడు సత్తయ్య, సత్యనారాయణ. మల్కాజిగిరి నియోజకవర్గంలో నివసించే ప్రజలు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం కోసం తనను సంప్రదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

## బిజెపిలో చేరిన బిఆర్‌ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/శామీర్‌పేట:** మేడ్చల్ మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్ సమక్షంలో శామీర్‌పేట మండలం అలియాబాద్‌కు చెందిన బిఆర్‌ఎస్ నాయకులు బిజెపిలో చేరారు. శనివారం బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు, శామీర్‌పేట మాజి వైస్ ఎంపిపి వంగరి హృదయ్‌కుమార్ ఆద్వర్యంలో బిఆర్‌ఎస్ ఎస్‌సి సెల్ శామీర్‌పేట మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాడెం కుమార్, మాజి వార్డు సభ్యుడు గణేష్‌తో పాటు 20 మంది యువకులు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారిని ఎంపి ఈటెల రాజేందర్ బిజెపి పార్టీ కండవా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం బిజెపిలో చేరిన కుమార్, గణేష్‌లు మాట్లాడుతూ దేశంలో మోదీ చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అద్యక్షుడు విక్రంరెడ్డి, మాజి ఎంపిపి చంద్రశేఖర్‌యాదవ్, బిజెపి మండలాద్యక్షుడు కైరయాదగిరి, నాయకులు మహేష్, బాలకృష్ణ, వివేకానంద్, అల్లం శ్రీనివాస్, బ్రహ్మానందరెడ్డి, రాముయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపల్‌లో రూ.6.48 కోట్లతో అభివృద్ధికి తీర్మానం




**ప్రజాపక్షం/నాగారం:** పార్టీలకు అతీతం గా మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.శనివారం నాగారం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు.మున్సిపాలిటీలో 20 వార్డుల అభివృద్ధికిగాను 6 కోట్ల 48 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,హరిత హారం పనులు చేపట్టేందుకు తీర్మానం చేశామని ఆయన తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు 20 లక్షల రూపాయలు కేటాయించామన్నారు.మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు,కౌన్సిలర్లు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిషనర్,వైస్‌చైర్మన్,కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

**ప్రజాపక్షం/దుండిగల్ :** మున్సిపల్ కార్మికులందరికీ నూతన పిఆర్సి లో కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణ రావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు దుండిగల్ మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అందియాలని అదేవిధంగా ప్రమాదంలో మరణించిన కార్మికులకు 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని కార్మికులు చనిపోతే దహన సంస్కారాలకు 30 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు వయసు మీరిన అనారోగ్యానికి గురైన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని వారి కుటుంబంలో వారసులకు ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ సమస్యలన్నిటి పరిష్కారం కోసం ఈ నెల 26వ తారీఖున చలో కలెక్టరేట్ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికుల ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల జీవితాలు పెంచాలని ఇండ్లు లేని కార్మికులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నరసింహ, సురేందర్, ఎల్లయ్య, నర్సింగరావు, వీరమని విజయ రాణి తదితరులు పాల్గొన్నారు.

## అల్కాపురి టాటా షోరూమ్‌లో ఆల్ట్రోజ్ బుకింగ్ ప్రారంభం



**ప్రజాపక్షం / హైదరాబాద్:** అధునాతన సాంకేతికతతో కూడిన టాటా మోటార్స్ ఆల్ట్రోజ్ కారు మార్కెట్ లోకి వచ్చింది. ఎస్‌బిఐ ఆర్.కె. పురం శాఖ చీఫ్ మేనేజర్ శ్వేత శనివారం అల్కాపురి టాటా షోరూమ్‌లో లాంఛనంగా ప్రారంభించారు. టాటా మోటార్స్ మేనేజర్ కార్తీక్ మాట్లాడుతూ షోరూమ్‌లో ఆర్1, ఆర్2, ఆర్3, ఆరెంజ్, వైట్ గ్రే అనే మూడు రంగులలో, 3 వేరియంట్లలో విడుదల చేస్తున్నట్లు తెలిపారు. టెస్ట్‌రైడ్, బుకింగ్ కోసం షోరూమ్‌లో వాహనం అందుబాటులో ఉందని తెలిపారు.

## వికలాంగుల పెన్షన్ పెంచాలి



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం హామి ఇచ్చిన విధంగా ఆరు మాసాలు దాటినా వికలాంగుల పెన్షన్ ఇంత వకు పెంచక పోవటం చిత్త శుద్ధి లోపమంటూ వికాలంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కో చైర్మన్ ఎల్ .గోపాలరావు విమర్శించారు. వికాలంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు వినయ్ నేతృత్వంలో పోరాట సమితి జాతీయ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎరుపాలి మంగమ్మ, జిల్లా ఎంఎస్‌పి ఇన్‌చార్జి కేశాపాగ రాంచందర్ మాదిగ తదితరులు మాట్లాడారు. వికలాంగులకు ప్రతి నెలా రూ.6000 ఇస్తామంటూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసారు.జిల్లా అధికార ప్రతినిధజ చందర్ మాదిగ, విహెచ్‌పిఎస్ నాయకలు బి.లక్ష్మి , షేక్ షబానా, ఆర్ మల్లేష్, రమేష్ కుమార్, హజరత్ రెడ్డి,అబ్దుల్ జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడ

# భారత్ X కెనడా మ్యాచ్ రద్దు!




భారత క్రికెట్ అభిమానులకు బ్యాడ్ న్యూస్. అందరూ ఊహించినట్లుగానే టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా చివరి లీగ్ మ్యాచ్ను వరణుడు మింగేసాడు. షెడ్యూల్ ప్రకారం శనివారం లాడర్హిల్వేదికగా జరగాల్సిన భారత్ వర్సెస్ కెనడా మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క బంతి పడకుండానే రద్దయ్యింది. భారీ వర్షం కారణంగా మైదానం మొత్తం చిత్తడిగా మారడంతో అంపైర్లు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. పలు దఫాల్లో మైదానాన్ని పరిశీలించినా.. ఆటకు అనువుగా లేకపోవడంతో అంపైర్లు తుది నిర్ణయాన్ని ప్రకటించారు. దాంతో ఇరు జట్లకు చెరో పాయింట్ లభించింది. దాంతో 7 పాయింట్లతో గ్రూప్ ఏ టాపర్గా నిలిచిన భారత్సూపర్ 8కు అర్హత సాధించింది.ఐదు పాయింట్లతో రెండో స్థానంలో ఉన్న కెనడా గ్రూప్ఏ నుంచి రెండో జట్టుగా సూపర్ 8 చేరింది. కెనడా, పాకిస్థాన్, ఐర్లాండ్ టోర్నీ నుంచి నిష్క్రమించాయి. ఇప్పటికే లాడర్హిల్ వేదికగా జరగాల్సిన మూడు మ్యాచ్లు వర్షం కారణంగానే రద్దయ్యాయి. నేపాల్ వర్సెస్ శ్రీలంక, యూఎస్ఏ వర్సెస్ ఐర్లాండ్, కెనడా వర్సెస్ ఇండియా మ్యాచ్లు ఒక్క బంతి పడకుండానే రద్దయ్యాయి.

ఆదివారం ఇదే వేదికపై పాకిస్థాన్ వర్సెస్ ఐర్లాండ్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్కూడా జరిగేది అనుమానంగా మారింది. దాంతో ఈ వేదికను ఎందుకు ఖరారు చేశారని ఫ్యాన్స్ ఐసీసీని నిలదీస్తున్నారు.

ఇక సూపర్8 బరిలోకి దిగే ఎనిమిది జట్లు దాదాపు ఖరారయ్యాయి. ఈ 8 జట్లను రెండు గ్రూప్లుగా విభజించనున్నారు. అయితే లీగ్ స్టేజ్లో గ్రూప్లో నిలిచిన టాప్ ర్యాంకుల ఆధారంగా జట్లను ఐసీసీ వేరు చేయట్లేదు. టీ20 ప్రపంచకప్ ప్రారంభానికి ముందే ఐసీసీ సీడింగ్ చేసింది. అంటే సూపర్8లో ఏ గ్రూప్లో ఏఏ దేశాలు ఉండాలో ముందుగానే నిర్ణయించింది. ఈ నిర్ణయంతో భారత్బలమైన ప్రత్యర్థులతో తలపడాల్సి వస్తుంది.

గ్రూప్ స్టేజ్ ఫలితాలతో సంబంధం లేకుండా ఐసీసీ ముందుగానే ఫేవరేట్ టీమ్స్తో సూపర్8ను రెండు గ్రూప్లుగా విభజించింది. వరల్ కప్ ఆసక్తికరంగా సాగాలని తదుపరి దశకు చేరుకునే జట్లను ముందుగానే అంచనా వేసి షెడ్యూల్ చేసింది. గ్రూప్ 1లో భారత్ (A1), ఆస్ట్రేలియా (B2), న్యూజిలాండ్ (C1), శ్రీలంక (D2)ను ఉంచింది. అలాగే గ్రూప్2లో పాకిస్థాన్ (A2), ఇంగ్లండ్ (B1), వెస్టిండీస్ (C2), సౌతాఫ్రికా ( D1)ను ఎంపిక చేసింది.

కానీ అనూహ్యంగా గ్రూప్1లో C1గా భావించిన న్యూజిలాండ్, డీ2గా అనుకున్న శ్రీలంక లీగ్ స్టేజ్లోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే వాళ్ల స్థానంలో అర్హత సాధించిన అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్(అంచనా)తో భారత్ సూపర్8లో పోటీపడాల్సి వస్తుంది.

టీ20 వరల్ కప్సూపర్8లో భారత్ షెడ్యూల్

జూన్ 20: భారత్ వర్సెస్ అఫ్గానిస్థాన్ బార్బడోస్ (రాత్రి 8 గంటలకు)

జూన్ 22: భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ ఆంటిగ్వా (రాత్రి 8 గంటలకు)

జూన్ 24: భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా లూసియా (రాత్రి 8 గంటలకు)

# న్యూజిలాండ్ వైఫల్యం.. ట్రెంట్ బౌల్ట్ సంచలన నిర్ణయం!



న్యూజిలాండ్ స్టార్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తనకు ఇదే చివరి టీ20 ప్రపంచకప్ అని ప్రకటించాడు. టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా ఉగాండతో జరిగిన మ్యాచ్లో న్యూజిలాండ్ 9 వికెట్ల తేడాతో సంచలన విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్లో ఉగాండాను 40 పరుగులకే ఆలౌట్ చేసిన కివీస్.. అనంతరం 5.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేధించి ఘన విజయాన్ని అందుకుంది. అయితే ఈ టోర్నీలో గ్రూప్ సీలో పోటీ పడిన కివీస్.. పసికూన అఫ్గానిస్థాన్తో పాటు ఆతిథ్య వెస్టిండీస్ చేతిలో ఓడి లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. 2014 టీ20 ప్రపంచకప్ తర్వాత న్యూజిలాండ్ సెమీస్ చేరకుండా వెనుదిరగడం ఇదే తొలిసారి. ఇక ఉగాండాతో విజయానంతరం మాట్లాడిన ట్రెంట్ బౌల్ట్.. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు.

ఇదే చివరి టీ20 ప్రపంచకప్ అని చెప్పిన బౌల్ట్.. అంతర్జాతీయ టీ20ల్లో కొనసాగడంపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. తాజా టీ20 ప్రపంచకప్లో జట్లన్నీ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాయని, నేపాల్ ఒక్క పరుగు తేడాతో ఓడి టోర్నీలో ముందడుగు వేయలేకపోయిందన్నాడు. లీగ్ దశలో వెనుదిరిగినా.. న్యూజిలాండ్ బౌన్స్ బ్యాక్ అవుతుందని, అలా అయ్యేందుకు కావాల్సిన ఆటగాళ్లు జట్టులో ఉన్నారని బౌల్ట్ తెలిపాడు. ఈ టోర్నీలో తీవ్ర పోటీ ఉంది. నేపాల్ ఒక్క పరుగు తేడాతో టోర్నీలో ముందడుగు వేయలేకపోయింది. ఈ ఫలితం ఈ టోర్నీ యొక్క నాణ్యతను తెలియజేస్తోంది. దురదృష్టవశాత్తు ఈ టోర్నీ ఆరంభంలోనే మేం విఫలమయ్యాం. అదే మా జట్టును టోర్నీ నుంచి నిష్క్రమించేలా చేసింది. వ్యక్తిగతంగా నాకు ఇదే చివరి టీ20 ప్రపంచకప్. జట్టును విజేతగా నిలబెట్టేందుకే మేం ఈ టోర్నీ ఆడాం. దురదృష్టవశాత్తు మేం ఆ పని చేయలేకపోయాం. పేలవ ప్రదర్శనతో సూపర్ 8కు అర్హత సాధించలేకపోయాం. ఈ పరాజయం న్యూజిలాండ్ క్రికెట్ కీర్తిని తక్కువ చేయదు. జట్టు బౌన్స్ బ్యాక్ అయ్యేందుకు కావాల్సిన ఆటగాళ్లు ఉన్నారు. మళ్లీ నేలకు కొట్టిన బంతిలా న్యూజిలాండ్ పుంజుకుంటుంది.'అని ట్రెంట్ బౌల్ట్ చెప్పుకొచ్చాడు. టీ20 ప్రపంచకప్లో 17 మ్యాచ్లు ఆడిన బౌల్ట్ 6.07 ఎకానమీతో 32 వికెట్లు తీసాడు. ఫ్రాంచైజీ క్రికెట్కు ప్రాధాన్యత ఇస్తున్న బౌల్ట్.. గతంలోనే ఆ జట్టు సెంట్రల్ కాంట్రాక్ట్ను వదులుకున్నాడు. తాజా నిర్ణయంతో బౌల్ట్.. వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ ఆడుతాడా? లేదా? అనేది సందిగ్ధంగా మారింది.

## రీల్



# 'డియర్ నాన్న'

### ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్

యంగ్ ట్యాలెంటెడ్ చైతన్య రావ్, యష్ణ చౌదరి లీడ్ రోల్స్ లో నటించిన చిత్రం 'డియర్ నాన్న'. సూర్య కుమార్ భగవాన్ దాస్, సంధ్య జనక్, శశాంక్, మధునందన్, సుప్రజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. అంజి సలాది దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రాకేష్ మహంకాళి నిర్మించారు. ఫాదర్ డే స్పెషల్ గా ఈ చిత్రం జూన్ 14న నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ లోకి వచ్చింది. డియర్ నాన్న చూసిన ఆడియన్స్ సినిమాకి టాప్ రేటింగ్స్ ఇస్తున్నారు. కరోనా బ్యాక్ డ్రాప్ లో ఫాదర్ సన్ ఎమోషన్ని అద్భుతంగా ప్రజెంట్ చేసిన ఈ సినిమా కంటెంట్ ఆడియన్స్ని మెస్మరైజ్ చేస్తోంది. చెఫ్ కావాలని కలులు కనే చైతన్య రావ్ తన జీవితంలో ఎదురైన సంఘటనలు, తనలో కలిగిన మార్పుని దర్శకుడు అంజి సలాది ఆలోచన రేకెత్తించే విధంగా ఎఫెక్టివ్ గా చూపించారు. తండ్రి కొడుకులుగా నటించిన చైతన్య రావ్, సూర్య కుమార్ భగవాన్ దాస్ మధ్య ఎమోషనల్ సీన్స్ మెయిన్ హైలెట్గా నిలిచాయి. మెడికల్ షాప్ తనకి బిజినెస్ కాదని చెప్పే సన్నివేశాలు ఆకట్టుకునేలా వున్నాయి. ముఖ్యంగా కరోనా సమయంలో మెడికల్ షాప్ల ప్రాధాన్యత, వారు చేసిన త్యాగాలు, చూపిన తెగువని దర్శకుడు చాలా ఎఫెక్టివ్గా చూపించాడు. చైతన్య రావ్ నటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యష్ణ చౌదరి స్క్రీన్ ప్రజెన్స్ బావుంది.




# కల్కి: 'ఫస్ట్' సింగిల్ పై ఇంట్రెస్టింగ్ అప్డేట్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ సెన్సేషన్ 'కల్కి 2898 ఎడి' కోసం ప్రేక్షకులు ఏ రేంజ్ లో వెయిట్ చేస్తున్నారో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు నాగ్ అశ్విన్ సైన్స్ ఫిక్షన్ మూవీగా తెరకెక్కించగా, ఇది ఆడియెన్స్ ను స్టన్ చేసేందుకు సిద్ధమైంది. కాగా, ఈ సినిమా పోస్టర్స్, టీజర్, ట్రైలర్స్ ఇప్పటికే భారీ అంచనాలు క్రియేట్ చేశాయి. ఇక తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్ సాంగ్ పై మేకర్స్ ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలోని మ్యూజికల్ జర్నీలో భాగంగా ఫస్ట్ డెస్టినేషన్ రీచ్ అయ్యే టైమ్ దగ్గర పడింది అంటూ చిత్ర యూనిట్ అనౌన్స్ చేశారు. దీంతో ఈ సినిమాలోని ఫస్ట్ సాంగ్ ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా అని ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్, దీపిక పదుకొనె, దిశా పటానీ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను వైజయంతి మూవీస్ బ్యానర్ పై అశ్విని దత్ ప్రొడ్యూస్ చేస్తున్నారు. జూన్ 27న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య రిలీజ్ చేయనున్నారు.



# 'డబుల్ ఇస్మార్ట్' రిలీజ్ డేట్ ఫిక్స్

ఉస్తాద్ రామ్ పోతినేని నటిస్తున్న క్రేజీ సీక్వెల్ మూవీ 'డబుల్ ఇస్మార్ట్' ఇప్పటికే షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. ఈ సినిమాను దర్శకుడు పూరీ జగన్నాథ్ డైరెక్ట్ చేస్తున్నారు. ఈ మూవీపై సాలిడ్ బజ్ క్రియేట్ అయ్యింది. ఇక ఈ చిత్ర పోస్టర్స్ మూవీపై అంచనాలను రెట్టింపు చేశాయి. కాగా, ఈ సినిమాను ఎప్పుడెప్పుడు రిలీజ్ చేస్తారా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ సినిమా రిలీజ్ డేట్ పై మేకర్స్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఈ మూవీని ఆగస్టు 15న రిలీజ్ చేస్తున్నట్లు చిత్ర యూనిట్ తాజాగా ఓ సరికొత్త పోస్టర్ తో అనౌన్స్ చేశారు. ఇక ఈ సినిమాతో రామ్, పూరీల కాంబినేషన్ మరో బిగ్ హిట్ అందుకోవడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 'డబుల్ ఇస్మార్ట్' సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్ పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీలో యంగ్ బ్యూటీ కావ్య తాపర్ హీరోయిన్ గా నటిస్తోండగా.. షాయాజీ షిండే, గెటప్ శ్రీను తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు మణిశర్మ సంగీతం అందిస్తుండగా చార్మీ కౌర్ తో కలిసి పూరీ జగన్నాథ్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# అత్యాచారం కేసులో రేపు సిఐడి విచారణకు యడ్యూరప్ప

**బెంగళూరు :** బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న కేసులో బిజెపి సీనియర్ నాయకుడు, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప సోమవారంనాడు సిఐడి ఎదుట విచారణకు హాజరవుతారు. శనివారంనాడు బెంగళూరుకు చేరుకున్న తర్వాత ఆయన ఈ విషయం చెప్పారు. పోక్సో కేసు ఆయనపై నమోదు కావడంతో అరెస్టు చేయకుండా అడ్డుకుంటూ కర్ణాటక హైకోర్టు అభయం ఇచ్చిన ఒక రోజు తర్వాత యడ్యూరప్ప బెంగళూరుకు తిరిగి వచ్చారు. ''తనపై ఈ విధంగా కుట్రలు చేసేవారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు'' అని యడ్యూరప్ప ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ''ముందుగా నిర్దేశించిన కార్యక్రమం మేరకు నేను ఢిల్లీ వెళ్ళాను, 17న విచారణకు హాజరవుతానని ముందుగానే లిఖితపూర్వకంగా నేను తెలియజేశాను, కానీ కొంతమంది అనవసరంగా గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు, నేను ఎవరిమీదా ఆరోపణ చేయాలనుకోవడంలేదు, కానీ ప్రతి ఒక్కరికీ నిజం ఏమిటో తెలుసు'' అని యడ్యూరప్ప శనివారం పాత్రికేయులతో చెప్పారు. 17 ఏళ్ళ మైనరు బాలికపై అత్యాచారదాడికి పాల్పడ్డారన్న ఆరోపణలపై ఈ ఏడాది మార్చి 14న నమోదైన పోక్సో కేసులో యడ్యూరప్పకు గురువారంనాడు కోర్టు నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంటు జారీ చేసింది. బుధవారంనాడు ఆయన సిఐడి కి చెందిన ప్రతత్యేక దర్యాప్తు సంస్థ ఎదుట హాజరు కావడంలో విఫలం కావడంతో దర్యాప్తు సంస్థ ఫస్ట్ ట్రాక్ కోర్టును ఆశ్రయించి అరెస్టు వారెంటు జారీ చేయాలని కోరింది. పోక్సో చట్టంలోని సెక్షన్ 354 (ఎ) కింద అంటే లైంగిక వేధింపులకకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ ఆరోపణలను ఆయన తిరస్కరించారు. న్యాయస్థానంలో తాను పోరాటం చేస్తానని అన్నారు. ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని, తనకు యాంటిసిపేటరీ బెయిలు ఇవ్వాలని కోరుతూ ఆయన రెండు వేరు వేరు పిటిషన్లు కోర్టులో వేశారు.

# ఇది పొరపాటున ఏర్పడిన ప్రభుత్వం ఏ క్షణమైనా కూలిపోవచ్చు

### కేంద్ర సర్కారుపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ:** కేంద్రంలో ఎన్డిఎ సర్కారు పొరపాటును ఏర్పాటైందని, ఏ క్షణంలోనైనా కూలిపోయే అవకాశం ఉందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. ఎన్డిఎ భాగస్వామ్య పార్టీలు విడిపోకుండా, ఒకే తాటిపై ఉంచేందుకు బిజెపి కష్టపడుతున్నదని ఊహాగానాలు వస్తున్న తరుణంలో ఖర్గే వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. బెంగళూరులో శనివారం ఖర్గే విలేఖరులతో మాట్లాడుతూ, ఈసారి లోక్సభ ఎన్నికల్లో బిజెపి సాధారణ మెజారిటీకి అవసరమైన 272 మార్కును కూడా దాటలేక, 240 స్థానాలకు పరిమితమైన విషయాన్ని ప్రస్తావించారు. ఎన్డిఎ మిత్రపక్షాలను కలుపుకొని 293 స్థానాలు ఉండడంతో, బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని పడగొట్టే ఆలోచన తమకు లేదని స్పష్టం చేశారు. 'ఈ ప్రభుత్వం కొనసాగాలనే మేము కోరుకుంటున్నాం. దేశానికి మంచి జరగనివ్వండి, దేశాన్ని బలోపేతం చేయడానికి మనం కలిసి పనిచేయాలి' అని వ్యాఖ్యానించారు. అయితే, ఎన్డిఎలో అంతర్గత విభేదాల నేపథ్యంలో, ప్రభుత్వం ఎప్పుడు పడిపోతుందో చెప్పలేమని అన్నారు. బిజెపి రికార్డు స్థాయిలో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించిన నాలుగు మిత్రపక్షాల్లో టిడిపి (ఎన్ చంద్రబాబు నాయుడు) 16, జెడియు (నితీష్ కుమార్) 12, శివసేన (ఏక్నాథ్ షిండే) 7 , లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్ 5 (చిరాగ్ పాశ్వాన్) చొప్పున సీట్లు గెల్చుకున్నాయి. ఇలావుంటే, ఖర్గే వ్యాఖ్యలపై జెడియు తీవ్రంగా స్పందించింది. గతంలో, సొంతంగా తగినంత మెజారిటీ లేకపోయినప్పటికీ, ఇతర పార్టీలతో కలసి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు ఈ సూత్రాలు ఏమయ్యాయని ప్రశ్నించింది. ప్రధానులను మార్చి, దేశ రాజకీయాలను అస్తవ్యస్తం చేసిన ఘనత కాంగ్రెస్దేనని వ్యాఖ్యానించింది.

# నీట్ రద్దు చేసి మళ్ళీ పరీక్ష పెట్టడమే పరిష్కారం

### మీ పర్యవేక్షణలోనే సిబిఐ దర్యాప్తు జరపాలి

### సుప్రీం కోర్టులో విద్యార్థుల వ్యాజ్యం

**న్యూఢిల్లీ :** నీట్ యుజి–2024 పరీక్ష రద్దు చేసి తాజాగా మళ్ళీ పరీక్ష నిర్వహించాలని కోరుతూ సర్వోన్నత న్యాయస్థానంలో 20 మంది విద్యార్థులు శనివారంనాడు ఒక పిటిషన్ దాఖలు చేశారు. నిర్వహించిన పరీక్షలో అక్రమాలు, అకతవకలు వచ్చాయన్న తీవ్ర ఆరోపణలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలోనే సిబిఐ దర్యాప్తు జరిపాలని తమ పిటిషన్లో విజ్ఞప్తి చేశారు. ఈ విద్యార్థులంతా వైద్య విద్యా ప్రవేశ పరీక్షకు హాజరైనవారే. ఈ పరీక్ష రద్దు చేసి మళ్ళీ పరీక్ష నిర్వహించడం ఒక్కటే పరిష్కారమనీ, అప్పుడే వైద్య విద్యా సంస్థల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు ఎవరో తెలుసుకుని ఒక జాబితా తయారు చేయడం సాధ్యపడుతుందని విద్యార్థులు తమ పిటిషన్లో కోరారు. ఈ మేరకు తాజాగా పరీక్ష నిర్వహించేవిధంగా నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్ టి ఎ) కి ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్లు కోరారు. జాతీయ అర్హత–ప్రవేశ పరీక్ష (అండర్ గ్రాడ్యుయేట్)–2024 పై అనేక సమస్యలు వివరిస్తూ బాధితులు దాఖలు చేసిన వేరు వేరు పిటిషన్లను విచారణ చేపట్టిన సందర్భంగా, విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్పై తన అభిప్రాయం ఏమిటో చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు వివరణ కోరింది. అదేవిధంగా నేషనల్ టెస్టింగ్ ఏజన్సీని కూడా వివరణ ఇవ్వాలని కోరింది. ''చాలా మందిని అరెస్టులు చేశారనీ, ఎఫ్ఐఆర్లునమోదయ్యాయనీ, పశ్నాపత్రాలు పరీక్షకు ముందుగానే బయటకు వచ్చాయని ధృవీకరించే కేసులు వచ్చాయనీ మీడియా నివేదికలలో వెల్లడైన దృష్ట్యా నీట్ యుజి పరీక్ష గౌరవం దిగజారిపోయిందనీ, దాని పవిత్రతకు భంగం వాటిల్లిందనీ, అందువల్ల పరీక్ష రద్దు చేసి మళ్ళీ పరీక్ష నిర్వహించడం ఒక్కటే పరిష్కారమని విద్యార్థులు పిటిషన్లో పేర్కొన్నారు. 67 మంది విద్యారులకు గరిష్టస్థాయిలో అసాధారణంగా 720 మార్కులకు 720 మార్కులు సాధించారనీ ఎన్టిఎ ప్రకటించింది. ఈ విషయంపైనే దేశవ్యాప్తంగా సందేహాలు తలెత్తాయి. అదేవిధంగా చాలా అసాధారణమైన పద్ధతులలో 720 మార్కులకుగాను 620 మార్కులు పొందిన విద్యార్థుల సంఖ్య మొత్తం విద్యార్థుల్లో 400 శాతం కంటే ఎక్కువకు పెరిగిందని చాలా జాగ్రత్తగా చేసిన విశ్లేషణలో వెల్లడైందని కూడా పిటిషనర్లు కోర్టుకు ఫిర్యాదు చేశారు. ''పైన పేర్కొన్న ఈ విషయాలన్నింటిపైనా సిబిఐ లేదా ఒక సర్వస్వతంత్రమైన ఏజన్సీ లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉండే ఒక కమిటీ ద్వారా చాలా లోతైన దర్యాప్తు జరపవలసి ఉంటుంది, ఆ విధంగా చేయడం ద్వారా పెద్దసంఖ్యలో ఉన్న ఎంతో నైపుణ్యంగల మెరిట్ విద్యార్థులకు న్యాయం జరుగుతుంది, వ్యవస్థాగతమైన వైఫల్యాలవల్ల తాము నష్టపోయామని ఆవేదన చెందే విద్యార్థులకు న్యాయబద్ధంగా తిరిగి పరీక్ష పెట్టడం ద్వారా న్యాయం జరుగుతుంది'' అని పిటిషనర్లు కోరారు. గడచిన గురువారంనాడు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం, ఎన్టి ఎ కూడాతమ తమ అభిప్రాయాలను ధర్మాసనానికి తెలియజేశాయి. 1,563 మంది విద్యార్థులకు ఇచ్చిన గ్రేసు మార్కులురద్దు చేశామనీ, వారికి తిరిగి పరీక్ష నిర్వహించి వారం రోజుల్లోనే ఫలితాలు వెల్లడిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది.

# ఆర్టిసి రియంబర్స్మెంట్ చెల్లించాలి

### మాజీ డైరెక్టర్ నాగేశ్వర రావు వినతి

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** కార్మికులకు రావాల్సిన రియంబర్స్మెంట్ ను ఆర్టిసి యాజమాన్యం ప్రభుత్వం నుండి రాబట్టేలా చర్యలు తీసుకోవాలని ఆర్టిసి బోర్డ్ మాజీ డైరెక్టర్ ఎం. నాగేశ్వర రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంతో ప్రభుత్వం రియంబర్స్మెంట్ను జాప్యం చేస్తుందనే మిషతో ఆర్టిసి టిక్కెట్లకు డబ్బులు చెల్లించే పురుషులను ఆకర్షించాలని , వారి సంఖ్యను పెంచాలని యాజమాన్యం డ్రైవర్లు, కండక్టర్లపై ఒత్తిడి చేయడం సరికాదన్నారు. రోజు వారీ సంస్థకు రూ. 20 కోట్ల ఆదాయాన్ని తెచ్చే డ్రైవర్, కండక్టర్లపై ఇప్పటికైనా ఒత్తిడి తగ్గించక పోతే త్వరలో బాయ్కాట్ ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

### ఎప్పటి వ్యాఖ్యలు? ఇప్పుడు విచారణా?

# అరుంధతి రాయ్పై 'ఉపా' కేసును వ్యతిరేకించిన ఎన్సి

**శ్రీనగర్:** సుమారు ఒకటిన్నర దశాబ్దాల క్రితం చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడు విచారణ జరుపుతారా? అంటూ అరుంధతి రాయ్ని చట్టవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ చట్టం (ఉపా) కింద విచారించడానికి అనుమతివ్వడాన్ని నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సి) వ్యతిరేకించింది. కశ్మీర్లో ప్రొఫెసర్గా పని చేసిన ప్రముఖ రచయిత్రి అరుంధతి రాయ్ 2010లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడినప్పుడు ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. నాటి వ్యాఖ్యలపై ఇప్పుడు అరుంధతి రాయ్తోపాటు కశ్మీర్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ షేక్ షకత్ హుస్సేన్ను కూడా విచారించేందుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా అనుతించడం దురదృష్టకరమని ఎన్సి 'ఎక్స్' పోస్టులో పేర్కొంది. న్యూఢిల్లీ మెట్రోపాలిటన్ కోర్టు ఆదేశాల ఆధారంగా వీరిద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదుకావడం పట్ల విచారం వ్యక్తం చేసింది. 'ఇప్పటికి 14 సంవత్సరాలు గడిచిపోయాయి. అప్పట్లో అరుంధతి రాయ్, షకత్ హుస్సేన్ ఏలాంటి వ్యాఖ్యలు చేశారనేది ఇప్పుడు ఎవరికీ తెలియదు. అంతా మరచిపోయారు. కశ్మీర్లో అప్పటికీ, ఇప్పటికీ పరిస్థితులు మారాయి. హఠాత్తుగా ఆ నాటి వ్యాఖ్యలపై ఇప్పుడు విచారణ చేపట్టడం విచిత్రంగా ఉంది' అని పేర్కొంది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎదురైన పరాభవాలకు ప్రతీకార చర్యలకు బిజెపి ప్రభుత్వం పాల్పడుతున్నదని ఆరోపించింది. పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ (పిడిపి) అధినేత్రి, నాటి జమ్మూకశ్మీర్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ కూడా అరుంధతి రాయ్, షకత్ హుస్సేన్పై కేసును తిరిగి తెరవడం, ఎఫ్ఐఆర్ నమోదు కావడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వారిపై 'ఉపా' కింద కేసులు పెట్టడం అన్యాయమని తన ఎక్స్ ఖాతాలో చేసిన పోస్టులో అన్నారు. ఢిల్లీ పోలీసులు హఠాత్తుగా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వెనుక ఎవరి హస్తం ఉందో తెలియాల్సి ఉందంటూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై పరోక్షంగా అనుమానం వ్యక్తం చేశారు. వారిద్దరిపై కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఆశ వర్కర్ల ధర్నా 18 వేలు జీతం పెంచాలి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆశ వర్కర్లు శనివారం కోఠిలోని కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయం ముందు ధర్నాకు బైఠాయించారు. 20 ఏళ్ల నుంచి తాము ఆశా వర్కర్లుగా సేవలు అందిస్తున్నామని, ప్రస్తుతం ఇచ్చే ప్రభుత్వం ఇచ్చే జీతాలు సరిపోవడం లేదని, ఇల్లు గడవడం కూడా కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు నెలకు రూ.18000 ఫిక్స్డ్ జీతం పెంచాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంతో తమకు ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు వచ్చేవని, కాంగ్రెస్ ప్రభుత్వంలో సరైన సమయంలో జీతాలు అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పుటి నుంచి తమపై అధికారుల వేధింపులు పెరిగాయన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయత్రం నాలుగు గంటల వరకు పని చేయాలని ఉన్నా తాము 24 గంటలు పని చేస్తునే ఉన్నామన్నారు. బస్తీలలో గర్భిణిస్త్రీలకు సహాయం చేసేందుకు అర్ధరాత్రి కూడా ఆసుపత్రులకు తీసుకెళ్లాల్సి వస్తుందని, తమకు సరైన సౌకర్యాలు కూడా లేవన్నారు.

# దర్శన్ సహా 11 మందికి మరో 5 రోజులు పోలీసు కస్టడీ

**బెంగళూరు :** సంచలనం సృష్టించిన రేణుకాస్వామి హత్య కేసులో కన్నడ నటుడు దర్శన్ తూగుదీప్, అతడి స్నేహితుడు పవిత్ర గౌడ సహా మరో 11 మందికి ఇంకో ఐదు రోజులపాటు పోలీసు కస్టడీనని పొడిగిస్తూ శనివారంనాడు కోర్టు ఉత్తర్వు ఇచ్చింది. ఆరు రోజులపాటు వారికి విధించిన పోలీసు కస్టడీ ఆదివారంనాటితో ముగిసిపోతూ ఉండటంతో సోమవారంనాడు బక్రీద్ రోజు ప్రభుత్వ సెలవుదినమైనందువల్ల శనివారంనాడే వారందరినీ కోర్టుకు హాజరుపరిచారు. దర్శన్ సహా వారంతా ఈనెల 20 వరకూ పోలీసు కస్టడీలోనే ఉంటారు. ఐతే వారిని జ్యుడీషియల్ కస్టడీ (జైలుకు) పంపాలని దర్శన్ తరపు సహా ఇతరుల తరపున వాదిస్తున్న న్యాయవాదులంతా కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఐతే దర్యాప్తు బృందం కోరిక మేరకు న్యాయస్థానం కీలకమైన సాక్ష్యాలు, హత్య సందర్భంగా ఆమెను హింసించేందుకు ఉపయోగించిన సంబంధిత పరికరాలు స్వాధీనం చేసుకోవాలంటే ప్రశ్నించవలసి ఉన్నందువల్ల దర్శన్ సహా అందరినీ పోలీసు కస్టడీకే అనుమతించారు. ఇరుపక్షాల వాదనలూ విన్న తర్వాత 21వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ వారిని పోలీసు కస్టడీకే అనుమతించారు. కన్నడ నటుడు దర్శన్ను ''ఛాలెంజింగ్ స్టార్''గా పిలుస్తారు. అతడితోపాటు మరో 12 మందిని ఈ కేసులో గడచిన మంగళవారం 11 వ తేదీన పోలీసులు అరెస్టు చేశారు. రేణుకాస్వామి సోషల్మీడియాలో చేసిన పోస్టింగులలో వ్యాఖ్యలకుగాను ఆమెపై ఈ దారుణం జరిగింది. దర్శన్ అభిమాని రాఘవేంద్ర ఆమెను మభ్యపెట్టి తీసుకువెళ్ళి ఆర్.ఆర్.నగర్లోని ఒక షెడ్డులో బంధించి హింసించి చంపాడు. ఆమెను చంపిన సమయంలో దర్శన్ కూడా అక్కడే ఉన్నట్లు పోలీసులు సాక్ష్యాలు సేకరించారు. ఆమె మృతదేహానిన జూన్ 9న ఒక మురుగు కాలువలో పడేశారు. పోలీసులు సిసిటీవీల ద్వారా సాక్ష్యాలు సంపాదించారు.

### ఎన్డిఏలో తిరిగి చేరబోం

### పాతవారిని పార్టీలోకి తీసుకోబోం: ఉద్ధవ్ థాక్రే

# మోదీ ప్రచారం చేసిన చోట బిజెపి ఓడిపోయింది : పవార్

**ముంబై :** తమ పార్టీ ఎన్డిఏలో చేరుతుందనే ఊహాగానాలను శివసేనా (యుబిటి) అధినేత, మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్ థాక్రే కొట్టి పారేశారు. తమ పార్టీల నుండి వెళ్ళిపోయిన చీలక పార్టీ నాయకులను తిరిగి సొంత గూటిలోకి తీసుకోబోమని థాక్రేతో పాటు, ఎన్సిపి (ఎస్పి) నేత శరద్ పవార్ స్పష్టం చేశారు. మహారాష్ట్రలో మహా వికాస్ ఆఘాడీ (ఎంవిఎ) లోక్సభ ఎన్నికల్లో సాధించిన విజయం ఆరంభం మాత్రమేనని, తమ కూటమి శాసనసభ ఎన్నికల్లో కూడా విజయపరంపరను కొనసాగిస్తుందని ఉద్ధవ్ థాక్రే విశ్వాసం ప్రకటించారు. లోక్సభ ఎన్నికల్లో ఎంవిఎ కూటమి 48 స్థానాలలో 30 చోట్ల విజయం సాధించిన అనంతరం తొలిసారిగా కూటమి భాగస్వాములు శరద్పవార్ (ఎన్సిపి(ఎస్పి)), పృథ్వీరాజ్ చౌహాన్ (కాంగ్రెస్)లతో కలిసి ఉద్ధవ్ థాక్రే శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. అంతకుముందు అక్టోబర్లో జరగనున్న మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల గురించి ఈ మూడు పార్టీలు చర్చించాయి. అనంతరం ఆ పార్టీల నేతలు మీడియాతో మాట్లాడారు. బిజెపి అబేధ్యమైనదనే భావన మిథ్య మాత్రమేనని మహారాష్ట్ర ప్రజలు లోక్సభ ఎన్నికల్లో నిరూపించారని ఉద్ధవ్ థాక్రే అన్నారు. మోదీ సర్కార్ ఇప్పుడు ఎన్డిఎ సర్కార్గా మారిందని, అది ఎంత కాలం కొనసాగుతుందో చూడాలని అన్నారు. గతంలో తమ కూటమని అసహ కూటమి అని వ్యాఖ్యానించిన బిజెపి, ఇప్పుడు కేంద్రంలో కూటమి సహజమైందా? అసహజమైందా? చెప్పాలని అన్నారు. ఎంవిఎ కూటమి సిఎం అభ్యర్థి ఎవరని ప్రశ్నించగా, ముందు అధికార కూటమి సిఎం అభ్యర్థి ఎవరో చెప్పాలని థాక్రే అన్నారు. తమ కూటమిలో పెద్దన్న, చిన్నన్నలు లేరని, ప్రతి అసెంబ్లీ స్థానంలో గెలిచేందుకు ప్రయత్నిస్తామని, కూటమికి విజయాన్ని సాధించి పెట్టే వారిని అభ్యర్థులుగా బరిలో నిలుపుతామని పృథ్వీరాజ్ చౌహాన్ అన్నారు. మహారాష్ట్రలో మోదీ రోడ్షోలు, ప్రచార సభలు నిర్వహించిన చోట బిజెపి ఓడిపోయిందని శరద్ పవార్ ఎద్దేవా చేశారు.